ANDHRA JYOTI, Vijayawada Regd. No. 375 ఉదయం ★★ Telephone: 1343

ప్రూఫ్ బ్లాకులు
ఆటోన్, లైన్ బ్లాకులు
కూలంలో చేయివ్వగలము
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2

ఆంధ్రజ్యోతి

ఎడిటర్: నార్ల వెంకటేశ్వరరావు

120672

చందారేట్లు

	పోస్టులో	పోస్టు లేకుండా
	రూ. న. పై	రూ. న. పై
ఒక మాసానికి	2-65	2-75
మూడు మాసాలకు	7-75	8-00
ఆరు మాసాలకు	15-50	16-00
సంవత్సరానికి	31-00	32-00

మేనేజర్,
ఆంధ్రజ్యోతి, పో. బా. నెం. 334, విజయవాడ-2.

సంపుటి 5 :: సంచిక 177 | విజయవాడ, డిసెంబర్ 29, 1964 మంగళవారం | 6 పేజీలు :: 8 పైసలు

రామేశ్వరం ఉప్పెనలో మొత్తం గ్రామం సముద్రం పాలు

అర్ధరాత్రి అకస్మాత్తుగా విరుచుకుపడిన తుపానుపై ప్రత్యక్షసాక్షుల కథనం

ఆస్తి, ప్రాణనష్టంపై ఇంతవరకు సరియైన అంచనా లభించని స్థితి

మదురై, డిసెంబర్ 28—

ధనుష్కోటి, దానికి సమీపంలోగల స్నానవాటిక మధ్య గల ఒక గ్రామం ఇటీవల ఉప్పెనకు పూర్తిగా కొట్టుకుపోయినదని, ఆ గ్రామంలో నివసిస్తున్న 60 కుటుంబాల వారంతా మరణించి వుంటారని ఊహిస్తున్నారని మద్రాసు శాసనసభ్యుడు శ్రీ ఆర్.వి. స్వామినాథన్ తెలిపారు.

రామేశ్వరం దీవిలో మరొకశాసనసభ్యుడు శ్రీ కె. టి. కోసలరామ్‌తో కలసి శ్రీ స్వామినాథన్ పర్యటించిన పిదప ఇక్కడకు తిరిగి వచ్చారు. ధనుష్కోటి సమీపంలో సాగరతరంగాల పాలయిన రైలులో 300 మంది ప్రయాణీకులు వున్నారని అంచనా వేస్తున్నట్టు తెలిపారు. ఆ రైలులో ఎప్పుడూ టిక్కెట్టు వున్నవారికంటె లేనివారిసంఖ్య అధికంగా వుంటుందని అన్నారు.

తుపాను 22 వ తేదీ అర్ధరాత్రి ప్రారంభమైనదని, ప్రజలు అకస్మాత్తుగా మెడబోటు పిటలో చిక్కుకు పోయారని, అప్పుడు వారంతా పోస్టాఫీసు భవనానికి తల దాచుకొనడానికి పరుగెత్తి ప్రత్యక్షసాక్షులు చెబుతున్నారు.

ఒక కెరటం తాకిడికి ఒక ఇంటి పైకప్పు కొట్టుకు పోయినదని, అయిదుగురు పిల్లలు ఒక గోడపైన విలబడి ఆశ్రయం పొందారని, అయితే మరొక అల ఆ గోడను కూల్చివేసినదని, దానికోపాటు అయిదుగురు పిల్లలు కొట్టుకుపోయారని చెబుతున్నారు.

వాతావరణ పరిశీలకులు తుపానుగురించి, సముద్రం ఉప్పొంగి వస్తువున్న కెరటాలను గురించి ముందుగా ప్రజలకు హెచ్చరిక చేయలేదని ఫిర్యాదు చేస్తున్నట్టు శ్రీ స్వామినాథన్ అన్నారు.

రామేశ్వరం దీవిలో తుపాను బీభత్సం సంభవించి అరు రోజులయినప్పటికి, ఆస్తి, ప్రాణనష్టంపై సహేతుకమైన, అధికార పూర్వకమైన అంచనా వేయడం సాధ్యపడడం లేదని మద్రాసు ముఖ్య మంత్రి శ్రీ భక్తవత్సలం నేడు తెలిపారు.

తుపాను పరిస్థితి దృష్ట్యా మృతుల సంఖ్యను ఎవరైనా ఊహించుకో వచ్చునని ఆయన అన్నారు. ప్రతి పాడు వారి అంచనను వేయడం ఈ పరిస్థితిలో పొరపాటు కాదని అన్నారు.

మృతుల సంఖ్యపై పోలీసుఅధికారి అంచనా

రామేశ్వరం దీవిలో మృతుల సంఖ్య 300 లకు మించివదని తాను అంచనా వేస్తున్నట్టు డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ శ్రీ ఎన్. ఎం. దియాజ్ తెలిపారు.

ధనుష్కోటిలోనే అధిక సంఖ్యాకులు మృత్యువాత పడడం జరిగినదని మిగిలిన ప్రాంతాలలో చెదురు మదురుగా వున్నారని ఆయన పత్రికల వారితో మాట్లాడుతూ తెలిపారు.

రైలు ప్రయాణీకులు 150 మంది వరకు మృత్యువాత పడ్డారు. వారిలో సహా 300 లకు మించవదని అన్నారు.

19 మంది రైల్వే సిబ్బంది మరణించినట్టు అధికారరీత్యా ప్రకటించారు.

ధనుష్కోటి నుంచి ప్రజలను తరలించడం పూర్తి అయినదని, అక్కడ గస్తీసిబ్బంది మాత్రం వున్నదని డిప్యూటీ పోలీసు ఇన్‌స్పెక్టర్ జనరల్ తెలిపారు. ధనుష్కోటి నుంచి వందలాది ప్రజలు రామేశ్వరంకు కాలినడకన వస్తున్నారని ఆయన తెలిపారు.

ఆంధ్ర, మైసూరు ప్రాంతాల నుంచి వచ్చిన విద్యార్థి బృందాల వారు మరక్షితంగా వున్నారని అయితే మరొక విద్యార్థి బృందం వారు కెరటాల పాలయిన రైలులో వున్నారని, వివరాలు తెలియలేదని అన్నారు.

మండపంపద్ద ఉత్తర భారత దేశానికి చెందిన ఒక బస్సువున్నదని, దానికి చెందిన వారి జాడ తెలియడంలేదని అన్నారు.

రామేశ్వరం దీవిలో మరణించినవారిలో 43 మంది అధికారులు, వారి బంధువులు వున్నారని, స్నానవాటికవద్ద 41 మంది మరణించారని ఆయన తెలిపారు.

దక్షిణభారత తీర ప్రాంతానికి 1500 మృతదేహాలు కొట్టుకు వచ్చినట్టు సింహళంలోని కొన్ని వార్తాపత్రికలు ప్రకటించిన వార్తను గురించి మద్రాసు ప్రభుత్వ ప్రతినిధి వ్యాఖ్యానిస్తూ, టూటికోరిన్ సమీపంలో కొన్ని మృతదేహాలు తేలియాడుతున్న సమాచారం అందినదని, అయితే 1500 మృతదేహాలు వున్నవనేది తాను చెప్పలేనని అన్నారు.

కేంద్ర ఆర్థికమంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి నిన్న మదురై వచ్చారు. రామేశ్వరం దీవిలో జరిగిన భీభత్సాన్ని విమానం ద్వారా తిలకిస్తారు.

గుర్తించడానికి కూడ నీలువడని 60 మృతదేహాలకు ఇంతవరకు దహన సంస్కారాలు జరిపారు.

రామేశ్వరం దీవిలో సహాయ కేంద్రాలు ఏర్పాటుచేశారు. బాధితులకు ఆహారాన్ని అందజేస్తున్నారు. అయితే విమానాలద్వారా ఆహారం సప్లయిని నిలుపుదలచేశారు.

(మిగతా 4 వ పేజీలో)

జీవితభీమా సంస్థ సిబ్బందికి వేతనం హెచ్చింపు

బొంబాయి, డిసెంబర్ 28 — జీవిత భీమా సంస్థ సిబ్బందికి వైద్య సహాయ పథకాన్ని వచ్చే సంవత్సరంనుంచి ప్రారంభిస్తారు. ఈ మేరకు సిబ్బంది సంఘంతో జీవితభీమా సంస్థ ఒప్పందం కుదుర్చుకొంది.

ఈ ఒప్పందం కింద ఉద్యోగికి పాలీసా వైద్య సహాయం కింద వ్యయమైన 50 రూపాయలను చెల్లిస్తారు.

ఈ ఒప్పంద ప్రకారం గుమస్తాలకు నూటికి వైజర్లలకు మూల వేతనంలో నూటికి అరువంతులు, దిగువ స్థాయి వారికి నూటికి ఎనిమిది వంతుల తాత్కాలిక వేతనం హెచ్చింపుకూడా లభిస్తుంది. సర్వీసులో 10 నెలల పనిచేసిన తరువాతనుండా సాలిన్నా నెల రోజులు జీతాలతో సెలవులపై వెళ్లవచ్చు. ఇందులో వదలి విరమణ వయోపరిమితి 60 సంవత్సరాలు నిర్ణయించారు.

ఈ ఒప్పందం రెండు సంవత్సరాలు అమలులో వుంటుంది.

వైద్యవిద్య కాలపరిమితి

తగ్గింపు సాధ్యమేమో పరిశీలించాలని కాకినాడ సభలో శ్రీ బ్రహ్మానందరెడ్డి సూచన

గ్రామీణ ప్రాంతాలలో ప్రజలకు సేవ చేయడానికి వైద్యులు ముందుకు రావాలని ముఖ్యమంత్రి విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, డిసెంబర్ 28—

అఖిల భారత వైద్య మహాసభకు ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానంద రెడ్డి నేటి ఉదయం ఇక్కడ ప్రారంభోత్సవం చేశారు.

ఆయన ఈ సందర్భంలో మాట్లాడుతూ వైద్య విద్యాలయ్యంతో కూడుకున్నదని, వ్యయం తగ్గించడంకాని, ప్రమాణాలు దెబ్బతినకుండా కోర్సు కాలపరిమితి తగ్గించడంకాని సాధ్యమేమో ఈ మహాసభ పరిశీలించాలని కోరారు.

ప్రభుత్వ అనుమతులను గురించి ఆయన మాట్లాడుతూ డాక్టర్లు రోగులపట్ల సానుభూతితో వ్యవహరించడం సంతృప్తికరంగా లేదన్న విమర్శను చాలా శ్రోతలు ప్రస్తావించారని, ప్రజా స్వామ్యంలో విమర్శలను గ్రహించి తమ వైఖరి మార్చుకొనడానికి యత్నించాలని అన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం పన్నులు చెల్లించే వారి వద్దనుంచి స్వీకరించిన మొత్తంలో వేలాది రూపాయలు వైద్య విద్యార్థుల కోసం ఖర్చు పెడుతున్నదని, అందువల్ల ప్రజలకు సేవచేసే వారి ఋణం తీర్చుకొనడానికి యత్నించడం వైద్య విద్యార్థుల బాధ్యత అని ఆయన అన్నారు.

గ్రామీణ ప్రాంతాలనుంచి వచ్చే వైద్య విద్యార్థులుకూడా గ్రామాలలో వైద్యవృత్తి సవలంబించడానికి వ్యతిరేకించడం శోచనీయమని ఆయన పేర్కొంటూ, గ్రామీణ ప్రాంతాలలో పనిచేసే వైద్యులకు ప్రభుత్వం ఎక్కువ మొత్తం చెల్లించగలదని హామీ ఇచ్చారు.

వైద్య విద్యార్థులు ఎక్కువగా గ్రామీణ ప్రాంతాలకు ఆకర్షింపబడేటట్టు చేయడానికి ఈ మహాసభలో వైద్యులు ఒక మార్గాన్ని కనుగొనాలని ఆయన కోరారు.

వైద్య విద్యా సౌకర్యాల కల్పనలో ఆంధ్రప్రదేశ్‌పై భారం ఎక్కువ వున్నట్టు తాను అభిప్రాయ పడుతున్నానని ఆయన అన్నారు.

దాతల విరాళాలతో ప్రయివేటు కళాశాలల స్థాపనకు తాను వ్యతిరేకిని కానప్పటికి, ప్రయివేటు వైద్య కళాశాలలో సీజు మొత్తం విద్యార్థులకు అధిక భారంగా వున్నదని ఆయన చెప్పారు.

అందువల్లనే నాల్గవ ప్రణాళికలో రాష్ట్రంలోని రెండు ప్రయివేటు వైద్య కళాశాలను స్వాధీనం చేసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వం నిశ్చయించినదని ప్రకటించారు.

విద్యా ప్రమాణాలు తగ్గకుండా, సీట్ల కేటాయింపులో పక్షపాతం జరుగకుండా సాంకేతిక కళాశాలలలో ప్రవేశానికి "ప్రవేశ పరీక్ష" అవసరమని తాను భావిస్తున్నానని ఆయన చెప్పారు.

కుటుంబ నియంత్రణను గురించి ముఖ్య మంత్రి ప్రస్తావిస్తూ, విరక్తరాస్యులుకూడా వినియోగించడానికి వీలయిన పద్ధతైన, తేలికైన కుటుంబ నియంత్రణ సాధనాలు కనుగొనవలసినవని అన్నారు.

కత్తిపంకులు వాడకాన్ని నిరోధించడంలో వైద్యులకు ప్రత్యేక బాధ్యత కలదని ఆయన పేర్కొన్నారు.

1965 లో మందుల కోసం ఆరోగ్య, వైద్య శాఖలకు ఎక్కువ నిధులు కేటాయించగలమని ఆయన హామీ ఇచ్చారు.

ప్రభుత్వ అనుమతిలో వుంచిన మందులు ప్రజల వినియోగానికి మాత్రమే ఉద్దేశించబడినవని ఆయన చెబుతూ, అందరికీ సమానంగా వైద్య సహాయం అందేటట్టు చూడాలని ఉద్బోధించారు.

దేశంలోని కోట్లాది ప్రజల శ్రేయోభివృద్ధికి ప్రయోజనకరమైన ఫలితాలు సాధించ

(మిగతా 4 వ పేజీలో)

హైదరాబాద్‌లో పైలట్లకు, నావిగేటర్లకు ఏర్పాటుచేసిన శిక్షణ తరగతుల ముగింపు సందర్భంలో ఉత్తమ వైమానికులుగా ఎన్నికైనవారికి మొన్న రక్షణమంత్రి శ్రీ వై. బి. చావన్ ట్రాఫీలను బహూకరించినప్పటి చిత్రం

సింహళంలో తుపాను బీభత్సం సంఘటన

సుమారు వెయ్యిమంది మరణించి వుండగలరని వార్త

కొలంబో, డిసెంబర్ 28— సింహళం ఉత్తర, తూర్పు కోస్తా ప్రాంతాలలో ఇటీవల సంభవించిన తుపాను బీభత్సంలో ఎంతమంది మరణించినదీ ఇచ్చితంగా అంచనా వేయలేదు. కాని స్థానిక పత్రికలలో వచ్చిన వార్తలను బట్టి సుమారు వెయ్యి మంది మరణించి వుండగలరని తెలుస్తున్నది.

ధనుష్కోటి తీరంలో పడివున్న నూరు మృత దేహాలు సింహళీయులవని భావించబడుతున్నది. ఈ మృతదేహాలను సింహళానికి చెందిన నౌక కొనిపోయింది.

తుపాను బీభత్సానికి గురి అయిన ప్రాంతాలలో సహాయ కార్యక్రమాలు చురుకుగా కొనసాగుతున్నాయి.

సహాయ కార్యక్రమాలు

నిర్వహణలో ఇండియా, సింహళంల పరస్పర సహకారం

కొలంబో, డిసెంబర్ 28— దక్షిణ ఇండియా, సింహళంల మధ్యగల దీవులలో తుపాను బాధితులకు సహాయ కార్యక్రమాలను నిర్వహించడంలో ఇండియా, సింహళంలకు చెందిన వైమానికి, నౌకా దళాల వారు పరస్పరం సహకరించుకుంటున్నారు.

తుపాను బాధితులను రక్షించే నిమిత్తం సహాయపడవలసిందిగా భారత వైమానిక దళాన్ని సింహళం అభ్యర్థించలేదని ఇక్కడి భారత హైకమిషన్ కార్యాలయం వర్గాల ద్వారా తెలియ వచ్చింది.

తుపాను వల్లను, ఉప్పెనవల్లను ఎంత మంది మరణించినదీ, ఎంత నిలువగల ఆస్తికి నష్టం వచ్చినదీ ఇంతవరకు అధికార పూర్వకంగా వేసిన అంచనాలు రాలేదు.

కాని మృతుల సంఖ్య వెయ్యి వరకు వుండవచ్చునని ధ్రువీకరింపబడిన వార్తలు తెలుపుతున్నవి.

ట్రింకోమలై ఓడరేవు మరి అరుమాసాల వరకు పనికిరాదని, మన్నార్‌తో ఇతర ప్రాంతాలకుగల సంబంధాలు తెగిపోయినవని అధికార వర్గాలవారు తెలియ జేశారు. పైనిక దళాలు తుపాను బాధితులకు పునరావాస సౌకర్యాలను త్వరితంగా కలుగ జేస్తున్నవి.

సింహళం ఉత్తర, తూర్పు భాగాలలో తుపాను దెబ్బకు గురిఅయిన ప్రాంతాలలో పర్యటించడానికి గవర్నర్ జనరల్ విలియమ్ గోపల్లవ నేటి ఉదయం విమానంలో ఐయలు దేరి వెళ్ళారు.

గోవాలో పెద్ద నౌకా స్థావరం నిర్మాణం

పథకాలను ప్రభుత్వం రూపొందిస్తున్నట్టు ఆయుధోత్పత్తిశాఖమంత్రి థామస్ ప్రకటన

గోవాను పెద్ద నౌకా స్థావరంగా నిర్మించే పథకాలు రూపొందించబడుతున్నవని ఆయుధోత్పత్తి శాఖ మంత్రి శ్రీ ఎ. ఎమ్. థామస్ నే డిక్కడ తెలియజేశారు.

శ్రీ థామస్ నే డిక్కడ పత్రికలవారితో మాట్లాడుతూ, గోవా నౌకా స్థావరాన్ని విస్తృతం చేయాలని ప్రభుత్వం నిశ్చయించిన దని పోర్చుగీసు పాలకులు ఈ ఓడరేవును సక్రమ పద్ధతిలో వుంచకుండా వెళ్ళిపోయారని, ఈ రేవు అభివృద్ధి చెందడానికి విశేషావకాశాలు కలవని చెప్పారు.

గోవా రేవు ప్రస్తుతం బొంబాయి మజగాన్ డాక్స్ సంస్థ మేనేజిమెంటులో వున్నదని ఆయన తెలియజేశారు.

గోవా రేవునుంచి కాకిరాయిని రేవు సమీపంలో లంగరువేసి వుండే నౌకలలోకి రవాణా చేయడానికి సుమారు 200 పెద్ద పడవలు పని చేస్తున్నవని, కాకిరాయి ఎగుమతులు హెచ్చుతున్న కారణంగా ఈ పడవల సంఖ్యను పెంచవలసిన అవసరం ఏర్పడిందని శ్రీ థామస్ చెప్పారు.

అయిదేళ్ళ రక్షణ ప్రణాళిక కింద నౌకా దళాన్ని పటిష్ఠం చేయడంతోపాటు ఆధునీకరణ చేయవలసి వున్నదని తెలిపారు.

ఒక విలేకరి అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిస్తూ, శిక్షణ ప్రయోజనాలకై జలాంతర్గామిని సంపాదించ వలసివున్నప్పటికి దానిని కొనుగోలు చేయడానికి ప్రభుత్వం ఇంకా అంగీకరించ ఇవ్వలేదని తెలిపారు.

సోవియెట్ యూనియన్ లేదా బ్రిటన్ ఈ రెండుదేశాలలో దేనినుంచి జలాంతర్గామిని సంపాదించాలన్న విషయమై ప్రభుత్వం ఇంకా పరిశీలిస్తూనే వున్నదని, ఆర్థిక సంబంధమైన సౌకర్యాలనుబట్టి నిర్ణయం తీసుకొనడం జరుగుతుందని మంత్రి వివరించారు.

శ్రీ థామస్ గోవానుంచి ప్రత్యేక విమానంలో ఇక్కడకు వచ్చారు. ఆయన కేరళలో అరు రోజులపాటు పర్యటిస్తారు.

కేరళలో ధాన్యం ప్రొక్యూర్‌మెంట్ సమస్య

కేరళవంటి లోటు రాష్ట్రంలో ధాన్యం లేదా బియ్యాన్ని సేకరించే ప్రొక్యూర్‌మెంట్ పద్ధతిని ప్రవేశపెట్టడం సాధ్యంకాదని తాను

(మిగతా 2 వ పేజీలో)

శాంతి ప్రయోజనాలకే అణుశక్తి వినియోగం

చైనా అణ్వస్త్రపరీక్షవల్ల ఇండియా విధానం మారబోదని స్వర్ణసింగ్ వివరణ

ప్రపంచ దేశాలు నిరాయుధీకరణకు కృషిచేస్తున్న సమయంలో పెకింగ్ చర్య అనుచితమని ఖండన

న్యూయార్క్, డిసెంబర్ 28—

చైనా అణ్వస్త్రప్రయోగంవల్ల, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలన్న ఇండియా నిర్ణయం మారబోదని భారత విదేశాంగశాఖ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ స్పష్టంచేశారు.

ఇక్కడి ఎన్. బి. సి. సంస్థ యువజన కార్యక్రమంలో పదిహేను రోజుల క్రితం శ్రీ స్వర్ణసింగ్ చేసిన ప్రసంగాన్ని నిన్న ప్రసారం చేశారు.

చైనా అణ్వస్త్ర పరీక్ష జరిపినందువల్ల, అణుశక్తిని శాంతియుత ప్రయోజనాలకు మాత్రమే వినియోగించాలని ఇండియా ప్రస్తుతం అనుసరిస్తున్న విధానం ఎంతకాలం కొనసాగించబడుతుందని, కొంత కాలం తర్వాతనైనా యాటంబాంబును తయారు చేయాలన్న భావం కలుగదా? అని శ్రీ స్వర్ణసింగ్‌ను ఒకరు ప్రశ్నించారు.

శ్రీ స్వర్ణసింగ్ సమాధానమిస్తూ ఇలా తెలియజేశారు.

"యాటంబాంబును నిర్మించదలిస్తే ఆ చర్య మారు సులభమే. ఇండియావంటి దేశం ప్రత్యేక అంశంపై తన విధానాన్ని ప్రకటించినప్పుడు అ విధానం కొనసాగనిదే విధంగా మిగతా దేశాలు దానికి హామీ ఇవ్వడం సముచితం. అణ్వస్త్రాన్ని నిర్మించగలమా లేదా అన్న ఉద్దేశంతో ఇండియా తన విధానాన్ని ప్రకటించలేదు. అది నిర్ణయాత్మకమైన దృష్టితోనే తన విధానాన్ని ప్రకటించింది. అణుశక్తిని శాంతి ప్రయోజనాలకు వినియోగించాలన్న విధానానికి కట్టుబడి వుండడమనేది సులభతరమైన నిర్ణయంకాదు. అన్ని విషయాలను సమగ్రంగా పరిశీలించిన మీదటనే మేమీ నిర్ణయానికి వచ్చాము.

"చైనా అణ్వస్త్రప్రయోగం జరిపినంత మాత్రాన ఇండియా విధానాలు మారబోవు. ఏమైనప్పటికి చైనా చర్య ప్రపంచదేశాల మధ్య ఉద్రిక్తత హెచ్చుడానికి దోహదం చేస్తుంది. ఈ దృష్టితో పరిశీలిస్తే చైనా అణ్వస్త్ర పరీక్ష జరపడం అభిలషణీయం కాదు.

"ప్రపంచం నెమ్మదిగానైనా, అణ్వస్త్రాల వ్యాప్తిపరోధం నిరాయుధీకరణల వైపుకు మొగ్గుతున్నదనే చెప్పాలి ఇటువంటి వాతావరణం నెలకొంటున్న సమయంలో చైనా చర్యను ఖండించక తప్పదు."

మిత్రా కమిటీచే మరల ఫిబ్రవరిలో కోస్తా జిల్లాల పర్యటన

ఈసారి డచ్ నిపుణుడుకూడా పాల్గొనే అవకాశం వుండగలదట

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28— వరదల నివారణ సమస్యల పరిశీలనకు ఏర్పాటైన మిత్రా కమిటీ ఫిబ్రవరి 15 వ తేదీనుంచి మరల ఆంధ్ర కోస్తా జిల్లాలలో పర్యటన జరిపుతుందని నే డిక్కడ తెలియ వచ్చింది.

వారంరోజులపాటు కోస్తా జిల్లాలో పర్యటన జరిపిన పిమ్మట ఈ కమిటీ సభ్యులు నిన్నర్రాత్రి ఇక్కడినుంచి బయలుదేరి తమ స్వస్థలాలకు తిరిగి వెళ్ళారు.

కోస్తా జిల్లాలలో ఈ సంవత్సరం కని విని ఎరుగని వరదలు వచ్చి అపారమైన నష్టం వాటిల్లిన దృష్ట్యా ఆ ప్రాంతాలలో వరదల నివారణకు తీసికొనవలసిన చర్యలను సూచించడానికి ఈ కమిటీని కేంద్రప్రభుత్వం ఇరిగేషన్, విద్యుచ్ఛక్తి మంత్రిత్వశాఖ నియమించింది.

ఈ కమిటీవారు తిరిగి పర్యటన జరిపి నవ్వుడు దాంలో సభ్యుడుగా నిండుమిత్రుడైన డచ్ నిపుణుడుకూడా ఆ ప్రాంతాలను సందర్శించే అవకాశం గలదని భావిస్తున్నారు.

పరిశ్రమలో కార్మికులకు నిజమైన భాగస్వామ్యం

లభించే విధంగా ప్రభుత్వం ఒక పథకాన్ని పరిశీలిస్తున్నట్టు శ్రీ సంజీవయ్య వెల్లడి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి) హైదరాబాద్, డిసెంబర్ 28—

పరిశ్రమలో కార్మికులు నిజమైన వాటాదారులు కావడానికి వీలుగా ఒక పథకాన్ని రూపొందించే విషయమై తమ మంత్రిత్వ శాఖ పరిశీలిస్తున్నదని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ డి. సంజీవయ్య నే డిక్కడ ఒక ఇంటర్వ్యూలో వెల్లడించారు

పరిశ్రమలలో కార్మికులకు భాగస్వామ్యమివ్వడానికి ఉద్దేశించిన ప్రస్తుత పథకం అంత ఉపయోగకరం కాదని, ఈ పథకం క్రింద ఏర్పాటుచేసిన సంయుక్త సలహా సంఘాలు కేవలం సలహా సంఘాలుగానే వున్నవని కాని పరిశ్రమలు కార్మికులకు భాగస్వామ్యం ఇవ్వలేక పోయినవని శ్రీ సంజీవయ్య అన్నారు.

కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం పరిశీలిస్తున్న పథకం ప్రకారం పరిశ్రమలో వాటాదారులు కొనుగోలు చేయడం ద్వారా విధానానికి సంబంధించిన విషయాలలో కార్మికుల అభిప్రాయాలకు విలువ నివ్వడం జరుగుతుందని శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

"పనివిబట్టి వేతనం" ఇచ్చే పథకాన్ని గురించి కూడా ప్రభుత్వం పరిశీలిస్తున్నదని కేంద్ర మంత్రి చెప్పారు. ఈ పథకంక్రింద నిర్ణయించిన పనికంటె ఎక్కువ పనిచేసిన కార్మికులకు అధిక వేతనాలు చెల్లించడం జరుగుతుందని కూడా శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

ఉత్పత్తి మందగమనానికి కారణాలనిస్తూ కనీసం పనిని చేయని కార్మికుని వేతనాన్ని దానికి అనుగుణంగా తగ్గించడం జరుగుతుందని కూడా శ్రీ సంజీవయ్య తెలియజేశారు.

చాంబ్ రంగంలో సంపర్షణలు

అయిదుగురు పాకిస్తాన్ సైనికులు మృతి

జమ్మూ, డిసెంబర్ 28— గత నాలుగు రోజులనుంచి చాంబ్ రంగంలో భారతీయ గస్తీ దళాలు, పాక్ సైనికులకు మధ్య జరిగిన సంఘర్షణలో అయిదుగురు పాకిస్తాన్ సైనికులు మరణించారు.

ఇండియావైపున ఒక భారతీయ పౌరుడు గాయపడ్డాడు. మరొకడు పాకిస్తానీలకు పట్టుబడ్డాడని ఇక్కడను అధికార సమాచారం చేరింది.

పాకిస్తాన్ సైనికులు మధ్యరకం మరతుపాకులను ఉపయోగించారని, భారతీయ గస్తీ దళాలపైకి 50 నుంచి 60 మంది రౌండ్ల కాల్పులు జరిపారని, పొలం పొగులో మమ్మరైన వారితోకూడా కాల్పులు జరిపారని తెలియ వచ్చింది.

పాకిస్తాన్ సైనికులు యుద్ధవిరమణ ఒప్పందాన్ని ఉల్లంఘించినట్టు భారత ప్రభుత్వం సమీప పరిపాలకులకు తెలియజేసింది.

1964 డిసెంబర్ 29మంగళవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
మార్గశిర బహుళ ఏకాదశి
ఏకాదశి : సా॥ 4.24
విశాఖ : తె॥ 6.13
వర్జ్యం: ప॥ 9.57 నుంచి 11.48 వరకు

1964 డిసెంబర్ 30 బుధవారం
శ్రీ క్రోధినామ సంవత్సర
మార్గశిర బహుళ ద్వాదశి
ద్వాదశి : సా॥ 6.38
అనూరాధ : పూర్తి
వర్జ్యం: ప॥ 11.59 నుంచి 1.33 వరకు

ఆంధ్రజ్యోతి
"తమసో మా జ్యోతిర్గమయ"

ఇండియా జవాబు

ఇండియాపై మరొకసారి భద్రతా సంఘానికి పాకిస్తాన్ ఫిర్యాదు చేసింది. ఇది దొంగ తనం చేసిన వాడే "దొంగ దొంగ" అని కేకలు వేయడం వంటిది.

పాకిస్తాన్ ఆగ్రహానికి కారణం భారత రాజ్యాంగంలోని 356 - 357 సూత్రాలను కాశ్మీర్‌కు వర్తింపజేయడం. ఈ సూత్రాలవల్ల ఏ రాష్ట్రంలోనైనా అవాంతర స్థితి ఏర్పడినప్పుడు రాష్ట్రపతి పాలనను దానికి విస్తరింపజేయడానికి వీలు కలుగుతుంది. కాశ్మీర్ కూడా ఇండియాలో అంతర్భాగం. దాని రక్షణ బాధ్యత, ఆ రాష్ట్రంలో శాంతి భద్రతల అంతిమ బాధ్యత భారత ప్రభుత్వానివే. కనుక తన విధి నిర్వహణకుగాను రాజ్యాంగంలోని ఏ సూత్రాలనైనా కాశ్మీర్‌కు వర్తింపజేసే అధికారం భారత ప్రభుత్వానికున్నది. దీనికి పాకిస్తాన్ అనుమతి అనవసరం. దాన్ని ప్రశ్నించే హక్కు పాకిస్తాన్‌కు లేదు. ఈ విషయాన్నే ఐక్యరాజ్యసమితిలో మన శాశ్వత ప్రతినిధి భద్రతాసంఘానికి పంపిన లేఖలో మొన్న స్పష్టం చేశారు.

కాశ్మీర్‌కు 356 - 357 సూత్రాలను వర్తింపజేయడం ఆ రాష్ట్ర ప్రభుత్వపు కోరికపైనే జరిగింది. ఆ ప్రభుత్వం వయోజన ప్రాతిపదికపై జరిగిన ఎన్నికలలో ప్రజలచే ఎన్నుకోబడిన ప్రభుత్వం. దాని సమ్మతిపై, దాని కోరికపైనే ఈ రెండు సూత్రాలను రాష్ట్రానికి విస్తరించడం జరిగింది. కనుక ఇందులో భారత ప్రభుత్వం చట్ట విరుద్ధంగా అనుచితంగా చేసిందేమీ లేదు.

కొత్తగా ఈ సూత్రాలను కాశ్మీర్‌కు వర్తింపజేయడంవల్ల దాని ప్రతిపత్తిలో మార్పేమీ రావడం లేదు. ఇదివరకువలెనే అది నేడుకూడా ఇండియాలో అంతర్భాగమే. ఇక ముందు కూడా ఇదే ప్రతిపత్తి కొనసాగుతుంది.

అంతేకాదు; ఈ సూత్రాల వర్తింపు ఫలితంగా కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్‌తో ఒక పరిష్కారానికి రావాలన్న ఇండియా వైఖరిలో కూడా ఎట్టి మార్పు రాబోదని మన ప్రతినిధి స్పష్టీకరించారు.

దురదృష్టవశాత్తు పాక్ వైఖరి దీనికి విరుద్ధంగా వున్నది. సమస్య ఉభయ దేశాలకు సమాన గౌరవప్రదంగా పరిష్కారం కావడం దానికి ఇష్టం లేదు. కనుకనే, కాశ్మీర్ యుద్ధ విరమణ శ్రేణి సుస్థిరత కోసం ఇండియా సూచించిన అధికారుల సమావేశానికి అది మొదట అంగీకరించి తరువాత వాయిదాను కోరింది. అదే విధంగా హోంమంత్రుల సమావేశంకూడా ఏ నాడో జరగవలసివున్నా అది సయితం పడకుండా వాయిదాలపై వాయిదాలను పాకిస్తాన్ కోరుతున్నది.

భారత రాజ్యాంగంలోని సూత్రాలను కాశ్మీర్‌కు విస్తరింప జేసినందుకు ప్రతీకారచర్యలు గైకొనగలనని పాకిస్తాన్ బెదరిస్తున్నది. ఈ బెదరింపు దానికి కొత్త కాదు; మనకూ కొత్త కాదు. పదిహేడేళ్ళుగా మనం వింటున్నదే. అధ్యక్ష పదవికి జరుగనున్న ఎన్నికలలో ప్రచార నిమిత్తం ప్రెసిడెంట్ అయూబ్‌ఖాన్ అనుయాయులు ఈ బెదరింపును వాడుకుంటున్నారు.

అయితే, అంత మాత్రాన మనం ఔదాసీన్యం వహించడం కూడా తగదు. యుద్ధ విరమణ శ్రేణిని మరింత తరచుగా, ఉద్ధృతంగా అతిక్రమించి కల్లోలం సృష్టించడానికి అది యత్నించవచ్చు. లేదా, తిరిగి అల్పసంఖ్యాకులపై దౌర్జన్యకాండకు ఉపక్రమింపవచ్చు. మరొకసారి భద్రతా సంఘంలోనో, సమితిలోనో కాశ్మీర్ సమస్యను చర్చకు పెట్టడానికి, తన కనుకూలంగా తీర్మానం చేయించుకొనడానికి అది యత్నించవచ్చు. ఈ ప్రయత్నాన్ని అది అప్పుడే ప్రారంభించినట్టు, వివిధ దేశాలతో ఈ విషయమై మంతనాలు మొదలిడినట్టు కూడా వార్తలు తెలుపుతున్నాయి. దాని దుష్టయత్నాలన్నిటిని సమర్థంగా ఎదుర్కొనడానికి మనం తగు విధంగా సిద్ధంగా, అప్రమత్తంగా వుండడం అవసరం.

పోర్టుగీస్ లావోస్ అధీనంలో వున్న ప్రాంతం

ప్రభుత్వ విమానాలు నూరుసార్లు దాడిచేసినట్టు వార్త

హాంగ్‌కాంగ్, డిసెంబర్ 28— క్వింగ్ ఖౌవాంగ్ రాష్ట్రంలోని పాథెట్ లావోదళాలకు చెందిన ప్రాంతంపైలావోస్ ప్రభుత్వానికి చెందిన టి.28 జెట్ విమానాలు ఈ నెలలో నూరు సార్లుకుపైగా దాడి చేసినట్టు నవచైనా వార్తా సంస్థ నిన్న ప్రకటించింది.

ఈ విమాన దాడులలో ఇళ్ళు, దేవాలయాలు, స్కూలు భవనాలు నిర్వసనమైనవని పై ప్రకటనలో పేర్కొన్నారు.

ఆరుటి—28 జెట్ విమానాలు ఈ నెల 21 వ తేదీన సవన్నఖేట్ రాష్ట్రంలోని చిపోన్‌పై దాడిచేయగా ఆస్తినష్టం విశేషంగా సంభవించినట్టు తెలియ వచ్చింది.

లావోస్ సమస్యపై త్రైపాక్షిక చర్చలు

వైఫల్యానికి అమెరికా కారణమని నియో హక్సత్ పార్టీ నాయకుని ఆరోపణ

పారిస్, డిసెంబర్ 28 — లావోస్ సమస్యపై పారిస్‌లో జరిగిన త్రైపాక్షిక సమావేశం భగ్నం కావడానికి అమెరికా సామ్రాజ్యవాదులు వారి ఏజంట్లు కారణమని వామపక్షమైన నియోలావో హక్సత్ పార్టీ ప్రతినిధిగా పారిస్ చర్చలలో పాల్గొన్న లావోస్ సమాచార శాఖమంత్రి భోమివాంగ్ విచిట్ నిన్న ఇక్కడ ఆరోపించారు.

ప్రధాని సౌవన్నఫౌమా తటస్థవైఖరిని విడనాడి అమెరికా అడుగుజాడలలో నడచి సంధానకూడా ఈ చర్చలు విఫలమైనవని ఆయన చెప్పారు.

శ్రీ విచిట్ మాస్కో, పెకింగ్, హనోయీల మీదుగా లావోస్‌కు తిరిగి వెళ్ళేముందు ఇక్కడ చేసిన పత్రికా ప్రకటనలో పై విషయాలు పేర్కొన్నారు.

బ్రెజిలియన్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం ఢిల్లీరాక

న్యూఢిల్లీ, డిసెంబర్ 28— 31 మంది సభ్యులుగల బ్రెజిలియన్ పార్లమెంటరీ ప్రతినిధి వర్గం నిన్నఉదయం ఇక్కడకు వచ్చారు. వారు ఇండియాలో 11 రోజులపాటు పర్యటిస్తారు.

"జాతీయభాషగా హిందీ వ్యాప్తికి కృషిచేయాలి"

గౌహతిసభలో శ్రీమతి ఇందిరాగాంధి విజ్ఞప్తి

ఒకటి రెండు అణ్వస్త్రాలు దేశాన్ని శక్తిమంతం చేయలేవని వివరణ

గౌహతి, డిసెంబర్ 28—

దేశమంతటా హిందీభాషా వ్యాప్తికి కృషిచేయాలని కేంద్ర రేడియో, సమాచారశాఖ మంత్రి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న ఇక్కడ అస్సాం కాంగ్రెసు మహిళా సదస్సుకు ప్రారంభోత్సవం చేస్తూ పేర్కొన్నారు.

ఇండియా నువిశాల దేశం అని, అయితే ఒకే భారతీయ భాషలో ఒకరితో ఒకరు సులభంగా మాట్లాడుకో లేకపోవడం విచారకరమని, భావాలను ఒకరినొకరు అర్థంచేసుకొనడానికి ఇంగ్లీషును వినియోగిస్తున్నామని ఆమె అన్నారు.

ఇంగ్లీషుకు పూర్తిగా స్వస్తిచెప్పాలని తాను కోరడంలేదని, ఇంగ్లీషుభాష ఎంతో గొప్పదని, చైనా, రష్యావంటి దేశాలలో దాని వ్యాప్తి అధికమవుతోందని అన్నారు.

అయితే జాతీయభాషగా హిందీని అభివృద్ధి పరచవలసిన అవశ్యకత వున్నదని. దానిని దేశ మంతటా సులభంగా అర్థం చేసుకొనగలరని. అన్నారు.

ఇండియాలో ఇంకా అనేక భాషలు వున్నాయని, అయినప్పటికి హిందీ జాతీయ భాషగా సమైక్యత సాధనకు ఉపయోగపడగలని ఆమె అన్నారు, మాతృభాష, మరొక భారతీయభాష, ఇంగ్లీషును నేర్చుకొనాలని ఆమె సూచించారు.

మహిళలు హిందిని నేర్చుకొని దాని వ్యాప్తికి కృషిచేయాలని శ్రీమతి ఇందిరాగాంధి అభ్యర్థించారు.

దేశం ఈనాడు పెక్కు సమస్యలను ఎదుర్కొంటున్నదని, వాటిలో ఆహార కొరత, ధరల పెరుగుదల ప్రధానమైనవని ఆమె అన్నారు, ఈ సమస్యలను పరిష్కరించడంలో మహిళలు తమ ఇళ్ళలో పైనందిన సమస్యల పరిష్కారానికి కృషిచేసినట్టుగా శ్రద్ధ తీసుకోవాలని ఆమె సూచించారు.

గ్రామాలకు వెళ్ళి కాంగ్రెస్ పార్టీ ఆశయాలను వ్యాపింప చేయవలసిందిగా ఆమె మహిళలకు విజ్ఞప్తి చేశారు. దేశ భద్రతకు కృషి చేయాలని కూడా ఆమె శ్రీలకువిజ్ఞప్తి చేశారు.

అస్సాం అభివృద్ధి

అస్సాం అభివృద్ధికి ప్రభుత్వం పూర్తి సహాయం చేయగలదని కేంద్ర మంత్రిణి శ్రీమతి ఇందిరాగాంధి నిన్న తేజ్‌పూర్‌లో పౌర సన్మానానికి జవాబుచెబుతూ పేర్కొన్నారు.

గౌహతి నుంచి ఆమె తేజపూర్‌కు విమానంలో వచ్చారు. అస్సాంలో బహు భాషలు వున్నాయని, ఆ విధంగా అది భారతదేశపు సమూనా వంటిదని, వెనుకబడినతనం నుంచి విముక్తి పొందడానికి పూర్తి సహాయం లభించగలదని అన్నారు.

జాతీయ సంపద అభివృద్ధికి ప్రజలు కష్టించి పనిచేయాలని ఆమె అన్నారు. సాంఘికంగా, ఆర్థికంగా నీఫాలోని తెగల వారు వెనుకబడి వున్నారని, వారి పురోభివృద్ధికి ప్రజలు తోడ్పడాలని అన్నారు, అయితే నీఫా ప్రజల ప్రాచీన సంస్కృతిని పరిరక్షించాలని సూచించారు,

నీఫా కొండజాతి ప్రజలు కూడా పౌర సన్మాన సభకు హాజరయ్యారు.

అణ్వస్త్రం ఉత్పత్తి సమస్య

తేజపూర్ నారీ శిల్పసమితి సభలో ఆమె ప్రసంగిస్తూ, ఇరుగు పొరుగు దేశాలు అణ్వస్త్రాలను ఉత్పత్తి చేస్తున్నప్పటికి, ఇండియా వాటిని తయారు చేయదని అన్నారు. ఏదో ఒకటి రెండు అణ్వస్త్రాలను తయారు చేసినంత మాత్రాన ఏ దేశం శక్తిమంతంగా రూపొందబోదని అన్నారు. అణుశక్తి పారిశ్రామిక, సాంఘికాభ్యున్నతికి మనం వినియోగించుకొనగలమని అన్నారు.

జనవరి 9 వ తేదీన నిరసన దినం

స్వర్ణ కారులచే ప్రదర్శనలు

న్యూఢిల్లీ, డిసెంబర్ 28— వచ్చే నెల తొమ్మిదవ తేదీన దేశమంతటా స్వర్ణకారుల నిరసన దినం (బికటి రోజు) జరపగలరని అఖిల భారత స్వర్ణకారుల సంఘం కార్యదర్శి శ్రీ అనిల్ బాను నిన్న ఇక్కడ ప్రకటించారు.

జనవరి తొమ్మిదవ తేదిన బంగారం కంట్రోల్ ఉత్తర్వులను ఊరిచేశారు.

స్వర్ణకారులు ఆ రోజున హర్తాళ్ జరిపి, ప్రదర్శనలు చేస్తారు. పిదప అధికారులకు విజ్ఞాపనలను అందజేస్తారు.

బంగారం దొంగరవాణా నిరోధానికి కంట్రోల్ ఉత్తర్వు ప్రయోజనకరం కాదని ఆయన విమర్శించారు.

బంగారాన్ని ప్రభుత్వ స్థాయిలోనే దిగుమతి చేసుకొనాలని, బంగారం, బంగారపువస్తువుల విక్రయాన్ని ప్రభుత్వం నిర్వహించాలని ఆయన సూచించారు.

ప్రభుత్వ సంస్థల నిర్వహణ సామర్థ్యం పెంపుదల

కేంద్ర మంత్రి శ్రీ మనుభాయ్ షా సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 — ఒకే రకం ఉత్పత్తి కార్యక్రమం నిర్వహించే ప్రభుత్వ సంస్థలకు చెందిన వివిధ విభాగాలతో పెద్ద సంస్థలు స్థాపించడంవల్ల బాధ్యత లోపిస్తుందని కేంద్ర పారిశ్రామికశాఖామంత్రి శ్రీ మనుభాయ్ షా నిన్న ఇక్కడ తనఅభిప్రాయం వెలిబుచ్చారు.

ఇటీవల ఒకే ఉత్పత్తి కార్యక్రమం నిర్వహించే వివిధ విభాగాలను ఒక సంస్థగా రూపొందించే వైఖరి అవలంబించబడుతున్నదని, హిందూస్తాన్ ఉక్కు కర్మాగారం, ఎరువుల ఉత్పత్తి సంస్థ, భారీ ఇంజనీరింగ్ కార్పొరేషన్, భారీ విద్యుత్ పరికరాల సంస్థ దానికి ఉదాహరణలని ఆయన చెప్పారు.

ప్రభుత్వ సంస్థలలో ప్రధాన కార్యవర్గం ఆర్థిక సంబాదాలు గోష్ఠికి ఆయన ప్రాధాన్యతనిచ్చేస్తూ, నిర్వాహకమిటీలను ప్రతిభను వినియోగించడానికి తగు స్వేచ్ఛ వుండడానికి, ఒకే ఉత్పత్తి కార్యక్రమంగల వివిధ ప్రభుత్వ సంస్థల మధ్య ఆరోగ్యకరమైన రీతిలో పోటీవుండడానికి ఒకే విభాగంగల సంస్థలు మంచివని చెప్పారు.

ప్రభుత్వ సంస్థల యాజమాన్యాన్ని మెరుగుపరచడానికి మార్గాలు కనుగొనే విషయమై చర్చించడానికి ఈ గోష్ఠి ఏర్పాటయింది

ఇత్మండూలో భారత ప్రదర్శన

జనవరి 8వ తేదీన ప్రారంభం

ఇత్మండూ, డిసెంబర్ 28— జనవరి 8వ తేదీన ఇక్కడ ఏర్పాటు చేయనున్న భారతీయ ప్రదర్శన ప్రారంభోత్సవంలో పాల్గొనే నిమిత్తం భారత వాణిజ్యమంత్రి శ్రీ మనుభాయి షా ఆరవ తేదీన ఇక్కడకు వస్తారు.

ఈ సందర్భంలో ఆయన ఇండో-నేపాల్ వాణిజ్యంలో తదితర విషయాలను గురించి నేపాల్ నాయకులతో చర్చిస్తారు.

కేరళ ఎన్నికల నిర్వహణ కార్యక్రమం

కాంగ్రెసుకు అతి తక్కువ వ్యవధి యిస్తున్నట్టు శ్రీ కామరాజ్ వివరణ

కొయంబత్తూరు, డిసెంబర్ 28—ఎన్నికల కమిషనరు ప్రకటించిన కేరళ ఎన్నికల నిర్వహణ కార్యక్రమంవల్ల కాంగ్రెసుకు ఎన్నికల ప్రచారం చేసుకొనడానికి వ్యవధి "చాల తక్కువగా" వున్నదని, కాంగ్రెస్ అధ్యక్షులు శ్రీ కె. కామరాజ్ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

వచ్చేనెల పదవతేదీ వరకు తమలో చాలామందిదుర్గాపూర్ కాంగ్రెసు మహాసభలలో తీరిక లేకుండా వుండగలమని. అయినప్పటికి ఎన్నికల తేదీలను కేరళ గవర్నరు ఇంకా అమోదించలేదని అన్నారు.

ఎన్నికలు ఫిబ్రవరి 15 వ తేదీన జరగగలవని, నామినేషన్‌లు దాఖలు చేయడానికి తుది గడువు జనవరి 19 వ తేదీ అని నామినేషన్‌ల పరిశీలన జనవరి 21, ఉపసంహరణకు 26 వ తేదీలని నిర్ణయించినట్టు కమిషన్ ప్రకటించినది.

వచ్చే నెలలో ప్రధాని శాస్త్రి, ఇతర కాంగ్రెసు అగ్రనాయకులు కేరళలో పర్యటించగలరని ఆయన తెలిపారు.

స్వర్గీయ శ్రీ టి. రాజగోపాలన్ స్థానంలో మద్రాసు పరిశ్రమల మంత్రి శ్రీ ఆర్. వెంకట్రామన్‌ను నియమించగలరనే వార్తకట్టి ఆదారం లేదని కాంగ్రెసు అధ్యక్షుడు అన్నారు.

కాంగ్రెసు అభ్యర్థులు

నిర్ణయానికి ప్రదేశ్ ఎలక్షన్ కమిటీ ఏర్పాట్లు

ఎర్నాకులం, డిసెంబర్ 28— ఇప్పటి ఏర్పాట్ల ప్రకారం కేరళలో కాంగ్రెసు ఎన్నికల ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించడానికి శ్రీ కామరాజ్ జనవరి 12 వ తేదీన ఈ రాష్ట్రానికి రానున్నట్టు తెలియవచ్చింది.

కాంగ్రెసుఅధ్యక్షుడు శ్రీ కామరాజ్ కేరళలోనే కొన్ని రోజులు వుంటారు,

ఈ విషయాన్ని ప్రదేశ్ కాంగ్రెసు కార్యదర్శి శ్రీ కె. ఎం. చాండీ నేడు పత్రికలవారికి చెప్పారు.

వివిధ శాసనసభ నియోజక వర్గాలలో పర్యటన జరిపి, కాంగ్రెసు అభ్యర్థుల నిర్ణయంపై స్థానిక కాంగ్రెసు కార్యకర్తల అభిప్రాయాలను తెలుసుకొనడానికి రాష్ట్రంలోని 19 పార్లమెంటరీ నియోజక వర్గాలలో ఒక్కొక్క దానికి ఒక్కొక్కరు చొప్పున ప్రతినిధులను నియమించాలని నే డిక్కడ సమావేశమైన ప్రదేశ్ కాంగ్రెసు ఎలెక్షన్ కమిటీ నిర్ణయించింది.

వారు జనవరి అయిదవ తేదీలోగా తమ ప్రాథమిక వివేదికలను అందజేయగలరని, వాటి ప్రాతిపదికపై జనవరి 10 వ తేదీ లోగా పార్టీ అభ్యర్థుల జాబితాను ఎలెక్షన్ కమిటీ తుదిరూప మివ్వగలదని శ్రీ చాండీ తెలిపారు.

డిసెంబర్ 27 వ తేదీన జరిగిన మద్రాసు రాష్ట్ర లఘుపరిశ్రమదారుల మహాసభ ముగింపు సమావేశంలో ఇద్దరు కేంద్ర మంత్రులు ప్రసంగిస్తూ, విదేశాల నుంచి దిగుమతి చేసికొంటున్న ముడివస్తువులకు బదులుగా ఉపయోగించగల దేశీయ వస్తువుల గురించి పరిశోధన జరపడం అవసరమని సూచించారు.

ఇండియా అణ్వస్త్రాన్ని తయారు చేయాలట

చైనా దురాక్రమణదృష్ట్యా ఇది అవసరమని జనసంఘం ప్రధానకార్యదర్శి ప్రకటన

చండీఘర్, డిసెంబర్ 28—

చైనా దురాక్రమణ దృష్ట్యా, ఇండియా అణ్వస్త్రం తయారు చేయడం రాజకీయ, సైనిక ఆవశ్యకత అని అఖిల భారత జనసంఘం ప్రధాన కార్యదర్శి శ్రీ దీనదయాళ్ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ పేర్కొన్నారు.

శ్రీ ఉపాధ్యాయ నిన్న ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, ఇండియా అణ్వస్త్రం తయారు చేయడం విషయంలో ఆర్థిక, నైతిక విషయాలు అంతరాయం కలుగ జేయడానికి అనుమతించకూడదని అన్నారు,

"మనం స్వేచ్ఛతో మనగలగడానికి,ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనడానికి సిద్ధంగా వుండాలి. అనవసర దుబారాను తగ్గించుకొన్న పక్షంలో మనకు అందుకు అవసరమైన ఆర్థిక వనరులు సమకూరగలవు. దేశరక్షణ ప్రథమ కర్తవ్యంగా పరిగణించాలి" అని ఆయన అన్నారు.

చైనా, పాకిస్తాన్ దేశాల దూరాక్రమణ వన్నాగాల దృష్ట్యా ఇండియా తన సైనిక శక్తి స్తోమతలను పటిష్ఠం చేసుకొనవలసిన అవశ్యకత ఏర్పడినదని ఆయన అన్నారు.

కాశ్మీర్‌లో అస్థిరతను తొలగించడానికి రాజ్యాంగంలోని 370 బిబంధనను రద్దుచేయాలని సూచించారు. ఈ విధంగా రద్దుచేయడం జాతీయ ప్రతికూల శక్తుల విచ్ఛిన్నకర కార్యకలాపాలను అణచడానికి తోడ్పడగలదని అన్నారు.

బస్సు ప్రమాదంలో తొమ్మిది మంది దుర్మరణం

లక్నో, డిసెంబర్ 28— గర్హాల్ జిల్లాకు చెందిన కొద్వార్‌కు సుమారు 24 మైళ్ళ దూరంలోవున్న గఢ్వాల్ వద్ద నిన్న ఉత్తర ప్రదేశ్ ప్రభుత్వం రోడ్ వేసేకు చెందిన ఒక బస్సు లోతైన కందకంలోకి పడిపోగా తొమ్మిది మంది మరణించారని, పదకొండు మంది గాయపడినారని నే డిక్కడికి అధికార పూర్వకంగా చేరిన సమాచారం తెల్పుతున్నది.

శ్రీ లాల్ బహదూర్ శాస్త్రి

న్యూఢిల్లీ, డిసెంబర్ 28— వారణాసిలో మూడురోజుల పర్యటన ముగిసిన అనంతరం ప్రధాని శ్రీ లాల్‌బహదూర్‌శాస్త్రి నిన్న ఇక్కడకు తిరిగివచ్చారు.

వైద్య విద్యలో నూతన దృక్పథం అవశ్యకత

కాకినాడలో అఖిలభారత వైద్య మహాసభలో డాక్టర్ మిత్రా వివరణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, డిసెంబర్ 28—

వైద్యవిద్యలో నూతన దృక్పథం అవసరం ఎంతైనా కలదని, భవిష్యత్తులో మెడికల్ ప్రాక్టీషనర్స్ శిక్షణ పథకాలు రూపొందించడానికి నిర్దిష్టమయిన సిద్ధాంతాలను కనుగొనాలని భారత వైద్య సంఘం అధ్యక్షుడు డాక్టర్ ఎ.పి. మిత్రా నేడిక్కడ పేర్కొన్నారు.

40 వ అఖిల భారత వైద్య మహాసభలో డాక్టర్ మిత్రా అధ్యక్షోపన్యాసమిస్తూ, మెడికల్ ప్రాక్టీషనర్ శిక్షణ పథకాల లక్ష్యం, మానవ శరీర శాస్త్రంలో పండితులను తయారు చేయడమని అన్నారు. ఏమి బోధించాలనే దానికంటె ఎలా బోధించాలనే దానికి ప్రాముఖ్యం యివ్వాలని డాక్టర్ మిత్రా వక్కాణించారు.

ప్రతిభావంతులయినవారిని తయారు చేయడమే శిక్షణ లక్ష్యం కావాలని అన్నారు. పెక్నాలజిస్టులుగా గాక, సరిపూర్ణ జ్ఞానంకల వైద్యులను తయారు చేయాలన్నారు. వైద్య పాఠ్యాంశాలలోని అన్ని వివరాలను బోధించడం సాధ్యంకాకపోవచ్చని, ఆ అవసరం కూడ లేదని డాక్టర్ మిత్రా చెప్పారు భావాల పునశ్చరణ అవసరమని ఆయన పేర్కొన్నారు.

ఆహ్వాన సంఘాధ్యక్షుడు డాక్టర్ బి. వెంకట్రాజు స్వాగతోపన్యాసమిస్తూ, 40వ అఖిలభారత వైద్యమహాసభ ఇక్కడ జరిగడం ఆంధ్రప్రదేశ్ వైద్యులకు గర్వకారణమన్నారు. శ్రీ ముళ్ళపూడి హరిశ్చంద్ర ప్రసాద్‌గారి విరాళంతో 1958 లో కర్నల్ డి. ఎన్. రాజు (ప్రస్తుత కేంద్ర రక్షణశాఖ ఉపమంత్రి) అధ్వర్యాన రంగరాయ వైద్యకళాశాలను ఏ విధంగా నెలకొల్పినదీ డాక్టర్ వెంకట్రాజు వివరించారు. కళాశాల అనుపత్రి విస్తరణకు గత ఆరేడ్లలోమంగణనీయమయిన కృషి జరిగిందన్నారు.

ప్రయివేట్ వైద్య కళాశాలల నిర్వహణపట్ల ఇటీవల కొంత విమర్శ జరిగిందని, అది తొందరపాటుతో జరిగినదని ఆయన వివరించారు. ప్రయివేట్ వైద్య కళాశాల లన్నిటిని ఒకేవిధంగా విమర్శించడంలో న్యాయం లేదని డాక్టర్ వెంకట్రాజు పేర్కొన్నారు.

రంగరాయ వైద్యకళాశాలలో ప్రతిభ ప్రాతిపదికపై విరాళాలిచ్చే విద్యార్థులనుంచే ఎన్నిక జరుగుతున్నదని తెలియజేశారు. ప్రయివేట్ వైద్యకళాశాలలకు ప్రభుత్వం హృదయపూర్వకతోడ్పాటు నిచ్చినట్టయితే అవి ఎక్కువ అభివృద్ధిని సాధించగలవని డాక్టరు వెంకట్రాజు చెప్పారు,

జనాభాను అదుపుచేయడానికి ప్రత్యేకంగా ఒక మంత్రిత్వశాఖ వుండాలన్నారు.

విద్యావిధానం, పాఠ్య ప్రణాళిక, బోధన పద్ధతులలో పూర్తిగా మార్పు జరగాలని డాక్టర్ వెంకట్రాజు పేర్కొన్నారు.

హైదరాబాద్ కార్పొరేషన్‌కు ఆస్తి జప్తు నోటీసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28— హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్‌నుంచి వాణిజ్యం పన్నులకింద బకాయిపడిన 4,50,000 రూపాయలను ఆస్తి జప్తుద్వారా రాబట్టాలని కలెక్టర్ ఉత్తర్వు ఊరిచేశారు.

1959-61 సంవత్సరాలమధ్య చౌకధాన్యంబిపోల ద్వారా కార్పొరేషన్ సప్లయి చేసిన ఆహారధాన్యాల విషయంలో ఈ పన్నుల బకాయి ఏర్పడింపట.

మేయర్ శ్రీ ఎం. ఆర్. శ్యామారావు నేడు కార్పొరేషన్ సమావేశంలో మాట్లాడుతూ, జప్తు ఉత్తర్వు రాగానే తాను, కమీషనర్ ఈ విషయంలో రెవిన్యూ మంత్రి నుంచి స్టే ఆర్డర్‌ను పొందామని చెప్పారు.

వచ్చే సమావేశం నాటికి పూర్తి వివరాలను అందజేయవలసిందిగా కార్పొరేషన్ అధికారులను ఆయన కోరారు.

తుపాను బాధితులకు వెయ్యి దోవతుల విరాళం

కోయంబత్తూరు జౌళిమిల్లు యజమానిచే

కోయంబత్తూరు, డిసెంబర్ 28—ధనుష్కోటి తుపాను బాధితుల సహాయార్థం స్థానిక జౌళిమిల్లు యజమాని ఒకరు రెండు వేల దోవతులను విరాళంగా పంపారు.

7,500 రూపాయల విలువగల ఈ దోవతులను రామనాథపురం జిల్లా కలెక్టర్‌కు అందజేశారు.

రెండు మీటర్ల పొడవుగల ప్రతిదోవతి పైన కాంగ్రెసు అధ్యక్షుడు శ్రీ కామరాజ్ చిత్రాన్ని ముద్రించారు.

ఈ మిల్లు యజమాని నేటి ఉదయం కాంగ్రెసు అధ్యక్షుడు కామరాజ్‌ను కలుసుకుని ఈ దోవతులను చూపించినప్పుడు శ్రీ కామరాజ్ తన కృతజ్ఞతను తెలిపారు.

ప్రజాస్వామ్యం పరిరక్షణ

కాంగ్రెసు పార్టీ లక్ష్యమని శ్రీ కృష్ణమీనన్ వివరణ

ఎర్నాకులం, డిసెంబర్ 28— దేశంలో ప్రజాస్వామ్య వ్యవస్థను పరిరక్షించడమే కాంగ్రెసుపార్టీకి గల ప్రధానమైన బాధ్యత అని రక్షణశాఖ మాజీ మంత్రి శ్రీ వి. కె. కృష్ణ మీనన్ నిన్న ఇక్కడ జరిగిన బహిరంగ సభలో చెప్పారు.

ప్రజాస్వామ్యాన్ని రక్షించని పక్షంలో దేశంలో స్వాతంత్ర్యానికి పూర్వమున్న పరిస్థితులు తిరిగి తలయెత్తగలవని ఆయన హెచ్చరించారు.

దేశంలో సాధారణపరిస్థితి కొనసాగించడానికి కాంగ్రెసు కృషిచేస్తున్నదని, మరి ఆరు వారాలలో జరుగనున్న ఎన్నికలలో ప్రజలు కాంగ్రెసుపార్టీకే ఓటుచేయాలని శ్రీ మీనన్ విజ్ఞప్తిచేశారు.

కాంగ్రెసు పార్టీ రాజకీయ స్వాతంత్ర్యాన్ని సాధించినదని, ఆర్థిక, సాంఘిక రంగాలలో కూడా విప్లవాత్మకమైన మార్పులు తేవడానికి కృషి చేస్తున్నదని శ్రీ మీనన్ పేర్కొన్నారు.

శాంతి, సోషలిజం ఇండియా ప్రధాన లక్ష్యాలని, పార్లమెంటరీ పద్ధతులద్వారా (ఎన్నికలు) సోషలిజాన్ని సాధించాలని కాంగ్రెసు కోరుతున్నదని శ్రీ కృష్ణమీనన్ చెప్పారు.

భారతీయ సాంఘిక సేవా సంఘం

శ్రీమతి క్లబ్ వాలా అధ్యక్షురాలుగా ఎన్నిక

వారణాసి, డిసెంబర్ 28—భారతీయ సాంఘిక సేవా సంఘం అధ్యక్షురాలుగా శ్రీమతి మేరీ క్లబ్‌వాలా ఆదివారం తిరిగి ఎన్నికయ్యారు.

భారతీయ సాంఘిక సేవాసంఘం 13 వ సర్వసభ్య మహాసభ నిన్న ఇక్కడ జరిగింది

శ్రీ కైకోబాద్ గౌరవ కార్యదర్శిగా ఎన్నికయ్యారు. ఉపాధ్యక్షురాలుగా శ్రీమతి రాజెన్ నెహ్రూ, అసోసియేట్ కార్యదర్శులు శ్రీమతి రోడామిశ్రీ, సుశీలచంద్ర, జయసులాన్ ఎన్నికయ్యారు.

శ్రీ వై. విశ్వనాథం హైదరాబాద్‌లో మృతి

పాల సప్లయి స్కీమ్ అధికారి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

ఏలూరు, డిసెంబర్ 28— హైదరాబాద్‌లో పాల సప్లయి స్కీమ్ అధికారి శ్రీ వై. విశ్వనాథం 20 వ తేది రాత్రి హఠాత్తుగా మృతి చెందారు. పాల సప్లయి పథకంలో ఉన్నత శిక్షణ పొందడానికై వీరు ఇటీవలనే డెన్మార్క్ మొదలైన దేశాలలో పర్యటించి వచ్చారు.

చనిపోయేనాటికి వీరి వయస్సు 35 సంవత్సరాలు. వీరికి భార్య, కుమారుడు, కుమార్తె వృద్ధులైన తల్లిదండ్రులు వున్నారు.

మహారాష్ట్ర కాంగ్రెసు ఎం. ఎల్. సి. శ్రీ పారక్ మరణం

బొంబాయి, డిసెంబర్ 28 — మహారాష్ట్ర శాసన మండలికి చెందిన కాంగ్రెసు సభ్యుడు శ్రీ నాథాలాల్ ఎం. పారక్ హృద్రోగం వల్ల నిన్న రాత్రి ఇక్కడ మరణించారు. ఆయన వయస్సు 56 సంవత్సరాలు.

కరంగిచెరా ప్రాంతంలో పాక్ సేనల కాల్పులు కొనసాగింపు

అగర్తలా, డిసెంబర్ 28— త్రిపుర రాష్ట్రంలో కరంగిచెరా ప్రాంతం సరిహద్దులో నేడవ తేదీనుంచి ఇప్పటివరకూ పాకిస్తాన్ సైనికులు కాల్పులు కొనసాగిస్తున్నట్టు నిన్న ఇక్కడకు అధికారరీత్యా వర్తమానంచేరింది.

ఈ కాల్పులను గురించి పాకిస్తాన్ ప్రభుత్వానికి 12 సార్లు నిరసన తెలిపినప్పటికీ ఈ కాల్పులు తగ్గలేదని కూడా ఆ వార్త తెలియజేసింది.

కాంగోలో తిరుగుబాటుదార్లు

ఈజిప్టు, అల్జీరియాల తోడ్పాటు కలదని షోంబే ఆరోపణ

లియోపాల్డ్‌విల్, డిసెంబర్ 28 —కాంగో ఈశాన్య సరిహద్దు ప్రాంతాలలో వున్న తిరుగుబాటుదారులకు అల్జీరియా, ఈజిప్షియన్ అధికారులు తోడ్పడుతున్నారని ప్రధాని షోంబే ఆరోపించారు.

అల్జీరియా, బల్గేరియన్ రివల్యూష

వనితావని

ప్రతి మంగళవారం ప్రచురణ

వ్యష్టి కుటుంబాలే నేడు శ్రేయస్కరం

పూర్వకాలంలోకూడ సమష్టి కుటుంబాలలో ప్రతివాడు వ్యక్తిగతమైన అనేక బాధలకు గురిఅవుతూవుండేవాడు. అప్పటి కుటుంబాలలో అత్తగారి గయ్యాళితనం చరిత్రకు ప్రసిద్ధికెక్కింది. సక్కుబాయి, లక్ష్మమ్మ వంటి వారి చరిత్రలు అందరికి విదితమే. అప్పటి ఏ సమష్టి కుటుంబాన్ని ఉదాహరణగా తీసుకున్నా అత్తగారు కోడళ్ళను పెట్టే బాధలు చెప్పనలవిగావు.

కోడలిని కొడుకు దగ్గరున్నప్పుడు ఒకలాగా లేనప్పుడు ఒకలాగనూనే అత్తగార్లు ఇప్పటికి వున్నారు. కొడుకులు ఇంట్లో లేనప్పుడు అత్తగారు, ఆడబడుచులు కలిసి వాళ్ళని సాధించి తిండిసరిగా పెట్టక, ఇంట్లో వుండనీయకపోవడం, పశువులపాక వుంటే దానిలోనే వాళ్ళకి నివాసమేర్పరచి గంజి పీస్లు పోయడం, కొట్టడం, తిట్టడంవంటి దౌర్జన్యాలుచేసేవారు. తిండికి గుడ్డకి కోడళ్లు ఎంతో బాధపడేవారు. శారీరకంగానే కాకుండా మానసికంగా దంపతులమధ్య కలహాలు రేపేవారు.

శ్రీమతి

బి. అనూరాధ

ఇప్పటి సమష్టి కుటుంబాలలో కూడ కోడళ్ళకు పైన చెప్పిన బాధలన్నీ పూర్తిగా లేకపోయినా కొన్నికొన్ని వున్నాయి. సమష్టి కుటుంబం మంచిచెడ్డలన్నీ తండ్రివుంటే తండ్రిమీద లేక పెద్దకొడుకుమీద పడుతుంది.

చిన్నప్పటినుండి సమానమయిన హోదాలో పెరిగిన అన్నదమ్ములలో అన్నగారు కుటుంబానికి యజమానవడంతో మిగిలిన వారిలో ఈర్ష్య, రాగద్వేషాలు ప్రబలుతాయి కొంతకాలానికి. కొంతవరకు తండ్రి యజమానత్వం స్వీకరించి వినయ విధేయతలు చూపించగలుగుతారు గాని అన్నగారివట్ల ఆ విధంగా సంచరించలేరు.

కుటుంబంలోని ప్రతివ్యక్తి బాధ్యత యజమానిపై పడుతుంది. బాధ్యతలు, నిర్వహణ మనిషిని క్రుంగదీస్తుంది. కుటుంబంలోని అసమర్థులు సైతం నిర్వహణ లోపమని యజమానిని గేలిచేస్తారు. కుటుంబంలో ఆర్థికంగా బాధపున్నా ఎవ్వరూ గమనించరు. తమకు కావలసినవి ఆర్థిక బాధచే యజమాని తీర్చలేకపోతే కారాలు మిరియాలూ నూరుతారు, యజమాని అన్ని బాధలకు తట్టుకుంటూ అత్యవసరాలను తీరుస్తూ, అందరూ తనపై వేసే నిష్ఠురాలను భరిస్తూ మానసిక వ్యధకుగురి అవుతారు. తన పిల్లల బాధ్యతేగాక తమ్ముళ్ళ పిల్లల చదువు సంధ్యలు, పెళ్ళిళ్ళ బాధ్యతలు సమస్తమూ నిర్వహించాలి. ఇంతటి బాధ్యతలను నిర్వర్తించడంతో ఎక్కడో అక్కడ లోపం జరుగుతుంది. ఏ విషయంలోనైనా లోప మేమయినా జరుగుతుందేమోనని పూనుకుని ఏ పనినీ ఎవ్వడు చేయడుగాని, జరిగిన లోపాన్ని చూసి కుటుంబంలోని వారంతా అప్పుడు పెద్దలే అవుతారు. ఎవరి నోటికి వచ్చినట్టు వారు మాట్లాడతారు.

సమష్టి కుటుంబంలో ఏదైనా వస్తువు పోతూంటే "అయ్యో" అన్న బాధ ఎవ్వరికీ వుండదు ఆషామాషీగా ప్రవర్తించేవాళ్ళేగాని ఒక్కటయినా బాధ్యతగా పట్టించుకోరు.

ఏరయినా పని విషయంలో ఒక కోడలు పట్టించుకుంటే మిగిలినవారు తమ పనులను కూడ వదిలి హాయిగా కూర్చుంటారు. అందుచేత ప్రతి కోడలికి పని చేయాలంటే భయం.

మర్యాద, మన్నలను సమష్టి కుటుంబంలో దూరంగా వుంటాయి. ఒక కోడలి తాలూకు మనిషి వస్తే మిగిలిన వాళ్ళు ఆ మనిషిని గౌరవం మాట అటుంచి అపహాస్యం చేసి ఎంపుతారు.

తమ కిష్టమయిన వ్యక్తులకు గౌరవం బాగా జరగాలని కుటుంబంలోని ప్రతి ఆడ, మగకి వుంటుంది. కాని భిన్న తత్త్వాలుగల వారంతా ఒక చోటుండంవల్ల ఏ విషయమూ సవ్యంగా జరగదు. లేనిపోని అపోహలకు దారితీసి, కలహాలకు ఆలవాల మవుతుంది.

సమష్టి కుటుంబాలలో బంధువులు వచ్చి నెలలకు తరబడి వుండిపోతుంటారు. బంధువులవల్ల దిగజారిపోయి వంచుకొనేపనయానికి ఏమీ మిగలని కుటుంబాలుచాలా వున్నాయి.

కాని అదే వ్యష్టి కుటుంబమయితే ఆవిధంగా ఏనాటికీ జరగదు. భార్యాభర్తలిద్దరు సంసార నిర్వహణపట్ల శ్రద్ధ వహిస్తారు. అహర్నిశం సంసార అభివృద్ధికి ఆలోచిస్తూ, తమ ఆర్థికబలాన్ని లెక్కకట్టుకుంటూ సంసారాన్ని సాగిస్తారు. బంధువులెవరయినావుండిపోవడానికి వస్తే ఖచ్చితంగా నిర్మొహమాటంగా వెళ్ళిపొమ్మని చెప్పేస్తారు.

వ్యష్టికుటుంబాలలో స్వార్థానికి, సోమరితనానికి తావుండదు. భార్యా భర్తలిద్దరు బాధ్యతల నెరిగి తమ పిల్లల మంచి చెడ్డలన్నీ స్వయంగా చూసుకుంటారు. సంసారంలో ఏదైనా లోటు వుంటే దానిని భర్తే చేయడానికి భార్యకూడా పూనుకుంటుంది. పేరుగా వున్న సంసారాలే మంచి అభివృద్ధిగాను సుఖంగాను వుంటున్నాయి.

'వ్యష్టికుటుంబమే మేలు'

పూర్వం భారతదేశంలో ఎక్కువగ సమష్టి కుటుంబా లుండేవి, ఈ నాటికి సమష్టి కుటుంబాలు లేకపోలేదు కాని అవి ఏ మారుమూల కుగ్రామాలందో వున్నా, పట్టణాలలో వీని సంఖ్య అరుదు. సాధారణంగా కుటుంబ పెద్ద అనగా తండ్రి కుటుంబ భారం, బాధ్యతవహించేవాడు. అతని ఛాయలో కుటుంబవ్యక్తులు సుఖశాంతుల ననుభవించేవారు. కుటుంబ మందలి మిగితా పురుషులు కూడా కలవృత్తులో లేక వ్యవసాయమో చేసేవారు. అనారు కుటుంబవ్యక్తులలో విద్య నభ్యసించేవారు చాల తక్కువ. ఈనాటి నాగరికత ప్రభావము వారి యందు పొడసూపకుండుటచే వారెట్టి పొరపొచ్చెములకు లోను అయ్యేవారుకారు. వారి హృదయములు విశాలములు, సహృదయత, నిస్వార్థత వారి ముఖ్య లక్షణములు. ఇట్టివారైక్యముగ కలసివుండగలరని చెప్పుట యదతిశయోక్తి లేదు. వారు వాంఛించునదికూడ సహజీవనమే! "కలిసి వుంటె కలదు సుఖం" అను అభిప్రాయం వారిది.

కాని ఈనాటి సభ్యసమాజంలో పైలక్షణాలు కల్గిన వ్యక్తులరుదు. ప్రస్తుతం నానాటికి విద్యాభివృద్ధి చెందుతోంది. దీనితోపాటు మానవుని మేధ వికసిస్తుంది. కాని మేధ పెరిగితోవలు త్రొక్కుతుంది. సంకుచితత్వం, స్వార్థపరత వీరి వరవరాలలో జీర్ణించింది. ఇంతే గాక కుటుంబంలోని వ్యక్తు లీనాడు ఉన్నతవిద్యాభ్యాసంచేసి వస్తున్నారు. అనంతరం వీరు ఉద్యోగాల కొరకు అన్వేషిస్తారు. ఉద్యోగం లభించిన తరువాత ఎవరితోవవారు పోకమానరు. వివాహమయి వారు కుటుంబ సమేతంగ పోయెదరు. అట్టి పరిస్థితులలో సమష్టిగా వుండవలయునన్న ప్రశ్నకు అస్కారం లేకుండ పోతుంది. అలాగాక స్వగ్రామంలోనే ఉద్యోగం లభించినవారికి పెద్దలున్నంతవరకు సమష్టిగానే గడువవలసిన అగత్య మేర్పడుతుంది. సాధారణంగ కుటుంబ పెద్ద (తండ్రి) జీవించివున్నంతవరకు కుమారులు సంపాదనపరులైనా తండ్రికి ఎదురాడలేక సమష్టిగ నుండుటకే ప్రయత్నిస్తారు. ఇది అయినా ఇంటిలో వుండువారిమధ్య కలహాలు రానంతవరకే. కుటుంబంలో లిన్ని కలతలున్నప్పటికిని పురుషులు సర్దుకుపోగలరు గాని స్త్రీలలో ఆ ఓర్పు, సహనం వుండవు. స్త్రీలు తమ కుటుంబానికి తామే పెద్దగా వుండవలెనని అనుకొనడం వలన తమ భర్తల సంపాదనపై ఇతరుల ఆధారపడి వుండుట, తమపై మరొకరు పెత్తనం చెలాయించుట సహింపజాలరు. తమకు వ్యక్తిగత స్వాతంత్ర్యం లేనందు కెంతో బాధపడతారు. విభిన్న దృక్పథాలు గల్గిన వ్యక్తులమధ్య కాపురంచేయుట వారికెంతో కంటకంగా వుంటుంది అర్జనపరులైన పురుషులలో కూడ స్వాతంత్ర్యముగ జీవించుచు తన వ్యక్తిత్వాన్ని నిలబెట్టుకొనవలయునను అభిప్రాయముగల వారును లేకపోలేదు. పైకారణములవల్ల వ్యష్టి కుటుంబము లేర్పడుతున్నవి. ముఖ్యంగా తమ సంపాదన అందరూ తినుచున్నారని, తామేమి మిగుల్చుకొనుటలేదని మనభావన అర్థించు పురుషులకు, వారి స్త్రీలకు వుండుట సహజం. ఇట్టి పురుషుల సంగతి యెలావున్నా స్త్రీలమాత్రం ఇంటిలోని అత్తలోనో, ఆడబిడ్డలోనో లేక తోడికోడండ్రితోనో ప్రతి చిన్న విషయానికి కీచులాడుతుంటారు. ఇక యింటిపనుల విషయంలోనయితేవరేవి చేయవలయునో తోచక "నీవది చెయ్యగూడదా? నీనిది చెయ్యగూడదా!" అను సూటిపోటు మాటలు ఉదయం మొదలు సాయంకాలంవరకు వినవస్తుంటాయి. అన్నిటికంటె ముఖ్యమైనది ఇంటివిషయములు పొరగువారితో చెప్పుకొనడం కొందరు స్త్రీలకు అలవాటు. మధ్యాహ్నసమయంలో వీరు విశ్రాంతిగా వుంటారు. అందువల్ల యేమీతోచక పొరుగువారిండ్లకువెళ్ళి అత్త కోడలుమీద, కోడలు అత్తమీదనో, బిడ్డలమీదనో చాడీలు చెప్పుకొనుట అలవాటు. అన్నీ చిన్న వారు అ మాటలవంతటితో పోనివ్వరు. మీ అత్త మీద ఈ విధంగ చెప్పినదని కోడలికి, మీ కోడలి విధంగ చెప్పినదని అత్తకోను చెబుతారు. అది కారణంగా యిల్లో మనస్పర్థలేర్పడుతాయి. ఇట్టివెన్నో సమస్యలుంటాయి సమష్టి కుటుంబంలో.

పై కారణములవల్ల సమష్టికంటె వ్యష్టి కుటుంబమే మేలనిపించుచుమానదు. తమ కులంచిన అదాయములో తమ కుటుంబం గడవుకొని, తమభవిష్యత్తు కొరకు కొంత మిగుల్చుకొనవచ్చును. వ్యష్టి కుటుంబమందు భార్యాభర్తలు తమ తమ భర్తల శ్రద్ధతీసికొని సంసారమును యెట్టి కలహములు లేక సాఫీగ గడవుకొనగలరు. వ్యష్టిగ వున్నందున బంధువులయందు ప్రేమాదరణలు తగ్గు ననుట కల్ల. "అనుదలు దూరమైనా అంతఃకరణలు దూరం గావు." కనుక దూరముగ నున్నప్పుడే తన వారియందు ప్రేమాంతఃకరణల వృద్ధియగు ననుటలో అతిశయోక్తి లేదు. సంవత్సరమున కొకటి రెండు పర్యాయములు బంధువుల యిండ్లకు వెడలిన యెంతో ప్రేమను గౌరవమును పొందగలుగుతాము. వ్యష్టి కుటుంబాలవల్ల తమ బిడ్డలపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ తీసికొనుట కవకాశముండును. పై కారణముల వల్ల సమష్టి కుటుంబమున కంటె వ్యష్టి కుటుంబమే మేలని నా భావన.

—జంగా సామ్రాజ్యలక్ష్మి



సంక్రాంతి ముగ్గు

—సుహాసిని, రాజమండ్రి

"సమష్టి జీవనమే అనుసరణీయం"

అనాదిగా మానవుడు సంఘజీవిగా తన అవసరాలకు రూపకల్పన చేసుకొని పరపతి సంపాదించుకున్నాడు. నిజంగా అలా చిస్తే వ్యష్టి, సమష్టి రెండును మానవ శ్రేయస్సులే.

వ్యష్టిగా ఏర్పడడానికి సమష్టియే కారణభూతమౌతున్నది. సమష్టిలో కలసివచ్చే సుఖదుఃఖాలలో బాధలనే ఎక్కువగా అనుభవించి దాన్ని విస్తృతపరచి, గోరంతలు కొండంతలు చేయడం పరిపాటి అయింది. దీనివల్ల హృదయంలో ఏమూలనో దాగివున్న వ్యష్టి భావం పక్షి విధాలుగా మారి చీలికలు కావడానికి ఆధారమై కూర్చుంటుంది.

సమష్టి కుటుంబంలో వ్యక్తి స్వాతంత్ర్యం దెబ్బతినునని కొందరి అభిప్రాయం. ఎవ్వడో తను సంఘానికి, నియమాలకు దాసోహం అన్నవాడు ఎదురీత చేసి జీవితాన్ని సుఖాంతం చేయలేడు. ఖర్చుల కాలంలో ఏ ఒక్కనిముందైనా చేయి చాపవల్సిన అగత్యం వస్తుంది. అనగా, వ్యష్టిగా జీవిస్తూ సమష్టి జీవితంలోకి లొంగి చూస్తున్నాడన్నమాట. ఇప్పుడు వ్యష్టి జీవితంలో కూడా వ్యక్తి స్వాతంత్ర్యం సాగలేదనవలసిందే.

సమష్టిలో కలతలు వస్తాయి. దానివల్ల కూడా హృదయచ్ఛిద్రత జరుగుతుందంటారు. కాని ఆ తగవూ నీటిమీద వ్రాతలాంటివి. మనిషికి మనిషి కనబడేవరకే తనవాడు అనే భావం కలిగి ఒకరిపై ఇంకొకరికి వాత్సల్యం కలుగుతుంది. సమష్టిగా జీవిస్తే వ్యక్తి గౌరవ మర్యాదలకు భంగం వాటిల్లదు.

సమష్టిలో వచ్చే అవవాదులకంటె వ్యష్టిగా జీవిస్తున్నప్పుడు వచ్చే అపవాదు హృదయంపైన చెరగని ముద్ర వేస్తుంది. "తల్లి తండ్రిని వదలి, భార్య మాటలకు లొంగి (కేవలం భార్యలపైనే నేరం మోపుట లేదు) హాయిగా ఎంచక్కా ఉన్నాడు. చిరకాలం ఉండే రక్త సంబంధం తీసి మాటలచే క్షణంలో త్రెంచేసాడు పుణ్యాత్ముడు" అని లోకం దుమ్మెత్తి పోస్తుంది. ఇంటిపోరు ఎంతైనా భరించగలం గాని లోకం నోరు మూయలేరు.

ఎన్ని విధాలుగా తరచి చూచినా సమష్టియే అన్నింటిలోను ప్రధానమైనది.

"సమష్టి కుటుంబాలే శ్రేయస్కరం"

సమష్టి కుటుంబాలు ఐక్యతకు మచ్చుతునకలు. ఓపిక - విధేయత - వినయం-నేర్పులకు ప్రతిబింబాలు.

వ్యష్టికుటుంబాలలో ఎన్నో నష్టాలున్నాయి. వంట ఖర్చుల విషయంలోనూ, ఇంకా ఇతర విషయాలలోనూ ఖర్చులు ఎక్కువగా వుంటాయి. ఇక అప్పుల విషయంలో అతడెంత (వ్యష్టి గృహస్థు) ఉద్యోగస్థుడైనా ఎక్కువవుతాయి. పొదుపు విషయంలో అదవారు మగవారూ ఎంత బాధపడినా కష్టతరమౌతుంది. సమష్టి కుటుంబాలవల్ల ఎన్నో లాభాలున్నాయి. ఆప్యాయతలూ ఆహ్వానాదివిశేషాలూ సమ్మిశ్రితమై లతాతరూతుల్యమై నికవిస్తాయి.

భర్త ఎంత శ్రద్ధతో కూడగట్టుకుని ఉప్పుడగరనుంచి పప్పుదాకా చిట్టీ వేసుకున్నా ఏదో ఒకటి మిగుల్చుతుందని ఎవరికైనా తెలుస్తుంది ఇక ఎన్నో అవసరాలకు వ్యష్టి కుటుంబాలు అనవసరమై - సమష్టి కుటుంబాలు అవసరమౌతాయి.

ఇప్పుడు మనం ఏ విషయం గురించి చర్చిస్తున్నామో ఆ విషయం గురించి పూర్వులు ఏనాడో చర్చించి వదిలేశారు; "సమష్టి కుటుంబాలే శ్రేయస్కరం".

కె. వెంకటకిషన్‌రావు

[ఈ చర్చను ఇంతటితో ఆపుజేస్తున్నాము. —ఎడిటర్]



టేబుల్‌క్లాత్‌కు డిజైన్

—కె. రత్నాదేవి

జి. విక్షవతి

గృహ వైద్యం:

క్షయ వ్యాధి

(గత మంగళవారం తరువాయి)

వ్యాధిని అరికట్టే విధానం: క్షయ వ్యాధి ఒక తరమునుంచి ఇంకొక తరమునకు వ్యాపిస్తుందని మొట్టమొదటగా "ఒప్పె" అనే శాస్త్రజ్ఞుడు తెలిసికొనెను. ఇట్లు సంక్రమించు వ్యాధిని నిరోధించి వ్యాప్తిచెందకుండా అరికట్టవలసిన బాధ్యత ఆరోగ్యశాఖవారిమీద కలదు. వ్యాధి ప్రారంభావస్థయందే నిర్ణయించినచో సులభంగా వ్యాధి వ్యాప్తిని అరికట్టవచ్చు. వ్యాధిగ్రస్తులకు సపర్యలుచేయు దాదులను, బంధువులను, వైద్య విద్యార్థులను, డాక్టర్లను, ప్రతి రెండు నెలలకు పరీక్షచేసి అనుమానముగ నున్నవారికి వెంటనే చికిత్సచేసిన ఈవ్యాధి వ్యాప్తిని చాలవరకు అరికట్టవచ్చు. పాశ్చాత్య దేశాలలో కొన్ని సంస్థలు ప్రజల వందరను పరీక్షించి వ్యాధి నరికట్టుటకు విరివిగా విరాళాల నిచ్చి తోడ్పడుతున్నవి మాంటోస్ పరీక్ష ఎక్స్‌రే పరీక్షల సహాయంతో వ్యాధికిగురియగువారిని నిర్ణయించి వెంటనే చికిత్సలు జరుపుతున్నారు. రోగగ్రస్తులనువెంటనేచికిత్సాలయాలలో జేర్చితగినచికిత్స చేయుటయేగాక వారి బంధువులను, స్నేహితులను వెంటనే పరీక్షచేసి వారికి కూడ తగు సహాయం చేయుచున్నారు. రోగగ్రస్తుల చుట్టునున్నవారికి ఏవిధమగు జాగ్రత్తలు తీసుకొనవలయునో కూడ వివరించి చెబుతున్నారు.

మన దేశంలో ఇంత సమగ్రమైన నిర్ణీత పథకం లేకపోవడం శోచనీయం. మన ప్రభుత్వం బి. సి. జి. ఇంజెక్షన్‌లను ప్రజలకు ఇప్పించి తగిన శ్రద్ధతీసికొనుట ప్రశంసనీయమైన విషయం. ఈ బి సి జి. వాక్సిన్ తీసికొన్న ఈ వ్యాధి రాకుండా నివారించవచ్చు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వానికి విరివిగా ఆర్థిక సహాయం చేసి ఎక్కువగా క్షయవ్యాధి చికిత్సాలయాలను నిర్మించి తగిన శ్రద్ధ వహించిన క్షయ వ్యాధిని గురించి ఎక్కువగా భయపడవలసిన పనిలేదు.

ప్రజలుకూడ ఇళ్ళు, వాకిళ్ళు పరిశుభ్రంగా వుంచుకొనాలి. పాలు బాగుగా కాచి తీసికొనవలయును. మాంసం ఎక్కువగా ఉడకబెట్టి తీసికొనవలయును. పరిశుభ్రమైన గాలి వచ్చు ప్రాంతాల నివసించుచుండుట క్షయవ్యాధి నివారణకు దోహదం కాగలదు. పుష్టికరమగు ఆహారం తీసికొనిన ఈ వ్యాధి చాలవరకు రాకుండ అరికట్టవచ్చు.

పూర్వం క్షయవ్యాధి దుర్నివార్యమయిన వ్యాధులలో నొకటి. కాని స్ట్రెప్టోమైసిన్ పి. ఏ. ఎస్. ఐసోనైజిడ్‌ను కనుగొన్న తరువాత ఇది ఎంత దుస్సాధ్యమైనదో అంతసులభ సాధ్యమైనది. స్ట్రెప్టోమైసిన్ తక్కువడోసులో నిచ్చిన క్షయ పుళుగులను స్తంభింపజేసి వాటి అభివృద్ధి అరికట్టును. ఎక్కువ డోసులోనిచ్చిన క్షయ పుళుగులను చంపి వ్యాధి నివారణ చేస్తుంది. ఈ ఔషధం పుపుస క్షయ యందును, మూత్రపిండ క్షయ వ్యాధి యందును, కామేంద్రియ క్షయవ్యాధి యందును, మస్తిష్క జ్వరమునందును ఎక్కువగా ఉపయోగపడును. స్ట్రెప్టోమైసిన్ వల్ల కలుగు ప్రయోజనములు అనేక పరిస్థితులపైన ఆధారపడి యుండును. ఉపరితిత్తులయందెక్కువగా బిమ్మికలు కలిగి వ్యాధి తీవ్రతయందున్న వ్యాధి నివారణ చాలా కాలము పట్టును, స్రవములను కలుగజేయు రక్త పు వ్యాధియందు అత్యద్భుతంగా పని చేయును. ఈ విధిత్తి ఎక్కువగా చెడిపోతే స్ట్రెప్టోమైసిన్ చాల ఆలస్యంగా పని చేస్తుంది. చికిత్స క్రమంగా జరుగకపోతే ఇది దీర్ఘ వ్యాధిగా పరిణమిస్తుంది. ఒక్కొక్కప్పుడు క్షయ వ్యాధి పురుగులు ఈ ఔషదానికి అలవాటుపడి స్ట్రెప్టోమైసిన్‌ను నిరోధించు శక్తి గలవిగా తయారగును. ఇట్టి విషక్రిములచే ఇతరులకు క్షయవ్యాధి సంభవించినపుడు ఈ ఔషధం ఏ మాత్రమును పనిచేయదు. ఈ ఔషధమును ఎక్కువగా ఇస్తే బధిరత్వ మేర్పడుతుంది. అందుచే ఈ ఔషధము ఇష్టమువచ్చినట్టు వాడుటకు వీలులేదు. అలా వాడినవి పరిశీల నివత్కర పరిస్థితులు దాపురించునుకాన ఈ ఔషధ ప్రయోగము సమర్థుడును, అనుభవజ్ఞుడుఅయిన వైద్యుడు చేయవలసినదేకాని సామాన్యుల కిది శక్యము కాదు.

పి.ఏ.ఎస్ అను కొత్త ఔషధము కూడ క్షయవ్యాధి నిర్మూలమున తోడ్పడుతున్నది. దీనిని సామాన్యముగ బిళ్ళల రూపమునకాని, గ్రాన్యూల్స్ రూపమునగాని ఎక్కువగా తయారు చేయుచున్నారు. కొన్ని కంపెనీలు ఇంజక్షన్ రూపంలో కూడా తయారుచేయుచున్నవి. మరికొన్ని కంపెనీలు స్ట్రెప్టోమైసిన్‌తో కలిపి ఇంజక్షన్‌గా తయారు చేయుచున్నవి. అందులో స్ట్రెప్టోపాన్ లెపిటిట్ కంపెనీదే తయారుచేయబడినది మిక్కిలి గణనీయమైనది. ఈ పి. ఏ. యస్.ను ఎక్కువ డోసులో వాడాలి.

1952 వ సంవత్సరంలో మూడవ ఔషధమైన ఐసోనియోజిడ్‌ను అమెరికాలో కనుగొన్నారు. ఇది కూడ క్షయవ్యాధి క్రిములను వశింపజేయుటకు కొంతవరకు ఉపయోగపడుతున్నది. ఇతర మైకోబాక్టీరియా మీద ఇది ఏమాత్రమును పనిచేయదు. కుష్ఠువ్యాధిక్రిమిపైన ఇది ఏమాత్రమును పనిచేయదు. ఈఔషధము జీవకణాంతర్గతమైన క్షయక్రిముల మీద స్ట్రెప్టోమైసిన్‌కంటెను పి. ఏ యస్. కంటెను మిక్కిలి శక్తివంతంగా పనిచేస్తుంది.

ఈ మూడు ఔషధములే కాక ఇంకా రెండు కొత్త ఔషధములు కలవు. ఇందులో ముఖ్యమైనవి, పైరాజినామైడ్ మరియు స్ట్రెప్టోవిరిన్ అయి వున్నవి. ఇవి రెండును కలిపి వుపయోగించిన శీఘ్రగతిని ఎక్కువగా ఉపయోగపడునని శాస్త్రజ్ఞుల అభిప్రాయం.

సంయుక్త చికిత్సా విధానం:- స్ట్రెప్టోమైసిన్ పి. ఏ. యస్. రెండు కలిసి వాడినచో స్ట్రెప్టోమైసిన్ నిరోధించు శక్తి కలిగిన క్షయ క్రిములు తయారుకావు. ఈ విషయం మిడిల్‌బ్రూక్ అను శాస్త్రజ్ఞుడు ఉద్ఘాటించెను. పై రెండు ఔషధములకు తోడు ఐసోనియోజిడేనికూడ ఉపయోగించిన ఇంకను సత్ఫలితములను పొందవచ్చునని కొంతమంది వైద్యశాస్త్రజ్ఞులు తమ పరిశోధనల వలన కనుగొన్నారు. ఈ విధముగా రెండుకాని, మూడుగాని ఔషధములను ఒకేసారి ఉపయోగించినచో ఎంత తీవ్రమగు క్షయవ్యాధినైనను నివారణ చేయవచ్చును.

కావిటోరియా చికిత్స:- వ్యాధి ప్రమాదావస్థయందున్న వారికి ఈ చికిత్స మిక్కిలి అవసరం.

రోగి వెంటనే పరిపూర్ణ విశ్రాంతి తీసికొనవలయును. వాని సాధ్యమైనంత త్వరలో చికిత్సాలయమున చేర్చాలి. ఇంటివద్ద వుంచితే పిల్లలకునాని, యితర బంధువులవద్దగాని ఈ వ్యాధి సంక్రమించవచ్చు.

రోగి మంచంమీద ఎప్పుడూ పడుండి వుండాలి. జ్వరము పూర్తిగా తగ్గిన తరువాత రోగి కొన్ని గజములవరకు నడవవచ్చును. జ్వరము మరల హెచ్చినచో తిరిగి విశ్రాంతి యివ్వవలయును. జ్వరము లేనిచో క్రమముగా నడక హెచ్చించవలయును. రోగి గది తలుపులు ఎప్పుడునూ తెరిచి వుంచాలి. రోగి ఏమాత్రమును వర్షమునకు తడియరాదు. వేడిగాలిని, చలిగాలిని తగులనీయరాదు. రోగి మిక్కిలి బలమయిన ఆహారమును తీసికొనాలి, కోడిగ్రుడ్లు, పాలు ఎక్కువగా వాడాలి మాంసము చేపలు తీసికొనవచ్చును. చేపనమురు భోజనానంతరం సేవించాలి. జీవితావసర పదార్థము లయిన విటమిన్లు, కాల్షియం భోజనము నందెక్కువగా వుండాలి. ప్రత్యేక వైద్య చికిత్సలు:- కాల్షియం ప్రత్యేకంగా వారమునకు రెండుసార్లు యివ్వాలి. దగ్గుతగ్గుటకు టి పి.ఎస్.దగ్గుమందు ప్రతిరోజు ఇవ్వాలి. జ్వరం ఎక్కువగా వుంటే అది తగ్గిపోవుటకు బోడా సాల్సిలస్ మందు యివ్వాలి. గొంతుక బొంగురుపోయినచో నీటి ఆవిరి పట్టించాలి. విరేచనములు ఎక్కువగా వుంటే పోల్చిగానిడిన్ బిళ్ళలు వాడాలి. స్ట్రెప్టోమైసిన్ రాక పూర్వము గొల్డుమయిక్రిసిన్ ఇంజక్షన్ ఇచ్చేవాడు. కాని వాటికి ప్రశక్తి అంతగా లేదు. ఒకే ఊపిరితిత్తి చెడిపోయి నిమ్మికలు ఏర్పడి అవైపు ఊపిరితిత్తికి విశ్రాంతి నిచ్చుటకు ఏ పి. ఇవ్వాలి. ఇది నిపుణుడైన వైద్యుడు ఇవ్వాలి. రెండు ఊపిరితిత్తులు చెడిపోతే ఈ ఏ. పి. ఇవ్వడం అంత సమంజసంకాదు. రక్తం ఊపిరితిత్తులనుంచి ఎక్కువగా పడుచున్నచో ఏ. పి. ఇవ్వవచ్చును. ఏ పి. ఇవ్వడం కష్టసాధ్యమయితే శస్త్రచికిత్స చేసి ఊపిరితిత్తులు ముడుచుకొనునట్లు చేయవచ్చు.

అధునాతన పరిశోధనల వలన ఐసోనికోటినిక్ యాసిడ్ హైడ్రాజైడ్ అను ఔషధమునుగూడ కనుగొనబడింది. ఇది స్ట్రెప్టోమైసిన్‌లో కలిపి లెపిటిట్ కంపెనీవారు స్ట్రెప్టోలియాన్ అను నామకరణంతో గొప్ప ఔషధమును తయారుచేశారు. దీనిని వాడిన వారం రోజులకే జ్వరం పూర్తిగా తగ్గిపోతుంది. దగ్గు తిరోగమిస్తుంది. కళ్ళెపడుట ఆగిపోతుంది. ఆకలి కలుగుతుంది. ముఖం తేజోవంతమవుతుంది రోగి నవనికాసంతో పరిపుష్టి పొందుతాడు.

చికిత్సానంతర పరిస్థితులు: చికిత్సానంతరం వ్యాధి చాలవరకు నివారణం కాగలదని చెప్పవచ్చు. తరువాత క్రింది కొన్ని విషయములయందు జాగ్రత్త వహించాలి. ఇట్టివారు కఠినమయిన పనులకు పనికిరారు. వీరు ఇంటిలో కూర్చుండి సుకరములగు పనులు చేసికొనవచ్చును. కష్టముచేయు కూలి పనులు. పొలము పనులు ఇట్టివారికి పూర్తిగా నిషేధం. విషానలదహ్యమానమైన తమ మిగిలిన జీవితం ప్రశాంతంగా గడపాలి.

వెనుకటి రోజులలో క్షయరోగికి, వైద్యము కావిటోరియములోనే జరుగవలెనని వైద్యుల అభిప్రాయపడేవారు. కాని నేడు అధునిక ఔషధముల వలన గృహమునందు కూడ వైద్యం చేయించుకొనవచ్చునని వైద్యులే గాక ప్రభుత్వం కూడా చెబుతున్నది. కాని ఇది గృహవైద్యమున కెంతైనా సంతోషకరమైన విషయం.

కేశవ్ మెమోరియల్ హైస్కూల్ రజతోత్సవం

హైదరాబాద్, డిసెంబర్ 28—ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ డిప్యూటీ స్పీకర్ శ్రీ వానుదేవ్ నాయక్ నిన్న ఇక్కడ మాట్లాడుతూ, కేశవ్ మెమోరియల్ హైస్కూల్ రజతోత్సవం వచ్చే సంవత్సరం జరుగుతుందని చెప్పారు. శ్రీ నాయక్ ఈ పాఠశాల మేనేజింగ్ కమిటీ తాత్కాలిక అధ్యక్షుడుగా వున్నారు.

ఈ సంస్థపై చేసిన కొన్ని ఆరోపణల గురించి ప్రస్తావిస్తూ, అవి దురుద్దేశంతో కూడినవని, సంస్థ నుంచి తొలగించబడిన ఇద్దరు ఉపాధ్యాయులు చేస్తున్న దుష్ప్రచారమని శ్రీ నాయక్ తెలిపారు.



టేబుల్‌క్లాత్‌కు డిజైన్

—కె. రత్నాకర్.

పిల్లల మనస్తత్వాలు: పెద్దల బాధ్యతలు

అనేక రకాల పిల్లలను, వ్యక్తులను చూస్తుంటాము. ఒక్కొక్కరిది ఒక్కొక్క రకమయినదిగా ఉంటుంది. ఆలోచించితే వ్యక్తిత్వాలు అనేవి వారి జీవితాల ప్రతిబింబాలనేది నిజం. తను పెరిగిన వాతావరణము, తనకు లభించిన ఆదరణల ప్రతిరూపమే వ్యక్తిత్వం, అలాంటపుడు పిల్లల వ్యక్తిత్వాలు, వారి ప్రవర్తన ఒక రూపు దిద్దుకొనడానికి పరిస్థితుల ప్రభావం ఎంత ఉంటుంది అనేది ప్రస్తుత ప్రశ్న పరిస్థితుల ప్రభావాలేకాక పెద్దల ప్రవర్తన, వారు పిల్లలను తీర్చి దిద్దే పద్ధతి పిల్లల వ్యక్తిత్వానికి, ముఖ్యంగా మానసిక వికాసానికి దోహద మిస్తాయి.

పిల్లల జీవితంలో ముఖ్యమైన పాత్ర తల్లి సంక్రమించి, లేక పెద్దలది అనవచ్చు. ఈ పెద్దలలో రకరకాల వారిని చూస్తూంటాము. అతనాదం నుంచి అతి భయంకరంగా చూసే పెద్దలను చూస్తుంటాము, వ్యక్తిత్వం సరియైనదిగా రూపొందడానికి గాని, మానవిక పరిజ్ఞానం పొందడానికి గాని పిల్లల జీవితంలో ముఖ్యమైనభాగం వారి చిన్న వయసులోనే. మంచి గాని, చెడుగాని. విజ్ఞతగాని అలవడేది ఆ వయసులోనే. ఆ వయసులో ఏర్పడిన భావాలు కలకాలం నిలిచి పోవడానికి ఎంతో అస్కారముంది. అందువలన మంచిగాని, చెడుగాని చిన్నప్పుడు నేర్పడానికి, దిద్దుకోవడానికి సరియైన వయసు

శాస్త్రజ్ఞుల అభిప్రాయనేకరణలో మేధాశక్తి అనేది వారసత్వం, ఇది అనేక రకాలుగా వుండవచ్చు. దీన్నితీర్చి సరియైన మూసలో పోయడమే తలిదండ్రుల బాధ్యత. పిల్లలు చెడిపోయారు అంటే బాధ్యత పిల్లలదికాదు, పెంచిన పెద్దలది. అటువంటి పరిస్థితులు కల్పించిన తల్లితండ్రులది.

పిల్లల మన స్తత్వాలు అర్థంచేసుకొని వారి అభిప్రాయాలను గౌరవించడం ముఖ్యంగా గమనించవలసిన విషయం. అవాదెంతలే అని హీనపరచి అనేక భావాలతో మానసికంగా

దెబ్బకు దెబ్బ తీయాలనే ధోరణి సముచితమా?

అది మన సంప్రదాయానికి ఎంతవరకు తగునో ఆలోచించాలని ప్రధాని శాస్త్రి విజ్ఞప్తి

వారణాసి, డిసెంబర్ 28—

దెబ్బకుదెబ్బ తీయాలని వాదించే ఒక వర్గంవారు దేశంలో వున్నారని, అయితే ఈవాదన ఎంతవరకు మన సంప్రదాయానికి అనుగుణమైనదనే విషయం అందరూ పరిశీలించాలని ప్రధాని శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి పేర్కొన్నారు.

ఇతర దేశాలతో వ్యవహరించేటప్పుడు దెబ్బకు దెబ్బ తీయాలనే విధానాన్ని అవలంబించడంజరిగితే ఆ విధానంవల్ల వినాశం సంభవించగలప్రమాదం వున్నదని. మరొక విధానం ఆత్మవిశ్వాసానికి దారితీసినదని, అది శాంతి సౌభాగ్యాల బాట అని, ఈ రెంటిలో దేనినో ఒకదానిని ఎన్నుకోవాలని ప్రధాని అన్నారు.

ఇక్కడ సర్వసేవాసంఘం ప్రధాన కార్యాలయంలో సర్వోదయ కార్యకర్తల సభలో ప్రధాని ప్రసంగిస్తూ, గాంధిజీ బోధించిన శాంతి అహింసా విధానాలను మనం విడనాడలేమని,వందత్సరాల తరబడి మనం శాంతిని, అహింసను బోధిస్తున్నామని, ఇప్పుడు దానికి స్వస్తిచెప్పి మరొకమార్గాన పయనించలేమని అన్నారు.

సర్వసేవాసంఘం రాజకీయపక్షం కాదని తనకు తెలుసునని, అయితే ఈ సంస్థవారు ప్రభుత్వానికి తమ సహకారం అందచేయడం జరిగితే అది దేశానికి ప్రయోజనకరమని అన్నారు.

సర్వోదయ నాయకుడు శ్రీ జయప్రకాశ్ నారాయణ్, సర్వసేవా సంఘం అధ్యక్షుడు శ్రీ మన్‌మోహన్‌చౌధురి ఇంతకుపూర్వం ప్రధానికి స్వాగతం చెప్పారు.

స్వగ్రామంలో ప్రధానికి అఖండ స్వాగతం

ఇక్కడకు పదిమైళ్ళ దూరంలో ప్రధాని శ్రీ శాస్త్రి స్వగ్రామమైన రామనగర్ విన్న ఆయనకు అఖండ స్వాగతం యిచ్చింది.

ప్రధాని శాస్త్రి స్వగృహం చాల చిన్నది. దానిని పూలతో అందంగా అలంకరించారు.

రామనగర్ కోటలో బెనారస్ మహారాజు ప్రధాని శాస్త్రిని సన్మానించారు. విదవ ప్రధాని కారులో స్వగృహానికి వెళ్ళారు.

దారిపొడుగునా వేలాది ప్రజలు ప్రధాని శాస్త్రికి అఖండ స్వాగతం చెప్పారు. పూలతోను పూలమాలలతోను వందలాది ప్రజలు ఇళ్ళపైకప్పులమీద కూర్చుని వున్నారు.

సుభాస్ చంద్రబోసుపై దర్యాప్తు

సోల్‌మరి ఆశ్రమం సన్యాసి, తాను సుభాస్ చంద్రబోసును కానని అనేక పర్యాయాలు స్వయంగా ప్రకటించారని ప్రధాని శ్రీ శాస్త్రి వెల్లడించారు.

వారణాసిలో ప్రధాని పత్రికా ప్రతినిధులతో ఇష్టాగోష్ఠిగా మాట్లాడుతూ, నేతాజీ బతికివున్నారనేవార్త కొన్ని పత్రికలలో వెలువడినదని, ఈ విషయం తన దృష్టికి వచ్చినదని. ఆశ్రమంలోని సన్యాసి నేతాజీ అని పేర్కొంటున్నారని అన్నారు.

ఈ విషయంలో కేంద్ర ప్రభుత్వం తిరిగి మరొక పర్యాయం పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి ద్వారా తెలుసుకోవగలదని అన్నారు

సారనాథ్ సందర్శన

ప్రధాని శ్రీ శాస్త్రి గౌతమ బుద్ధుడు తొలిసారిగా ధర్మసందేశం యిచ్చిన సారనాథ్‌ను సందర్శించారు.

మూలగంధ విహారంవద్ద బుద్ధునికి ప్రధాని భక్త్యాంజలి ఘటించారు.

ఢిల్లీకి తిరిగి వెళ్ళేముందు ప్రధాని శ్రీ శాస్త్రి వారణాసిలో విశ్వనాథ్ అలయానికి వెళ్లారు. అక్కడ ఆయన సపుత్రుంబంగా పూజలు జరిపారు.

విశ్వనాథ్‌ను అర్చిస్తూ, ప్రధాని కొంతసేపు గడిపారు. ఆలయ ప్రధాన పూజారి ఆయనను దీవించారు.

శ్రీ సాదిక్ అలీ ఎర్నాకులం రాక

కేరళ ఎన్నికల సందర్భంలో పి. సి. సి. తో చర్చలకై

ఎర్నాకులం, డిసెంబర్ 27—ఫిబ్రవరిలో జరగనున్న మధ్యంతరపు ఎన్నికలలో కేరళ ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల ప్రచారం, ఎత్తుగడలకు సంబంధించిన అంశాలను గురించి చర్చించడానికి కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ సభ్యుడు శ్రీ సాదిక్ అలీ నేటి సాయంత్రం మద్రాసు నుంచి ఇక్కడకు వచ్చారు.

ఆయన కేరళలో నాల్గు రోజులు పర్యటిస్తారు.

ఆయన రేపు ఇక్కడ జరగనున్న ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల సంఘం సమావేశానికి హాజరు కాగలరని అనుకొంటున్నారు.

ఈ ఎన్నికలలో ఇతరులతో పొత్తు పెట్టుకొనకుండా పోటీ చేయాలని కాంగ్రెస్ పార్టీ నిర్ణయించినట్లు శ్రీ సాదిక్ అలీ పత్రికలవారితో చెప్పారు.

కాంగ్రెస్ అభ్యర్థులకు ప్రదేశ్ కాంగ్రెస్ ఎన్నికల కమిటీ జనవరి ఆరవ తేదీలోగా నిర్ణయించవలసివుంటుందని కె. పి. సి. సి. ప్రధాన కార్యదర్శి శ్రీ కె. ఎం. చాందీ చెప్పారు.

కుటుంబనియంత్రణ పథకాన్ని అమలు జరపండి

కార్మికులకు కేంద్ర మంత్రి శ్రీ సంజీవయ్య విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28 —కుటుంబ నియంత్రణ పథకాన్ని ప్రతి కార్మికుడు అమలు జరపాలని కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య నేడు విజ్ఞప్తి చేశారు.

ప్రస్తుత ఆహార పరిస్థితి, ఆర్థిక సమస్యల దృష్ట్యా కుటుంబ నియంత్రణ పథకాన్ని జయప్రదం చేయవలసిన అవశ్యకత కలదని ఆయన ఉద్ఘాటించారు.

కుటుంబనియంత్రణకు అవసరమైన నుండుల ఉత్పత్తి చేసే ఫ్యాక్టరీని ప్రభుత్వ రంగంలో స్థాపించాలని కేంద్రమంత్రివర్గం నిర్ణయించినదని, తద్వారా వాటిని తక్కువ ధరకు విక్రయించడం సాధ్యపడగలదని ఆయన అన్నారు.

నెహ్రూ స్మారకనిధికి కార్మిక వర్గం ఉదారంగా విరాళాలివ్వాలని కూడా ఆయన విజ్ఞప్తి చేశారు.

తుఫాను బాధితుల సహాయ కార్యక్రమాలు

ప్రధాని నిధినుంచి మరి రు. 50 వేల విరాళం

న్యూఢిల్లీ, డిసెంబర్ 28— రామేశ్వరం, ధనుష్కోటిలో తుఫాను దెబ్బకు గురియయిన వారి సహాయ కార్యక్రమాలకు ప్రధాని నిధి నుంచి శ్రీ లాల్‌బహదూర్ శాస్త్రి మరి 50 వేల రూపాయలను మద్రాసు ముఖ్యమంత్రికి అందజేశారు. ఆయన ఈవరకు ఈ కార్యక్రమాలకు 25 వేల రూపాయలు పంపారు.

చర్మకార పరిశ్రమకు ఋణ సహాయం

రాష్ట్ర ప్రభుత్వాలకు కేంద్రం సూచన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28— చర్మకారవస్తువులు ఎగుమతులను పెంచే నిమిత్తం కొత్త పథకాన్ని కార్యక్రమాలకు రాష్ట్ర ప్రభుత్వాలు ఉదారంగా ఋణసహాయం చేయాలని కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర ప్రభుత్వాలను కోరినట్లు తెలుస్తున్నవి.

తోళ్ళు పరిశుద్ధం చేయడానికి ప్రస్తుతం వున్న యూనిట్ల విస్తరణకు, కొత్త యూనిట్ల స్థాపనకు ఈ సహాయం అందజేయాలని కేంద్రం కోరింది. అందుకు అవసరమైన యంత్ర పరికరాలను దిగుమతి చేసికొనడంలో కేంద్రం అన్ని విధాలా సహాయం చేస్తుంది.

మధ్యతరగతి ఆదాయ వర్గాలకు గృహాల నిర్మాణం

ఋణసహాయం పెంపుదల సూచనను రాష్ట్రాల మంత్రుల సమావేశంలో పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28—మధ్యతరగతి ఆదాయ వర్గాలవారికి గృహాల నిర్మాణం కోసం 20 వేల నుంచి 30 వేల రూపాయలకు ఋణ సహాయం పరిమితి పెంచే ప్రతిపాదనను గురించి ఈ నెల 29 వ తేదీన చండీఘడ్‌లో సమావేశమయ్యే రాష్ట్రాల గృహ నిర్మాణ మంత్రులు పరిశీలిస్తారు.

భవన నిర్మాణానికి అవసరమైన వస్తువుల ఖరీదు, కార్మికుల చార్జీ పెరిగినందువల్ల రాష్ట్ర ప్రభుత్వాలు ఈ ప్రతిపాదన చేసినవి.

ప్రస్తుతం వున్న నిబంధనలు, మధ్యతరగతి, ఆదాయ వర్గాల గృహనిర్మాణ పథకాలను కిలీవంచేసి నెలకు 1250 రూపాయల ఆదాయానికి మించని వారందరికి ఈ పథకం వల్ల ప్రయోజనం లభించేటట్లు చేయాలని కూడా సూచించబడింది.

ఈ పథకం కింద ఇప్పటిలో నూటికి 75 వంతులు నెలకు 500 రూపాయిల వరకు ఆదాయం వచ్చేవ్యక్తులకు ఋణాలు ఇవ్వడానికి మాత్రమే వినియోగిస్తాడు.

ఇండియాలో కాశ్మీర్ విలీనానికి చర్యలు

పాకిస్తాన్ ప్రతిఘటించగలదని విదేశాంగమంత్రి భుట్టో బెదరింపు

కాశ్మీర్ సమస్యపై తమ విధానానికి అనేక దేశాల సానుభూతి లభించినదని ప్రగల్భాలు

కరాచి, డిసెంబర్ 28—

కాశ్మీర్‌కు భారత రాజ్యాంగ సూత్రాలను వర్తింపజేయడం ద్వారా రాష్ట్రపతి పాలనను ప్రవేశపెట్టాలని భారత ప్రభుత్వం తీసుకొన్న నిర్ణయాన్ని పాకిస్తాన్ సవాల్ చేయగలదని పాక్ విదేశాంగ మంత్రి భుట్టో చెప్పారు.

పూర్వపు సింధు రాష్ట్రంలోవున్న పాత్రాంతంలో మొన్న జరిగిన ఎన్నికల ప్రచార సభలో మాట్లాడుతూ భుట్టో పై విధంగా చెప్పారు.

కాశ్మీర్‌ను ఇండియన్ యూనియన్‌లో విలీనం చేయడానికి ఇండియాచేసే ప్రయత్నాలకు పాకిస్తాన్ ప్రతీకార చర్యలు గైకొనగలదని అయన అన్నారు.

ఈ విషయంలో పాకిస్తాన్ ఎట్టి చర్యలు గైకొనదలచినప్పటికి, జనవరి రెండవతేదీన జరుగనున్న ప్రెసిడెంట్ ఎన్నికలు ముగిసిన తర్వాతనే వని తెలిపారు.

పాకిస్తాన్‌లో గత ఆరేళ్ళుగా సుస్థిర ప్రభుత్వం నెలకొనివున్న పరిస్థితంగాను, ఈ ప్రభుత్వం స్వతంత్ర వైదేశిక నీతిని అనుసరిస్తున్న ఫలితంగాను, కాశ్మీర్ సమస్యపై పాకిస్తాన్ చేపట్టిన విధానానికి అనేక ఆసియా, ఆఫ్రికా, లాటిన్ అమెరికా దేశాల సానుభూతి లభించినదని భుట్టో పేర్కొన్నారు.

ఐ. ఎన్. ఎస్. దర్శక్ నౌక

విశాఖపట్నం వద్ద జల ప్రవేశం

విశాఖపట్నం, డిసెంబర్ 28— భారత నౌకాదళంకోసం ఇండియాలో నిర్మించిన "డీసెల్ ఎలక్ట్రిక్ ప్రొపల్సన్" వున్న మొదటి సర్వే నౌక ఐ. ఎన్. ఎస్. దర్శక్‌కు నౌకాదళం ప్రధానాధికారి వైస్-అడ్మిరల్ సోమన్ నేడిక్కడ జలప్రవేశ మహోత్సవం చేయించారు.

శ్రీమతి సోమన్ ఈ పడవకు నామకరణ మహోత్సవం జరిపించారు.

22 మంది ఆఫీసర్లు, 270 మంది నావికులు కల ఐ. ఎన్. ఎస్. దర్శక్ నౌక భారత నౌకాదళానికి చెందిన అధునిక నౌకలలో ఒకటి.

ఆకాశంనుంచి ఫొటోలు తీయడానికి, గూఢచారి చర్యలు జరపడానికి ఈ నౌకలో ఒక హెలికాప్టర్ కూడా వుండడం దీని ప్రత్యేకత.

ఈ నౌకా నిర్మాణానికి అరు మైళ్ళ గొట్టాలు, 35 మైళ్ల ఎలక్ట్రికల్ కేబిల్స్, 1100 టన్నుల ఉక్కు, 70 టన్నుల కలప వినియోగించబడింది.

ఈ నౌక కెప్టెన్ దర్శన్ చంద్రపూర్. వైస్-అడ్మిరల్ సోమన్ ఈ సందర్భంలో మాట్లాడుతూ, ఐ. ఎన్. ఎస్. దర్శక్ జలప్రవేశంచేసినరోజు భారతనౌకాదళానికేకాక మొత్తం దేశానికే సువర్ణాక్షరాలతో లిఖించదగిన రోజు అని పేర్కొన్నారు.

దర్శక్ భారతదేశంలో నౌకాదళం కోసం నిర్మించిన ప్రథమమైన పెద్దనౌకఅని, భారతీయ జలాల సర్వే కార్యక్రమాన్ని అది నేటినుంచి ప్రారంభిస్తుందని ఆయన చెప్పారు.

వేరుశనగపప్పు ఎగుమతుల నిషేధం

కేంద్ర ప్రభుత్వం ప్రకటన

న్యూఢిల్లీ, డిసెంబర్ 28 — వేరుశనగపప్పు ఎగుమతులను 1965 జనవరి 1వ తేదీ నుంచి నిషేధించాలని నిర్ణయించినట్టు భారత ప్రభుత్వం నేడు ప్రకటించింది.

వంటలకు ఉపయోగించే నూనెల ఎగుమతులను నిషేధిస్తూ ప్రభుత్వం ఈవరకే ఒక ప్రకటన చేసింది. దేశాలో వాటి ధరల పెరుగుదల, కొరత కారణంగా ప్రభుత్వం ఈ నిర్ణయం తీసికొన్నది.

ఐ.ఎన్.టి.యు.సి. కార్యవర్గం సమావేశం

హైదరాబాద్‌లో ప్రారంభం

హైదరాబాద్, డిసెంబర్ 27— భారత జాతీయ ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ 79వ సమావేశం నేడిక్కడ శ్రీ కాశీనాథ్ పాండే అధ్యక్షతన ప్రారంభమైనది.

ఈ సమావేశానికి కేంద్ర కార్మిక మంత్రి శ్రీ సంజీవయ్య, మహారాష్ట్ర ఆరోగ్య, న్యాయశాఖ మంత్రి శ్రీ శాంతిలాల్ షాలు ప్రత్యేక అహ్వానితులుగా హాజరైనారు.

30 వ తేదీన జరిగే బహిరంగ సమావేశాన్ని కేంద్ర హోం మంత్రి శ్రీ గుల్జారీలాల్ నందా ప్రారంభిస్తారు. ప్రతినిధులసమావేశాలు గురువారం ఉదయం సాయంత్రం జరుగుతాయి. అదే రోజు సాయంత్రం జనరల్ కౌన్సిల్ సమావేశమై కార్యవర్గాన్ని ఎన్నుకొంటుంది. కొత్త కార్యవర్గం సమావేశం కావడంతో ఈ మహాసభ ముగుస్తుంది.

భారత ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు శ్రీ వి.డి.అంబేకర్‌కు ఈవర్కింగ్ కమిటీ శ్రద్ధాంజలి ఘటించింది.

వర్కింగ్ కమిటీ నేడు 11,660 సభ్యులుగల 56 యూనియన్‌లకు అనుబంధసంస్థలుగా చేర్చుకొన్నది. ప్రస్తుతం దీని సభ్యత్వం 17,78,744 అని నేడొక పత్రికా ప్రకటనలో పేర్కొన్నారు.

దేశంలో కార్మిక వర్గం ఈనాడు ఎదుర్కొంటున్న సమస్యలపట్ల నిర్మాణాత్మకమైనదిగా అవలంబించాలని శ్రీ కందూభాయి దేశాయి సూచించారు.

మహాసభలో ప్రతిపాదించే తీర్మానాలను తయారుచేయడానికి ఎనిమిది మంది సభ్యులతో ఒక కమిటీని ఏర్పాటుచేశారు.

చతుర్థ పంచవర్షప్రణాళికలో కార్మిక విధానాలు, కార్యక్రమాలకు చెందిన ముసాయిదాను సభ్యులకు పంచారు. దానిపై రేపు చర్చ జరుగుతుంది.

బహిరంగ సమావేశానికి 12 నుంచి 15 మంది వరకు విదేశ ప్రతినిధులు హాజరు కాగలరని ఆశిస్తున్నట్టు శ్రీ పాండే నేటి సాయంత్రం పత్రికలవారితో చెప్పారు. అమెరికా, యుగోస్లావియా, బ్రిటన్, స్వీడన్, మలయాలనుంచి ప్రతినిధులు రాగలరని అయన తెలియజేశారు. ఈ సమావేశానికి దేశంలో అన్ని ప్రాంతాలనుంచి దాదాపు రెండు వేలమంది ప్రతినిధులు హాజరు కాగలరనికూడా శ్రీ దేశపాండే తెలియజేశారు.

మలయాలో 13 మంది ఇండొనీసియన్‌ల పట్టివేత

కౌలాలంపూర్, డిసెంబర్ 27—దక్షిణ మలయా పశ్చిమ కోస్తాలోని పాంటియన్ ప్రాంతంలో మలేసియన్ రక్షణ దళాలు మరి 13 మందిని పట్టుకొన్నట్టు నేడిక్కడ అధికార రీత్యా ప్రకటించారు.

దీనితో కడచిన మూడు రోజులలోను అరెస్టు అయినవారి సంఖ్య 24కు పెరిగింది. ఇండొనీసియన్‌లు మలేసియాలో దిగిన 24గంటల లోపుగా జరిగిన ఒక సంఘర్షణలో ముగ్గురు ఇండొనీసియన్‌లు మరణించారు.

మలేసియా గడ్డపై దిగిన ఇండొనీసియన్‌ల సంఖ్య 27 నుంచి 30 వరకు వుండవచ్చునని అంచనా వేస్తున్నారు.

ఇండొనీసియన్‌లను తుడిచిపెట్టే కార్యక్రమం కొనసాగుతున్నట్టు నేడు ప్రభుత్వ ప్రకటనలో పేర్కొన్నారు.

ధనుష్కోటిలో నిరాశ్రయులైవున్న వ్యక్తులు

సురక్షిత ప్రాంతాలకు చేరవేసే కార్యక్రమం దాదాపు పూర్తి అయినట్టు వెల్లడి

మద్రాసు, డిసెంబర్ 27 — ధనుష్కోటి వద్ద నిరాశ్రయులైవున్న వ్యక్తుల నందరిని ఆక్కడనుంచి తరలించే కార్యక్రమం దాదాపు పూర్తిఅయినట్టు నేటిరాత్రి ఇక్కడకు అందిన వార్తలవల్ల తెలుస్తున్నది.

భారత నౌకాదళానికి చెందిన సాగర్, శారద నౌకలు, రాష్ట్ర ప్రభుత్వ మత్స్యశాఖకు చెందిన బోట్లుకలసి 1500 మందిని చేరవేసినవి. ఇంకా కొద్దిమంది వ్యక్తులు దూరంగా మిగిలారు.

ధనుష్కోటి పట్టణ ఇలదిగృంధంలో చిక్కుకొని పోయినట్టు మొదట అందినవేసిన 3000 మందిలో పెక్కుమంది దీవి పట్టణంలోని మీదుగా పంబన్‌కు చేరుకున్నట్టు చెప్పబడుతున్నది.

తుఫాన్ దెబ్బతిన్న ప్రాంతాలలో టి. టి. కె. పర్యటన

నేడు ఢిల్లీ నుంచి విమానంలో ఇక్కడకు వచ్చిన ఆర్థిక మంత్రి శ్రీ టి. టి. కృష్ణమాచారి తుఫాను దెబ్బతిన్న ప్రాంతాలను విమానం ద్వారా పరిశీలించే నిమిత్తం రేపు ధనుష్కోటికి బయలుదేరి వెళతారు.

శ్రీ కృష్ణమాచారి ఇక్కడ పత్రికల వారితో మాట్లాడుతూ, బాధితులకు సహాయం అవసరాలను గురించి అందనవేసే ముందు తాను ఈ ప్రాంతాలను పరిశీలించగోరుతున్నానని చెప్పాడు.

శాసనసభ్యుల హక్కులు

క్రోడీకరించాలని అఖిలభారత పత్రికా సంపాదకుల మహాసభ విజ్ఞప్తి

గౌహతి, డిసెంబర్ 27 — పార్లమెంటు సభ్యులు, శాసనసభ్యుల అధికారాలు, హక్కులు క్రోడీకరించాలని సూచిస్తూ అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ తన ముగింపు సమావేశంలో ఒక తీర్మానం ఆమోదించింది.

ఈ మేరకు అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ తరపున లోకసభ స్పీకర్‌కు విజ్ఞప్తి చేయబడినదని, పత్రికలకు శాసన సభలకు మధ్య సామరస్య పూర్వకమైన సంబంధాలు నెలకొనడానికి ఈ విధమైన క్రోడీకరణ అవసరమని ఈ తీర్మానంలో పేర్కొనబడింది.

ఉత్తర ప్రదేశ్ శాసనసభ, హైకోర్టు వివాదం విషయంలో ఇటీవల సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు, శాసన సభ్యుల అధికారులు, హక్కులు క్రోడీకరణ అవసరమని మరింత గట్టిగా సూచిస్తున్నదని ఈ తీర్మానం తెలియజేస్తుంది.

అందువల్ల ఈ ప్రధాన సమస్యను సత్వరంగా పరిశీలించవలసిందిగా పార్లమెంటును అఖిల భారత వార్తాపత్రికల సంపాదకుల మహాసభ కోరింది.

ఈ మహాసభ మరొక తీర్మానం ఆమోదిస్తూ, ప్రెస్ కౌన్సిల్‌లో సంపాదకులకు ప్రాతినిధ్యాన్ని హెచ్చించాలని కోరింది.

ఒరిస్సా మంత్రులపై అవినీతి ఆరోపణలు

జనవరి ఒకటవ తేదీన కేంద్ర మంత్రివర్గం ప్రత్యేక సంఘం పరిశీలన

న్యూఢిల్లీ, డిసెంబర్ 27—కేంద్ర సంఘటనా శాఖవారి శాఖవాడు నేకరించిన సమాచారాన్ని, కొన్ని ఆరోపణలను గురించి, శ్రీ పట్నాయక్ అందచేసిన సమాచారాన్ని గురించి పరిశీలించే నిమిత్తం ఒరిస్సా వ్యవహారాలపై మంత్రివర్గ ప్రత్యేక సంఘం జనవరి ఒకటవ తేదీన సమావేశం కానున్నట్లు తెలుస్తున్నది.

దుర్గాపూర్ మహాసభలవల్ల జనవరి అయిదవ తేదీన వెళ్ళడానికి ముందు దానికి సంబంధించిన పని పూర్తిచేయాలని హోం మంత్రి గట్టిగా అభిప్రాయపడుతున్నట్టు తెలుస్తున్నది.

అక్రమ లాభార్జనను అరికట్టే కృషికి తోడ్పాటు

మహిళలు విజిలెన్స్ కమిటీలుగా ఏర్పడాలని భారత మహిళా సభ అధ్యక్షురాలి సూచన

బెంగుళూరు, డిసెంబర్ 27—

నిల్వలు దొంగతనంగా దాచేవారు, అక్రమ లాభార్జనపరుల చర్యలను అరికట్టడంలో తోడ్పడేనిమిత్తం విజిలెన్స్ కమిటీలు ఏర్పాటుచేయవలసిందిగా అఖిలభారత మహిళా మహాసభ అధ్యక్షురాలు శ్రీమతి ఎం. ఎన్. సోమ్. జత్‌వాలా తమ సంఘం విభాగాలకు విజ్ఞప్తిచేశారు.

అఖిల భారత మహిళా మహాసభ 33 వ వార్షిక సమావేశానికి శ్రీమతి జత్‌వాలా అధ్యక్షత వహిస్తూ, ఈ చర్యలు (అక్రమ లాభార్జన పరులు, దొంగతనంగా నిల్వలు దాచేవారి చర్యలు) మన శరీరంలో "కేన్సర్" వంటివని మన మనుగడకు వీటిని నిర్దాక్షిణ్యంగా రూపుమాపడం అవసరమని అన్నారు.

ప్రణాళికలో ఆహారోత్పత్తికి అధిక ప్రాధాన్యం ఇవ్వాలని ఆమె కోరారు.

ఈ మహాసభకు దేశంలో వివిధ ప్రాంతాల నుంచి సుమారు 250 మంది ప్రతినిధులు హాజరైనారు.

అవినీతి, అక్రమ లాభార్జనపట్ల మనం అప్రమత్తంగా వుండాలని, ఆదేశపరుచయంలో ఇతరుల విషయంలో మనం విధించగోరే క్రమశిక్షణ మనలో లోపించకుండా చూసుకోవాలని శ్రీమతి జత్‌వాలా ఈ సభలో చెప్పారు.

ప్రవేశమంగా గృహంలో నే నడవడికే రూపొందుతుంది కనుక, మహిళలుగా మనకు ప్రత్యేక బాధ్యతలకలవని, మనపిల్లలు, మన చుట్టూ వున్నవారు మనలను ఆదర్శంగా తీసుకొని క్రమశిక్షణ అలవరచుకొనేటట్టు చేయాలని ఆమె అన్నారు.

అభివృద్ధిచెందిన ప్రాంతాలలో వున్నవారు వెనుకబడిన ప్రాంతాలకు వెళ్ళి అక్కడ తమ సోదరీమణులు విద్యానాభివృద్ధికి తోడ్పడాలని, వారికి వైద్య, విద్య, న్యాయ సౌకర్యాల కల్పనకు సంచాయితీలలో సమాన ప్రాతినిధ్యం కల్పనకు కృషిచేయాలని ఆమె కోరారు.

కుటుంబనియంత్రణ పథకాన్ను తీవ్రంగా పరిశీలించి, గ్రామీణ ప్రాంతాలలో వారికి దాని ప్రాముఖ్యాన్ని తెలియపరచవలసిందిగా ఆమె కోరారు.

ఉద్యోగాలుచేసే బాలికలకు హాస్టల్స్ నిర్మించవలసిందిగా ఆమె ప్రభుత్వానికి విజ్ఞప్తిచేశారు.

మైసూరు ముఖ్యమంత్రి శ్రీ ఎస్. నిజలింగప్ప ఈ సభలో మాట్లాడుతూ, తీయ్యం మున్నగు వాటి అవసరాలు తగ్గించడానికి పిండిగా ప్రజల ఆహారంఅలవాట్లలో మార్పు తీసుకురావడంలో తోడ్పడవలసిందిగా మహిళలకు విజ్ఞప్తి చేశారు.

కుటుంబ నియంత్రణ ప్రాధాన్యం గురించి అయన వివరించారు.

బ్రిటన్, నెదర్‌లాండ్స్ ప్రతినిధులు, పిక్కించుహారాలికూడా ఈ మహాసభకు హాజరైనారు.

శిక్షణ పొందుతున్న ఉపాధ్యాయులకు పూర్తి వేతనాలు

ప్రభుత్వానికి విద్యాశాఖ డైరక్టర్ సిఫారసు

("ఆంధ్రజ్యోతి" ప్రతినిధి)

హైదరాబాద్, డిసెంబర్ 28—తమకు పూర్తివేతనాలు చెల్లించవలసిందిగా చెయ్యి మంచిపైగా గడిచిన బీంయిబుస్సు ఉపాధ్యాయుల రెండు వందలమంది. బి.ఇ.డి. ఉపాధ్యాయుల విజ్ఞప్తిని సానుభూతితో పరిశీలించవలసిందిగా విద్యాశాఖ డైరక్టర్ రాష్ట్ర ప్రభుత్వానికి సిఫారసు చేసినట్టు తెలియవచ్చింది.

రాష్ట్రోపాధ్యాయుల సంఘం అధ్యక్షుడు శ్రీ ముత్తిరెడ్డి ఆటేల ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డిని కలుసుకొని శిక్షణ పొందుతున్నవారికి వేతనాలు చెల్లించవలసిందిగా విజ్ఞప్తి చేయడం వల్ల ఉపాధ్యాయులలో ఏర్పడిన అసంతృప్తిని గురించి వివరించారు.

(1 వ పేజీ తరువాయి)

విదే ఇటువంటి మహాసభలవల్ల ఖర్చు లేదని అయన చెప్పాడు.

ప్రారంభంలో ఆహ్వానసంఘం అధ్యక్షుడు డాక్టర్ రోశెన వెంకటరాజు స్వాగత గర్జన చదివాడు.

డాక్టరీ రంగంలోని పద్యాలు చదివారు.

రాష్ట్రపతి డాక్టర్ రాధాకృష్ణన్, ఉపరాష్ట్రపతి జాకీర్ హుసేన్, రాష్ట్ర గవర్నర్ పట్టంశాలమ్మగారు, కేంద్ర రక్షణ శాఖమంత్రి శ్రీ కృష్ణమాచారి, శ్రీ డి. ఎస్. రాజు, ప్రభృతుల నుంచి వచ్చిన సందేశాలను సంయుక్త కార్యదర్శి డాక్టర్ వి. శివరామకృష్ణారావు చదివారు.

1964 సంవత్సరానికి డాక్టర్ వి. ఎస్. వాకర్ అవార్డును డాక్టర్ టి. టి. వి. సుబ్రహ్మణ్యశాస్త్రులవారు అందుకొన్నారు.

పదవీ విరమణ చేస్తున్న సంఘ ప్రెసిడెంట్ డాక్టర్ సమ్మారావు గారికి ప్రెసిడెంట్ డాక్టర్ శ్రీ సి. మిత్రాకు స్వాగతం చెప్పారు.

దేశంలోని వివిధ ప్రాంతాలనుంచి సుమారు 2000 మంది ప్రతినిధులు ఈ మహాసభకు హాజరైనారు.

నేపాల్ విదేశాంగ మంత్రి ఇండియా పర్యటన

జనవరి మూడవ వారంలో

ఖట్మాండూ, డిసెంబర్ 27—భారత విదేశాంగ మంత్రి శ్రీ స్వర్ణసింగ్ ఆహ్వానంపై జనవరి మూడవ వారాంతంలోపు నేపాల్ విదేశాంగ మంత్రి శ్రీ కీర్తినిధి బిస్టా ఇండియా పర్యటిస్తారు.

అయన జనవరి 28 వ తేదీన ఢిల్లీలో జరిగే భారత రిపబ్లిక్ వేడుకలకు తరలివస్తారు.

శ్రీ బిస్టా రాకానంతరం ప్రాతిపదికను, ప్రభుత్వ రంగంలోని ఒక ఉక్కు ఫ్యాక్టరీని, బెంగుళూరులోని హిందూస్థాన్ యంత్ర పరికరాల ఫ్యాక్టరీని, పెరంబూరులోని ఇంటెగ్రల్ కోచ్ ఫ్యాక్టరీని కూడా సందర్శిస్తారు.

తెలుగు, కన్నడ భాషలకు ఏకలిపి

ఏర్పాటుకు ఉభయ ప్రభుత్వాలు నిపుణులను నియమించాలని విద్వాన్ సుబ్బరామప్ప సూచన

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

మైసూరు, డిసెంబర్ 28—బళ్ళారి దువినిపల్ హైస్కూల్‌లో ఇటీవల జరిగిన సాహిత్య సప్తాహంలో మైసూరు విశ్వవిద్యాలయం తెలుగుభాషా శాఖాధ్యక్షులైన ఆచార్య కె. సుబ్బరామప్ప ఉపన్యసిస్తూ తెలుగువారికీ కన్నడలకూ అనాదిగా గల భాషా సాహిత్య సంబంధాలను, వ్యవస్థాపరంగల సన్నిహితత్వాన్ని ఉదాహరణలతో వివరించారు. తెలుగు కన్నడ సాహిత్యాల ఆదాన ప్రదానాలను, ఉభయ సాహిత్యాల పొన్నత్యాన్ని తెలియజేశారు.

తెలుగు, కన్నడ భాషలు ఒకే లిపి వుండడం అవసరమని చెబుతూ శ్రీ సుబ్బరామప్ప ఇలా అన్నారు : "ఈ రెండు భాషలకూ ఒకే లిపి ఏర్పడితే జనతల సాంస్కృతిక సన్నిహితత్వం మరింత గాఢంగా వృద్ధి అవుతుంది. ఏక లిపి విషయంలో మైసూరు, ఆంధ్ర ప్రభుత్వాలు రెండు తత్వాన్ని అవలంబిస్తున్నాయి. కన్నడ సాహిత్య సమ్మేళనం కూడా ఏక లిపి ఈ రెండు భాషలకు కావాలని తీర్మానించింది. ఇప్పుడు రెండు ప్రభుత్వాల తరపున ఉమ్మడిగా ఒక నిపుణుల సంఘాన్ని నియమించాలి."

బళ్ళారిలో వుండిన ఆంధ్ర నాటక సమితి పూలు పర్యవసం కృష్ణమాచార్యులు రాఘవాచార్యులు ఆంధ్ర నాటక సాహిత్యవ్యాప్తికి, రంగస్థలాభివృద్ధికి చేసిన సేవను శ్రీ సుబ్బరామప్ప కొనియాడి, శ్రీ కృష్ణమాచార్యులవారు కిష్కింధ కాండలో "స్వప్నసిద్ధి" అనే నాటకం కూడా వ్రాశారని తెలిపారు.

టెల్కో కంపెనీలో సమ్మె, లాకౌట్‌ల ముగింపు

పాట్నా, డిసెంబర్ 28—జమషెడ్‌పూర్‌లోని టాటా ఇంజనీరింగ్, లోకో మోటివ్ వర్క్స్ (టెల్కో) లో నిన్నటి నుంచి జరుగుతున్న సమ్మె, లాకౌట్ నేటి ఉదయం ముగిసినవని అధికార పూర్వకంగా తెలియవచ్చింది.

నేటి ఉదయం ఆరుగంటలకు ఫ్యాక్టరీ గేట్లను తెరవాలని, మొదటి షిఫ్టులో పనిచేసే కార్మికులు ఫ్యాక్టరీలో ప్రవేశిస్తున్నారని తెలియవచ్చింది.

లాకౌట్‌ను రద్దుచేయాలని పేర్కొంటూ కార్మికులను సమ్మెను విరమించాలని కార్మికులకు అనేకసార్లు ఇండియా రక్షణ నిబంధనల కింద విన్న సిఫారు ప్రభుత్వం ఉపసంహరించేసింది.

ఎమెస్ సరిహద్దులలో రెండు ఈజిప్టు విమానాల గీ

నీకోసియా, డిసెంబర్ 27— టర్కీ దక్షిణంగా వారిఅనియా అనే గ్రామం ఉపరితలం చెందిన రెండు హెలికాప్టర్ విమానాలు నిన్న దీకొన్నట

పోటీలలో గెలుపొందిన ఉత్తమ నాటకాలు

గ్రామాలలో ప్రదర్శించే ఏర్పాట్లు చేయాలని నిర్వాహకులకు కాకినాడ సభలో సూచన

శ్రీ దంటు సూర్యారాయస్మారకపోటీలు ప్రారంభం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) కాకినాడ, డిసెంబర్ 28—

సాహిత్యక నటులే నాటకాలను తరచు ప్రదర్శించగలుగుతున్నారని, తాము జరిపించిన పోటీలలో గెలుపొందిన నాటకాలను ప్రతిచోట ప్రదర్శించే ఏర్పాటును నిర్వాహకులు చేయాలని శ్రీ గిడుగు రామమూర్తి సూచించారు.

శ్రీ దంటు సూర్యారాయ స్మారక నాటక, నాటికల పోటీలు మొన్న మధ్యాహ్నం యంగ్‌మెన్స్ హేపీ క్లబ్ నాటక సమాజాలలో ప్రారంభమయాయి. 29 వ తేదీవరకు ఇవి జరుగుతాయి. పోటీలలో రాష్ట్రప్రాంతాలలో వివిధ ప్రదేశాలనుంచి వచ్చి ఎన్నికయిన పది నాటకాలు, 16 నాటికలు ప్రదర్శిస్తారు.

కాకినాడ పురవీధులలో కీర్తిశేషులు సూర్యరాయ చిత్రపటం ఊరేగింపు జరిగిన తరవాత జరిగిన మహాసభలో యంగ్‌మెన్స్ హేపీ క్లబ్ అధ్యక్షులు, కార్యదర్శి శ్రీ దంటు భాస్కరరావుస్వాగతంచెబుతూ యంగ్మెన్స్‌హేపీ క్లబ్‌సుమారు 50 సంవత్సరములక్రితం ప్రారంభించబడి విడుదు స్వర్ణోత్సవం జరుపుకొన్నదని, క్లబ్ వందలకొలది బీదవిద్యార్థులకు వసతి, విద్యాసౌకర్యం కలిగించడమే కాక వారికి నాటక కళలో ప్రత్యేక శిక్షణ ఇచ్చి, మేటి నటులను తయారు చేసినదని, క్లబ్ స్థానములలో ఒక రయి, పురోభివృద్ధికి పాటుబడి, నటులుగా పాల్గొన్న కీర్తిశేషులు శ్రీ దంటు సూర్యారావు స్మారకార్థం ఈ నాటక, నాటిక పోటీలు గత సంవత్సరం నుంచి జరుపబడుతున్నవని చెప్పారు.

అంతకుముందు కార్యదర్శి శ్రీ వై. సూరయ్య సభికులకు స్వాగతం చెప్పారు. సహాయ కార్యదర్శి శ్రీ సి. ఎన్. శ్రీనివాసరావు ముఖ్య అతిథులను పూలమాలలంకృతులను చేశారు.

సభాధ్యక్షత వహించిన జిల్లాపరిషత్ అధ్యక్షులు శ్రీ ఎన్. బి. వి. బి. కె. సత్యనారాయణరావు మాట్లాడుతూ, కీర్తిశేషుడు సూర్యారావు నాటకకళను ఉపాసించి పోషించి చిరస్మరణీయులైనారని. శ్రీ సూర్యరాయ నాటకపోటీల పేరుతో శ్రీ దంటు భాస్కరరావు నాటకకళకు అండదండ నిచ్చి శ్రీ సూర్యరావు ఆశయానికి, సంకల్పానికి, శ్రీకీర్తి [illegible] కల్పించారని, ఇది [illegible] దనీయంతో కూడుకున్నదని అని వివరించారు.

"పూర్వం రాజులు, జమీందార్లు ఈ కళలను ప్రోత్సహించి, ప్రజలకు ఆనందం చేకూర్చేవారు. దానికి శ్రీ పిఠాపురం మహారాజావారే తార్కాణం. ఈనాడు ప్రభుత్వం ప్రజలది. అందుకే రాష్ట్ర ప్రభుత్వం కళలకు ప్రత్యేక సంస్థలు ఏర్పరచి తగు కృషి చేస్తున్నది. కళలకు ఔన్నత్యం కలుగజేయాలంటే ఈ కార్యకలాపాలు పల్లె ప్రజలకు దగ్గరగా వచ్చి వారి ఆదరణకూడా పొందాలి. ఈ పంచాయతీ రాజ్యంలో ప్రజలందరికీ కళాభిరుచి కలిగించడానికి దృశ్యప్రబంధమైన నాటకం, శ్రవణ కావ్యమైన పురాణం, సంగీత, నృత్య, చిత్రలేఖన, లలితకళల విషయంలో అధికారం కలిగిన ప్రభుత్వాధీన సంస్థలు ఈ కార్యక్రమానికి పూనుకోవాలి. పంచాయతీల సామర్థ్యంతో పంచాయతీ సమితుల సహాయంతో జిల్లాపరిషత్ ఆధ్వర్యాన జిల్లాస్థాయిలో ఈ కార్యక్రమాలు జరిపించవచ్చు" అంటూ శ్రీ సత్యనారాయణరావు, పెద్దలు, కళాభిజ్ఞులు ఆలోచించి ఒక ప్రణాళిక రూపొందించి అదేశిస్తే జిల్లాలో ఈ పద్ధతి అమలు జరపడానికి తాము సిద్ధంగా ఉన్నట్టు తెలియజేశారు.

ఆంధ్రప్రదేశ్ సంగీత, నాటక అకాడమీ అధ్యక్షులు శ్రీ వసల సూర్యనారాయణరావు నాటక, నాటికల పోటీలను ప్రారంభిస్తూ, కళ, భాష, భావ వికాసములకు అతీతమైనదని, ప్రతి కళలోను జీవశక్తి ఉన్నదని. అది కళోపాసకులకే అవగత మౌతుందని, కళలో తపస్సుకి అందుబాటులో ఉంటుందని, ఈనాడు సహనం కుంటుపడడంచేత కళాభిలాష కళతపస్సు కాలేకపోతున్నదని అన్నారు.

నాటక, నాటిక పోటీలు ప్రతిసంవత్సరం జరిపి ఫలానా నాటకకర్త, నటుడు, నటీమణి ప్రతిభగలవారు అని పేరుపెట్టడం జరుగుతున్నదని, అయితే, ఆ నాటకం ఎన్నిసార్లు మరల, మరల ప్రదర్శించగలుగుతున్నారు అని ప్రశ్నించుకుంటే ప్రజాదరం పొందడం లేదనే తేలుతున్నదని, దీనికి కారణం తెలుసుకోవాలని, ప్రజలకు కావలసిన దేదో అవగాహనం చేసుకోవాలని. నేటి సమాజంలో కళల పరమార్థం కనిపించడం లేదని, కళ పరమార్థం మానవునికి శాశ్వతమైన ఆనందం కలిగించడమేకాక హృదయ, స్పందనం కలిగించి, ఉత్తేజితునిగా చేసి, కార్యోన్ముఖుని చేయాలని, మానవునిలో నిద్రిస్తూ వున్న కళాభిరుచిని రేకెత్తించి కళోపాసకునిగాచేసే ప్రయత్నంతోనే ఈ పోటీలను నిర్వహించాలని ఆయన ఉద్బోధించారు.

కాసనమండలి సభ్యులు శ్రీ కోలేటి కనకరాజు ప్రసంగిస్తూ స్వర్గీయ దంటు సూర్యారావు కళాప్రియుడు మాత్రమేగాక కళాభాకుడుకూడానని, మంచి స్నేహపాత్రుడు అని జోహార్లర్పించి, తాము ఆంధ్ర విశ్వవిద్యాలయంలో నటనకు వర్తిపికేటుకోర్సు పెట్టమని కోరడానికి శ్రీ సూర్యారావుగారే కారకులని సుడివారు.

శ్రీ వై. సూరయ్య కార్యదర్శి నివేదిక సమర్పించి, వందనసమర్పణ చేశారు. మధ్యాహ్నం నాటక, నాటికపోటీలు ప్రారంభం అయినవి.

నాటికలకు శ్రీయుతులు సామవేదం జానకీరామశాస్త్రి, కొడాలి గోపాలరావు, గిడుగు రామమూర్తి; నాటకాలకు శ్రీయుతులు యర్రోజు మావచార్యులు, వండూరి రామకృష్ణమాచార్యులు, కొడాలి ఆదిశేషయ్య, పోలవరపు సూర్యప్రకాశరావు జడ్జీలుగా వ్యవహరిస్తున్నారు.

ఈ నెల 20 వ తేదీన వాకాడులో సీతమ్మ స్మారక నర్సరీ పాఠశాలకు విద్యాశాఖ డైరక్టర్ శ్రీ ఎల్. బుల్లయ్య ప్రారంభోత్సవం చేసినప్పటి చిత్రం

విజయవాడలో వర్తక గుమాస్తాల సమావేశం

విజయవాడ, డిసెంబర్ 28—

వర్తక గుమాస్తాలు ఇటీవల ఇక్కడ సమావేశమై, ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నూతనంగా ప్రవేశపెట్టిన షాప్స్, ఎస్టాబ్లిషమెంట్స్ చట్టంలోని నిబంధనలను గురించి చర్చించి, గుమాస్తాల శ్రేయస్సుకు ఉపకరించే నిబంధన ఒక్కటి దానిలో లేనందుకు తమ విచారాన్ని వ్యక్తపరిచారు.

సమావేశానికి శ్రీ దువ్వూరి సూర్యనారాయణ అధ్యక్షత వహించారు. ఉద్యోగ భద్రత, కనీస వేతనం, ప్రావిడెంటు ఫండ్, మొదలగు హంగాలపై పెక్కు నిర్ణయాలు గావించబడినవి.

సెక్ట్ కమిటీ సభ్యులయిన డాక్టర్ టి. వి. ఎస్. చలపతిరావు, తమ్మిన పోతరాజు (శాసనసభ్యులు)గార్ల వద్దకు వెళ్ళి తమ కష్టాలను విపులీకరించడానికి నిర్ణయించారు. సహాయ కార్యదర్శి శ్రీ కాడేవల్లి సీతారామయ్య వందన సమర్పణతో సభ ముగిసింది.



నర్సరావుపేట : నర్సరావుపేట దివిజన్ స్వర్ణకార సంఘం సభ శ్రీ కందేపు వీరాచారి అధ్యక్షతన ఇటీవల జరిగింది. శ్రీ అత్తలూరి సూర్యనారాయణ తదితరులు ప్రసంగించారు

భీమవరం: కలకత్తాలోని "లాబుక్ ఏజన్సీ" అనే కంపెనీ ఏజంటునని చెప్పికొందరు న్యాయవాదులవద్ద పుస్తకాలైకొంత సొమ్మును తీసుకొని వారాయిసట్టు తెలియవచ్చింది. దర్యాప్తు జరగా కలకత్తాలో అసలు ఆ పేరుగల కంపెనీయే లేనట్టు తెలిసింది.

ఒంగోలు : వీధి కుళాయిలకు వున్న ఇత్తడి కొక్కులు కొన్ని నెలలుగా ఇక్కడ నిత్యం దొంగిలించబడుతున్నాయి. ఇవి లేకపోవడంతో పౌరులు నీటికి ఇబ్బంది పడవలసి వస్తున్నది. ఈ కొక్కులు ఒక్కొక్కటి సుమారు ఏడు రూపాయలు ధర పుంటుంది. వీటిని దొంగిలించేవారి ఆచూకీ తెలియ రావడంలేదు.

* * *

స్థానిక పాఠశాలల ఉపాధ్యాయుల సంఘం మునిసిపల్ హైస్కూల్‌లో శ్రీ జి.రామయ్య అధ్యక్షతన ఇటీవల సమావేశమై ఈ క్రింది కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు: ప్రెసిడెంట్ : శ్రీ ఎస్. పూర్ణచంద్రరావు, కార్యదర్శి : శ్రీ బి ఎ. క్రిష్ణవర్, కోశాధికారి : శ్రీ టి.ఎల్. నారాయణ, వైస్ ప్రెసిడెంట్ : శ్రీమతి కె కమల, సహాయ కార్యదర్శి : శ్రీమతి జి. ఎల్లమ్మ, స్టాండింగ్ కమిటీ : శ్రీ జి. సుబ్బారావు, శ్రీ బి. చలపతిరావు, శ్రీ కె వి. నరసయ్య, కుమారి బి. ఇందిరాదేవి. స్పెషల్ ఆఫీసర్ శ్రీ సి. సీతారామయ్య చౌదరి ఎన్నికల పిదప శేసిటి విందు చేశారు.

మార్కాపురం : బేస్తవారిపేట పంచాయతీ సమితిలోని కంభం గ్రామంలో గ్రామ సహాయక శిక్షణ శిబిరం ఇటీవల నిర్వహించబడింది. కంభం పంచాయతీ అధ్యక్షులు శ్రీ సులైమాన్ అధ్యక్షత వహించారు. వి.డి.ఓ. శ్రీ జి. పుల్లారెడ్డి శిబిర ముఖ్యోద్దేశాలను వివరించారు.

తాడేపల్లిగూడెం : చినవింజరంకొలను గ్రామస్తులు శ్రీ వల్చమట్ల గాంధీరాజు తమ 36 ఎస్తాల ధాన్యం తోలుకువెడుతుండగా నారాయణపురం పంచాయతీ బోర్డు అధ్యక్షులు శ్రీ మల్లయ్య స్వాధీనం చేసుకున్నారనే ఏర్పాదుపై సెక్షన్ 147 ఐ. పి. సి. క్రింద శ్రీ మల్లయ్యపై చేర్రాజు పోలీసు సబ్ ఇన్‌స్పెక్టర్ శ్రీ ఎస్. కృష్ణారావు కేసు నమోదు చేశారు.

కైకలూరు: కైకలూరు పంచాయతీ సమితిలోగల శీతవల్లి గ్రామీణ రేడియోగ్రాపి 1963-64 సంవత్సరానికి కృష్ణా జిల్లాలో ఉత్తమమైనదిగా ఎన్నిక చేయదమైనది అగోష్ఠి సభ్యులకు రూ. 500-లు నిలువగల ఆధునిక వ్యవసాయ పరికరాలు బహూకరించబడతాయని పంచాయతీ సమితి ఎస్.ఇ.ఒ. తెలియచేశారు.

విజయవాడ : అఖిల భారత స్వర్ణశిల్పి పారిశ్రామిక సంఘం కార్యదర్శి శ్రీ నలబాటి హిందీ ప్రచార సభ/రజత జయంతి కార్యవర్గ సభ్యులుగా ఎన్నికయిన సందర్భంలో కృష్ణా జిల్లా స్వర్ణశిల్పి పారిశ్రామిక సంఘం అధ్యక్షుడు శ్రీ కర్రి ఆదినారాయణ అధ్యక్షతన ఇటీవల వారికి విజయవాడలో సన్మానం జరిగింది.

* * *

వివిధ నాటక పోటీలలో బహుమతులు పొందిన చాటపర్రు జాతీయ నాట్యమండలివారి "రాళ్లురత్నాలు" నాటక బృందానికి వచ్చే నెల రెండవ తేదీన ఇక్కడ హనుమంతరాయ గ్రంథాలయంలో సన్మానసభ ఏర్పాటు చేశారు సన్మాన సభానంతరం నాటకాన్ని ప్రదర్శిస్తారు. సభకు కంకిపాడు సమితి చైర్మన్ శ్రీ వల్లూరి పూర్ణచంద్రరావు అధ్యక్షత వహిస్తారు.

నెల్లూరు : నెల్లూరుజిల్లా పోలీసుగుమాస్తాల సంఘాన్ని ఇక్కడ ఏర్పాటు చేశారు. ఈ దిగువ వారితో కార్యవర్గాన్ని ఎన్నుకొన్నారు. అధ్యక్షులు : శ్రీ యన్. జగదీష్. ఉపాధ్యక్షులు: శ్రీఎస్.రాధాకృష్ణయ్యకార్యదర్శి శ్రీ బి. లక్ష్మయ్య, సహాయ కార్యదర్శి శ్రీ బి. అదిశేషయ్య కోశాధికారి: శ్రీ బి. ఎల్. నారాయణరావు.

కాకినాడ : శ్రీరామ సమాజ భవనంలో ఇటీవల శ్రీ చిరువోలు కోటేశ్వరరావు అధ్యక్షతన స్వర్గీయ నాయుడుగారి సంతాప సభ జరిగింది. సర్వశ్రీ మినుగంటి శ్రీరామమూర్తి, నందిపాడ మల్లికార్జునరావు, గరికిపాటి శ్రీరామమూర్తి, అకెళ్ళ ప్రభాకరమూర్తి విద్వాన్ పాలెపు వెంకటరత్నం, వేదనభట్ల వెంకట రమణయ్య భాగవతార్, తూపురాగి అనంతాచార్యులు పిదేల్ నాయుడుగారికి శ్రద్ధాంజలి ఘటిస్తూ ప్రసంగించారు శ్రీ భాగవతి లక్ష్మీ నరసింహమూర్తి నాయుడుగారిని గురించి తాము వ్రాసిన పద్యాలను చదివారు. రెండు నిమిషాలు మౌనం పాటించి సంతాప తీర్మానం చేశారు. కన్వీనర్ శ్రీ ముసుగంటి శ్రీరామమూర్తి వందన సమర్పణతో కార్యక్రమం ముగిసింది.

పాలటెక్నిక్ స్థాపనకు లక్షరూపాయల విరాళం

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

భీమవరం, డిసెంబర్ 28— తాము ఇవ్వదలచిన విరాళాన్ని స్థానిక మహిళా సంఘం వినియోగించుకొనలేకపోయినదని, ఉత్సాహవంతులు ముందుకువచ్చి పాలిటెక్నిక్ సంస్థ స్థాపనకు కృషిచేస్తే దానికి లక్ష రూపాయల విరాళాన్ని తమ తల్లిగారిపేర ఇవ్వగలమని మొన్న శ్రీ తాడిమళ్ళ జగన్నాథస్వామి ప్రకటించారు.

శ్రీమతి కాడిమళ్ళ లక్ష్మీవరసమాంబ 65 వ జన్మదినోత్సవం, వరసమాంబ రామమందిరాల తృతీయ వార్షికోత్సవం సర్పవరం సబ్ జడ్జి శ్రీ కె.ఎం.కృష్ణమూర్తి అధ్యక్షతన వైభవోపేతంగా జరిగాయి శ్రీ తాడిమళ్ళ జగన్నాథస్వామి సదస్యులకు స్వాగతం చెప్పారు.

స్థానిక కాలేజి ప్రిన్సిపాల్ శ్రీ ఇ. లక్ష్మీనాథరావు, పురపాలక సంఘం ఉపాధ్యక్షులు శ్రీ గవర శ్రీమన్నారాయణ, శ్రీ బోదూరి జోగయ్య ప్రభృతులు వదాన్యుల దాతృత్వాన్ని అభినందిస్తూ ప్రసంగించారు.

తేనేటి విందు, సాంస్కృతిక కార్యక్రమాలతో సభ ముగిసింది. సభకు అధికార, అనధికార ప్రముఖులు పెక్కురు హాజరయ్యారు.

మహిళా సంక్షేమం : అభివృద్ధి కార్యక్రమాలు

సక్రమ వినియోగానికి రాజోలు సమితి అధ్యక్షుని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

రాజోలు, డిసెంబర్ 28 — రాజోలు పంచాయతీ సమితి ఆధ్వర్యాన రాజోలులో మహిళలకు నూతనంగా ఏర్పాటుచేసిన "పట్టు పని కేంద్రం"ను శ్రీ మంగెన సత్యనారాయణమూర్తిచే ఇటీవల ప్రారంభోత్సవం జరుపబడింది. ఈ సందర్భంలో జరిగిన సమావేశమునకు సమితి అధ్యక్షులు శ్రీ వేణుగోపాలం అధ్యక్షత వహించారు.

శ్రీ రాపాక అదినారాయణ ప్రార్థన. మహిళామండలి సభ్యురాండ్రు శ్రీమతులు బిక్కిన నుబ్బాయమ్మ, ఉ. సావిత్రి, వేలగట్లు మాణిక్యం బృందంచే భగవద్గీత పారాయణతో కార్యక్రమం ప్రారంభమైంది. పట్టణ మహిళామండలి ఉపాధ్యక్షురాలు శ్రీమతి యర్రాప్రగడ సీతామహాలక్ష్మి సన్మాన పత్రాలు సమర్పించారు.

శ్రీ గోపాలం మాట్లాడుతూ పంచాయతీ రాజ్‌పరిపాలనలో సమితులఆధ్వర్యాన మహిళా సంక్షేమానికి ఎన్నో అభివృద్ధి కార్యక్రమాలు రూపొందించబడి అమలుజరుపబడనకి అవకాశాలు కలవని, శ్రీలు వాటిని సద్వినియోగం చేసికొని ఆనిర్గంగాలలోను పురోగమించాలని కోరారు. శ్రీపతి సూర్యప్రభావతి అభినందనలు తెలియజేశారు.

సమితి స్థాయీసంఘాల సమావేశం

రాజోలు పంచాయతీసమితి వ్యవసాయం, ఆర్థిక, పనుల స్థాయీసంఘాల సమావేశం శ్రీ మంగెన వేణుగోపాలం అధ్యక్షతన సమితి కార్యాలయంలో జరిగాయి. 14 అయిల్ ఇంజన్‌సెట్లకు రు. 33,900 లు, పంపు సెట్లుకు రు. 1,250 లు, భూముల అభివృద్ధి రుణం కింద రు. 5,400 లు వివిధవ్యక్తులకు మంజూరు చేశారు.

కోళ్ళపెంపకంపారమ్ సమిత్రం శ్రీగుత్తుల వీరరాఘవులకు అప్ కట్రిబ్యూషన్ సమిత్తం రు. 600 లు, మంజూరు అయినది. 17 గ్రామాలలో రహదార్లు మరమ్మతులకు రు. 24 300 లు, కడలిగ్రామంలో వంతెన నిమిత్తం అయ్యేఖర్చును కాంట్రాక్టన్ చేశారు.

తిరుపతి విశ్వవిద్యాలయం స్నాతకోత్సవం

తిరుపతి, డిసెంబర్ 28— శ్రీ వెంకటేశ్వర విశ్వవిద్యాలయం ఎనిమిదవ స్నాతకోత్సవం విశ్వవిద్యాలయ ఆవరణలో 1965 ఫిబ్రవరి 13 వ తేది శనివారం సాయంత్రం అరు గంటలకు జరుగుతుంది.

స్నాతకోత్సవానికి హాజరు కాగోరువారు దరఖాస్తు ఫారములతోపాటు నిర్ణయించిన రుసుం చెల్లించిన చలానా జతపర్చి 1965 జనవరి 15 వ తేదీ లోపుగా రిజిస్ట్రారుకు చేరునట్లు పంపాలి.

నాటక పోటీలు జరపడానికి భీమవరంలో సన్నాహాలు

భీమవరం, డిసెంబర్ 28 — ప్రస్తుతం దేశం ఎదుర్కొంటున్న సమస్యలలో కార్మికుల కర్తవ్యాన్ని వివరీకరించే నాటిక పోటీలను వచ్చే ఫిబ్రవరి రెండవ వారంలో పశ్చిమ గోదావరి జిల్లా భీమవరంలో జరపడానికి తగు సన్నాహాలు కొనసాగిస్తున్నారు.

శ్రీ పాత్రలేని నాటికలే పోటీలకు ఎన్నుకొనబడతాయని స్థానిక మిత్ర సమాజ నాటకకళా పరిషత్ కార్యదర్శి తెలియజేశారు. తమ సంస్థ చతుర్థ వార్షికోత్సవం సందర్భంలో ఇవి నిర్వహింపబడతాయని ఆయన చెప్పారు.

పెద్దాపురంలో రిక్షాస్టాండ్‌లు

ఏర్పరచాలని విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

పెద్దాపురం, డిసెంబర్ 28— స్థానిక రిక్షాపుల్లర్స్ యూనియన్ ఇటీవల కాకినాడ యువజన కాంగ్రెస్ నాయకులు శ్రీ రాజా కన్నబాబు అధ్యక్షతన సమావేశమై పెద్దాపురం పట్టణంలోని కొన్ని ప్రధాన కేంద్రాలలో రిక్షాలకు ప్రత్యేక "స్టాండ్"లను ఏర్పాటు చేయవలసిందని పురపాలక సంఘం అధికారులను కోరుతూ ఏకగ్రీవంగా తీర్మానించింది.

రాజా కన్నబాబు ప్రసంగిస్తూ తమ సమస్యలను సక్రమంగా పరిష్కరించుకొనేందుకు రిక్షా కార్మికులు పరస్పర సమైక్యంతో వ్యవహరించాలని విజ్ఞప్తి చేశారు. కొన్ని రాజకీయ పార్టీల కుతంత్రాలకు లోనుకావలదని కూడా ఆయన హెచ్చరించారు. శ్రీ బచ్చు రామమోహనరావు కూడా ఉపన్యసించారు. రిక్షాపుల్లర్స్ యూనియన్ కార్యదర్శి శ్రీ తంగల నీర్రాజు వందన సమర్పణ చేశారు.

కల్తీపాలు అమ్మినందుకు శిక్ష

నిడుదవోలు, డిసెంబర్ 28— కల్తీపాలు అమ్మిన నేరానికి ఇంటూరు కాపూస్తురాలు రెడ్డిబత్తిన సౌభాగ్యమ్మకు బావట్ల అదినల్ డిస్ట్రిక్ట్ మున్సిఫ్ మేజస్ట్రేట్ శ్రీ పి. సదిసాహెబ్ ముద్దాయికి విధించారు. 200-లు జరిమానా, మూడు మాసాలు జైలు శిక్ష విధించారు. ఈ కేసును పొన్నూరు మునిసిపల్ శానిటరీ ఇన్‌స్పెక్టర్ శ్రీ బి. శోభనాద్రి కనుగొన్నారు.

పశ్చిమ గోదావరిజిల్లాలో రైతులపై పెనాల్టీలు

అవసరమైతే నిలుపు చేయాలని కలెక్టర్‌కు రెవిన్యూబోర్డు ఆదేశం

("ఆంధ్రజ్యోతి" విలేకరి) ఏలూరు, డిసెంబర్ 28—

అక్రమ పెనాల్టీల కేసులను తక్షణం పరిష్కరించ వలసినదిగాను అవసరమైతే పెనాల్టీల నిలుపుదల ఉత్తర్వులు ఇవ్వవలసినదిగాను సలహా ఇస్తూ పశ్చిమగోదావరి జిల్లాకలెక్టర్‌కు రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎం టి. రాజు ఆదేశించారు.

అక్రమ పెనాల్టీల రద్దుపిషయమై ప్రభుత్వం వద్దకు రాయబారం వెళ్ళవలసిన ఇటీవల జరిగిన ఏలూరు తాలూకా, పట్టణరైతుసంఘం నిర్ణయించిన విషయం పాఠకులకు విదితమే.

ఆమేరకు ఏలూరు పట్టణ రైతు సంఘం అధ్యక్షులు శ్రీ కలగర అంజనేయులు, శ్రీయుతులు మత్తి వెంకటేశ్వరరావు, మాలే వెంకటనారాయణ, మాగంటి భూపతిరావు, గారపాటి చినకనకయ్య ప్రభృతులు రాజధానికి వెళ్ళి ప్రదేశ్ కాంగ్రెసు అధ్యక్షులు శ్రీ పెద్దిరెడ్డి తిమ్మారెడ్డి నాయకత్వాన రెవిన్యూశాఖ ఉన్నతాధికారులను, రెవిన్యూ బోర్డు ప్రథమ సభ్యుడు శ్రీ ఎం. టి. రాజును కలుసుకొని రైతుల కష్టనష్టాలను వివరించి నివేదికను సమర్పించారు.

శ్రీ రాజు సానుభూతితో రైతుసమస్యలను అవగాహన చేసికొని, జరిగిన అక్రమాలకు విచారించారు.

హిందీ నాటిక పోటీల నిర్వహణకు సన్నాహాలు

విజయవాడ, డిసెంబర్ 28— హిందీ ప్రచారసభ, హైదరాబాద్ రజత జయంతి ఉత్సవాలు వచ్చే మే నెలలో జరిగే సందర్భంలో ఆంధ్రప్రదేశ్‌లో హిందీ నాటిక పోటీలను నిర్వహించడానికి ఏర్పడిన సబ్ కమిటీ సమావేశం శ్రీ నలబాటి అధ్యక్షతన ఏలూరు హిందీ విద్యాకేంద్రంలో 24 వ తేదీన జరిగింది.

ఆంధ్రప్రదేశ్‌ను మూడు జోన్స్‌గావిభజించి సర్కార్ జిల్లాలకు విజయవాడలోను, రాయలసీమకు తిరుపతిలోను, తెలంగాణాకు వరంగల్‌లోను హిందీ నాటిక పోటీలు నిర్వహించడానికి, విద్యార్థులకు ప్రత్యేకంగా ప్రతిజిల్లా కేంద్రంలోను హిందీ నాటిక పోటీలు నిర్వహించడానికి మూడు కేంద్రాలలో ప్రథమ ద్వితీయ బహుమతులను పొందిన నాటికలకు తిరిగి హైదరాబాద్‌లో పోటీలను నిర్వహించి ప్రథమ, ద్వితీయ బహుమతులను ఇవ్వడానికి నిర్ణయించారు. ఇతర వివరాలకు : శ్రీ నలబాటి, కన్వీనర్, రజత జయంతి హిందీ నాటిక పోటీలు, జ్యూవిలర్ థోవ్, గాంధీనగర్, విజయవాడ-3. అనే చిరునామాకు వ్రాసి తెలిసికొనవచ్చు.

సంస్కృతి, సాహిత్యం

జీవితానికి అమరత్వాన్ని చేకూర్చుతాయని విజయపురి సభలో శ్రీ అమరేంద్ర ఉద్ఘాటన

విజయపురి, డిసెంబర్ 28—నాగార్జున సారస్వత, సాంస్కృతిక సమితి సమావేశం అకౌంట్స్ ఆఫీసర్ శ్రీ బి. సుబ్బారావు అధ్యక్షతన ఇటీవల జరిగింది. సమితి కార్యదర్శి శ్రీ ఎస్ జె. నరసింహారావు అతిథులకు స్వాగత వచనాలు పలికారు.

శ్రీ ఆర్. వి. విద్యాసాగర్ (అడ్వొకేట్, హైదరాబాద్) "మన రాజ్యాంగం - దాని భవిష్యత్తు" అనే వివయాన్ని గురించి ఉపన్యసిస్తూ మన రాజ్యాంగంలో నిర్దేశించబడిన ప్రాథమిక హక్కుల పరిరక్షణకు ప్రాణాలి ప్రాయాన్ని దృఢతరం చేయవలసిన అవసరం వున్నదని, పౌరహక్కులు ప్రజాస్వామ్య విధానానికి పట్టుగొమ్మలని, మానవుడు పరిపూర్ణ వికాసాన్ని పొందడానికి, వైజ్ఞానికంగా పురోగమించడానికి సమగ్రమైన జీవితవిధానాన్ని తీర్చి దిద్దుకోవడానికి సంపూర్ణమైన వ్యక్తి స్వాతంత్ర్యం అవసరమని. శాసనసభల, న్యాయస్థానాలమధ్య ఏవిధమైన సంఘర్షణ లేకుండ వుండడం కోసం శాసనసభల హక్కులను వెంటనే క్రోడీకరించాలని అన్నారు.

సుప్రసిద్ధ రచయిత శ్రీ అమరేంద్ర "సాహిత్య సౌరభం" అనే వివయంపై ప్రసంగిస్తూ ఇలా అన్నారు : "సాహిత్యం, సంస్కృతి జీవితానికి అమరత్వాన్నిసాధిస్తాయి. సార్వజనీనమైనది. విశ్వ శ్రేయస్సును కాంక్షించేది నిజమైన సాహిత్యం. సానుభూతి, సయార్థత, మానవ హృదయ ప్రజ్ఞతనం సాహిత్యం ముఖ్యమైన సాధనాలు. జీవిత పతిబింబమే సాహిత్యం. జీవితంలోని మంచి చెడ్డలు, మంచి చెడ్డలు, తెలుపు నలుపులు సాహితీ స్రవంతిలో ప్రతిబింబిస్తాయి."

సంయుక్త కార్యదర్శి శ్రీ వై. సత్యనారాయణ వందనసమర్పణ చేశారు.

అనంతవరంలో సమితి అధ్యక్షులకు సన్మానం

ప్రాథమికోపాధ్యాయ సంఘం ఆధ్వర్యాన నిర్వహణ

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

తెనాలి, డిసెంబర్ 28— గుంటూరు జిల్లా తెనాలి తాలూకా అనంతవరం గ్రామంలో ఇటీవల ప్రాథమికోపాధ్యాయ సంఘం ఆధ్వర్యాన తెనాలి, మృతలూరు, ఈమని సమితుల అధ్యక్షులు శ్రీ ఘంటా రామకృష్ణయ్య, శ్రీ జొన్నకూటి ఆదినారాయణ, శ్రీ లంకిరెడ్డి చినపాపి రెడ్డి గార్లకు సన్మానం జరిగింది.

సన్మాన సభకు జిల్లా సహకార కేంద్ర బ్యాంకి అధ్యక్షులు శ్రీ కన్నెగంటి రెడ్డమ్మ అధ్యక్షత వహించారు. పంచాయతి సర్పంచ్ శ్రీ దూపిశెట్ల శేషయ్య జాతీయ జండా ప్రతిష్ఠ చేశారు. సమితి అధ్యక్షులకు సన్మాన పత్రాలను చదివి సమర్పించారు.

శ్రీయుతులు వి. సీతారామయ్య (హెడ్ మాస్టర్), గాదిరాజు రాధాకృష్ణమూర్తి, యాబలూరి ఆదినారాయణశర్మ, తుప్పా బైరాగిశాస్త్రి, యాబలూరి కళ్యాణ శంకరశర్మ, కొత్తపల్లి రామగోపాలరావు ప్రాథమిక విద్యావిధానంలోని లోపాలను గురించి చెప్పి సవరణలను సూచించారు. శ్రీ యాబలూరి ఆదినారాయణ శర్మ సమితి అధ్యక్షులకు తదితర పెద్దలకు శేసిటి విందు చేశారు.

జీవహింసకు వ్యతిరేకంగా జీవరక్షా సంఘంవారి సభ

గుంటూరు, డిసెంబర్ 28—స్థానిక జీవరక్షా సంఘంవారి విజ్ఞప్తిని పురస్కరించుకొని గుంటూరు, తెనాలి, విజయవాడ, గుడివాడ నుంచి అనేకమంది జైనమతస్తులు ఇటీవల "శాకాహార మేధ్యశ్రేయస్కరం", "మాంసాహారం హానికరం" మొదలైన వినాదాలిస్తూ ప్రస్తుతం సంది మాంస ఫ్యాక్టరీ కడుతున్న కేసరపల్లి వెళ్ళి గ్రామమంతటా పైనినాదాలతో ఊరేగింపు జరిపారు.

సాయంత్రం జరిగిన బహిరంగసభలో సంఘం ఆర్గనైజర్ (శ్రీ) నీలారాపకృష్ణ, గుంటూరు బార్ అసోసియేషన్ అధ్యక్షులు శ్రీ కె. బసివిరెడ్డి ప్రసంగించారు. కేసరపల్లిలో సందిమాంస ఫ్యాక్టరీ నిర్మాణం విరమించాలని కోరుతూ తీర్మానించారు.

ఆకాశవాణి

బుధవారం, డిసెంబర్ 30

(శక 1886 పుష్య 9)

విజయవాడ

(357.1 మీ 840 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక్తిరంజని (హైదరాబాద్ నుంచి రిలే), 6.55 సూక్తి ముక్తావళి, 7.00 తెలుగులో వార్తలు, 7.15 చతురంగం, 7.30 చిత్రపు సత్యదేవి, 8.00 ఆంగ్లంలో వార్తలు, 8.15 లలిత సంగీతం. (హైదరాబాద్ నుంచి రిలే). 8.30 హైదరాబాద్ వలె మ॥ 12 31 కార్మికుల కార్యక్రమం, 1 00 మహిళా సమాజం, (హైదరాబాద్ నుంచి రిలే) 1.30 లలిత సంగీతం, 1.50 తెలుగులో వార్తలు. సా॥ 6.00 స్థానిక ప్రకటనలు, 6.45 ప్రాంతీయ వార్తలు, 6.15 ప్రస్తుతాంశం (హైదరాబాద్‌నుంచి రిలే). 6.20 గ్రామస్థుల కార్యక్రమం, 7.00 తెలుగులో వార్తలు, 7.15 గ్రామస్థుల కార్యక్రమం 7.30 సంగీతోత్సవం (మద్రాస్‌నుంచి రిలే). 8.55 నేటి విశేషం, 9.00 ఆంగ్లంలో వార్తలు, 9.25 విరామసంగీతం, 9.45 సంగీతోత్సవం.(మద్రాస్ నుంచిరిలే), 10.30 ఆంగ్లంలో వార్తలు. 10.35 సంగీతోత్సం, (మద్రాసు నుంచి రిలే), 11.00 వాతావరణ సూచన, జన గణ మన; ప్రసార సమాప్తి.

హైదరాబాద్-ఎ

(405.4 మీ 740 కి లో సై)

ఉ॥ 6.30 సుప్రభాతం, 6.40 ఆంగ్లంలో వార్తలు, 6.45 భక

1952 గనుల చట్టం

ఓవర్‌మన్స్ కాంపిటెన్సీ సర్టిఫికెట్ పరీక్ష

ఓవర్‌మన్స్ సర్టిఫికెట్ ఆఫ్ కాంపిటెన్సీ రెండవ క్వార్టర్లో పరీక్ష ధన్‌బాద్‌లో ఇండియన్ స్కూల్ ఆఫ్ మైన్స్ (లేదా ఆమోదించబడిన అభ్యర్థులకు, నీలం వెంబడివి జారీ చేయనున్న అథరైజేషన్స్‌లో తెలియజేయబడిన ప్రదేశాలలోగాని) 1965 ఏప్రిల్ 27 తేదీ నుంచి జరుగును. రుసుం రు. 10/- మాత్రమే, నర్దార్స్ మరియు గ్యాస్ టెస్టింగ్ సర్టిఫికెట్ గల అక్షరాస్యులైన అభ్యర్థులు పరీక్షకు హాజరుకావడానికి అర్హులు. గ్యాస్ టెస్టింగ్ ఫస్ట్ ఎయిడ్ సర్టిఫికెట్లు పరీక్ష తేదీ వరకు చెల్లేవిగా వుండాలి. ఓవర్‌మన్స్ సర్టిఫికెట్ పరీక్షలో తప్పిన అభ్యర్థి పరీక్షలు జరిగే తేదీ నుంచి అరు మాసముల వరకు తిరిగి ఆ పరీక్షలో పాల్గొనడానికి అర్హుడు కాడు.

పరీక్ష వివరములు: దరఖాస్తు ఫారములు దిగువ నుదహరించిన వారి నుంచి పొందవచ్చును. "ఆఫీసర్ ఆఫ్ ది చైర్మన్, బోర్డు ఆఫ్ (రోల్) మైనింగ్ ఎగ్జామినేషన్స్, అండ్ ది చీఫ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ మైన్స్, గవర్నమెంట్ ఆఫ్ ఇండియా, ధన్‌బాద్, ఈస్ట్రన్ రైల్వే.

నిర్ణీత పత్రంపై అన్ని విధాల పూర్తిచేసిన దరఖాస్తులు ఈ కార్యాలయానికి 28-2-1965 వ తేదీన గాని అంతకు ముందుగా గాని చేరాలి.

DA—19 (67)/64.

ఏ. అండ్ టి. శాఖ: ఆంధ్ర సర్కిల్

పోస్ట్‌మెన్, గ్రామ పోస్ట్‌మన్ మరియు మెయిల్ గార్డ్స్ కేడర్లకు ఎన్నిక.

ఆంధ్ర పి. అండ్ టి. సర్కిల్‌లోని ఈ దిగువ పేర్కొన్న యూనిట్లలో పోస్ట్‌మెన్ మరియు గ్రామ పోస్ట్‌మెన్ మరియు మెయిల్‌గార్డ్స్ (జీతం. రు 75-1-85-ఇ బి-2 95 మరియు అలవెన్సులు) ఉద్యోగాలకు దరఖాస్తులు కోరబడుచున్నవి. ఉద్యోగాలు శాశ్వతం అయ్యే అవకాశం కలదు.

వయస్సు: (1) పరీక్ష తేది నాటికి 18 ఏండ్లకు తగ్గరాదు మరియు 23 ఏండ్లకు మించకుండాను వుండాలి. షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగల అభ్యర్థులు గరిష్ఠ వయోపరిమితి 5 ఏండ్లు సడలించబడును. మాజీ సైనికులు, మాజీ జవానులకు, స్వాతంత్ర్య సమరయోధులకు 3 ఏండ్లు సడలించబడును. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు మొదలయినవారికికూడా గరిష్ఠ వయోపరిమితి ఎక్కువలో కొంత సడలింపు అనుమతించ బడును.

విద్యార్హతలు: కనీసం మాధ్యమిక పాఠశాల పరీక్ష లేదా దానికి సమానమయిన దానిలో ఉత్తీర్ణులు అయి వుండాలి.

అభ్యర్థి ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజి లేదా ఈ దిగువ పేర్కొన్న ఏ రిక్రూటింగ్ అథారిటీ వారి వద్దనైనా 25 పైసలు చెల్లించి దరఖాస్తుపత్రం పొందవచ్చును. రుసుము 25 పైసల వగల రూపంలో ఏ పోస్టాఫీసులోనైనా చెల్లించవచ్చును. ఆ పోస్టాఫీసు రసీదును దరఖాస్తు పత్రం కోసం పంపే అభ్యర్థనతోపాటు జత పరచాలి. ఇతర రూపంలో పంపేటయితే (అంటే మనియార్డర్ లేదా పోస్టల్ స్టాంపులు వగైరా ద్వారా) ఆమోదించబడదు. దరఖాస్తుపత్రం మొదలయినవి పోస్ట్ ద్వారా పొందగోరు అభ్యర్థి, అభ్యర్థనతోపాటు స్వీయ చిరునామా కల స్టాంపులు అంటించిన 4½"×9" సైజు కవరు జతపరచాలి.

పూర్తి చేసిన దరఖాస్తు పత్రంతోపాటు ప్రవేశరుసుము రు 2/- (షెడ్యూల్డ్ కులాలు మరియు షెడ్యూల్డ్ తెగలకు 50 పైసలు) క్రాస్డ్ ఇండియన్ పోస్టల్ ఆర్డర్ రూపంలో పంపాలి. అభ్యర్థి పరీక్షకు కూర్చొనడానికి అనుమతించబడినట్లయితే, ప్రవేశ రుసుము వాపసు చేయబడును.

సెలక్షన్, 1965 మార్చి 7 వ తేదీన జరిగే పోటీ పరీక్ష ద్వారా సెలక్షన్ జరుపబడును.

పూర్తి చేసిన దరఖాస్తులను ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి సమర్పించే గడువు 1965 ఫిబ్రవరి 10 వ తేదీ వరకు వున్నది. పూర్తి చేసిన దరఖాస్తును, అభ్యర్థి పరీక్షకు హాజరు కాగోరు హెడ్ క్వార్టర్స్ డివిజనల్ సూపరింటెండెంట్ చిరునామాతో, అందుకు సంబంధించిన ఎంప్లాయిమెంట్ ఎక్స్ఛేంజికి సమర్పించాలి.

దరఖాస్తుదారులు ఈ కార్యాలయంతో జరిపే ఉత్తర ప్రత్యుత్తరాలు పరిశీలించబడవు. పూర్తి చేసిన దరఖాస్తు పత్రాన్ని ఎట్టి పరిస్థితులలోను పోస్ట్‌మాస్టర్ జనరల్‌కు పంపరాదు.

వరుస సంఖ్య	డివిజన్ హెడ్ క్వార్టర్స్	రిక్రూటింగ్ అథారిటీ (యూనిట్ పేరు)	ఖాళీల సంఖ్య షెడ్యూల్డు కులాలు	షెడ్యూల్డు తెగలు	ఇతరులు
1.	కర్నూలు డివిజన్	సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, కర్నూలు	—	7	—
2.	మచిలీపట్నం	సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్ మచిలీపట్నం.	—	3	—
3.	మహబూబ్‌నగర్	సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, మహబూబ్‌నగర్	4	5	1
4.	కరీంనగర్	సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, కరీంనగర్.	2	1	1
5.	నిజామాబాద్	సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, నిజామాబాద్	1	2	—
6.	శ్రీకాకుళం	సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, శ్రీకాకుళం	—	4	—
7.	రాజమండ్రి	సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, తూర్పుగోదావరి డివిజన్, రాజమండ్రి.	—	6	—
8	విశాఖపట్నం	సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, విశాఖపట్నం.	—	7	—
9.	హైదరాబాద్	సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ పోస్టాఫీసెస్, హైదరాబాద్ 24.	8	8	34
			15	43	36
		మెయిల్ గార్డ్స్			
10.	ఆర్. ఎం. ఎస్. "వై" డివిజన్ విజయవాడ	సీనియర్ సూపరింటెండెంట్ ఆఫ్ ఆర్. ఎం. ఎస్. "వై" డివిజన్, విజయవాడ-3.	1	—	—
			1	—	—

గమనిక: షెడ్యూల్డు కులాలు మరియు షెడ్యూల్డు తెగల అభ్యర్థులు ఇతరులకు పేర్కొనబడిన ఖాళీలకు కూడా పోటీ చేయవచ్చును.

D A-6(131)/64

సహకారోద్యమం సాధించిన అభివృద్ధి

విజయనగరం కోపరేటివ్ బ్యాంకి స్వర్ణోత్సవ సభలో ప్రముఖుల ప్రశంస

("ఆంధ్రజ్యోతి" విలేకరి) విజయనగరం, డిసెంబర్ 28—

సహకారసంఘాలు సమాజంలోని అన్ని వర్గాలకు ఎనలేని సేవ చేస్తున్నాయని, నిన్న ఇక్కడ జరిగిన విజయనగరం కోపరేటివ్ బ్యాంకి స్వర్ణోత్సవ సభలో పలువురు ప్రముఖులు వక్కాణించారు.

స్వర్ణోత్సవాల సందర్భంగా బ్యాంకి ఆవరణ శోభాయమానంగా అలంకరించారు. శ్రీ ఎం. చిట్టెయ్యపంతులు పతాకావిష్కరణ చేశారు. పండితులు ప్రార్థన చేశారు. బ్యాంకి ఉపాధ్యక్షుడు శ్రీ జి. డి. నారాయణమూర్తి స్వాగతపత్రం చదివారు. ఆచార్య ఎం. వెంకటరంగయ్య శ్రీ నెహ్రూ చిత్రపటాన్ని ఆవిష్కరించారు.

బ్యాంకి అధ్యక్షుడు డాక్టర్ బి. వి. పంజీపరావు నివేదిక సమర్పిస్తూ బ్యాంకి సాధించిన అభివృద్ధిని వివరించారు. 1915 లో బ్యాంకికి 133 మంది సభ్యులు వుండేవారని. ఇప్పుడు 12403 మంది సభ్యులు వున్నారని డాక్టర్ పంజీపరావు వివరించారు. వాటాధనం, ఋణాల పంపిణీలో సాధించిన ప్రగతిని ఆయన వివరించారు.

(శ్రీ) ఎం. వెంకటరంగయ్య అధ్యక్షోపన్యాసమిస్తూ గత 30 ఏండ్ల సహకార ఉద్యమం పూర్వాపరాలను వివరించారు. బ్యాంకి వ్యవస్థాపకులు (శ్రీ) యేచూరి నరసింహం పంతులు, (శ్రీ) ఓరుగంటి సోమసుందరరావు గారలకు (శ్రీ) వెంకటరంగయ్య తోహార్పర్పించారు. వీరు ప్రారంభించిన సత్కృషిని కొనసాగిస్తూన్న డాక్టర్ బి. వి. పంజీపరావును శ్రీ వెంకటరంగయ్య అభినందించారు.

1904 లో సహకార ఉద్యమం ప్రారంభించినప్పుడు ఉద్యమం రైతులకు మాత్రమే కోడ్పడగలదని ప్రభుత్వం భావించినదని. ఇప్పుడు సహకార సంఘాలు అన్నివర్గాలవారికి ఉపయోగపడుతున్నాయని శ్రీ వెంకటరంగయ్య వివరించారు. ప్రస్తుతం ఆంధ్రదేశంలో ప్రాథమిక సహకార సంఘాలలో రెండు కోటి లక్షలకుపైగా సభ్యులుగా వున్నారని. అయన వివరించారు. బ్యాంకి చేసిన కృషిని శ్రీ వెంకటరంగయ్య ప్రశంసించారు.

(శ్రీ) మాధవరావు అన్వారీ ప్రసంగిస్తూ సహకార ఉద్యమంలోని వివిధ కార్యక్రమాలు గురించి వివరించారు. పశుకారవంశాలు ఇటీవల అనేక అవకాశాలు అభివృద్ధి చెందించి మధ్యతరగతి, ధనికులకుకూడా ఏవిధంగా ఉపయోగకరంగా వున్నదీ పేర్కొన్నారు. విజయనగరం బ్యాంకి కొనసాగిస్తున్న కృషిని శ్రీ అన్వారీ శ్లాఘించారు.

ఈ ప్రాంతంలో బ్యాంకి ఉద్యమానికి అనన్యసేవచేస్తున్న శ్రీ పి. ఎల్. ఎన్. రాజు, డాక్టర్ బి. వి. పంజీపరావు శ్రీ మాధవవర్మ గారలను శ్రీ అన్వారీ అభినందించారు.

స్వర్ణోత్సవం జయప్రదం కావాలని ఆకాంక్షిస్తూ కేంద్ర సమాజాభివృద్ధి, సహకారశాఖ మంత్రి శ్రీ ఎన్. కె. డె రాష్ట్ర విద్యాశాఖ మంత్రి శ్రీ పి. వి. జి. రాజు, శ్రీ ఎం. పి. కరియప్ప, రాష్ట్ర సహకార శాఖ మంత్రి శ్రీ తోట రామస్వామి, శ్రీ కొండా లక్ష్మణ్ బాపూజీ లలిత కుమారిదేవి గారలు సందేశాలు పంపారు.

ఆచార్య వెంకట రంగయ్య, ఆయన సతీమణి గారలకు "జూబిలీ మెమోరియల్స్" బహూకరించారు. శ్రీ వంతుల లక్ష్మీనారాయణ శాస్త్రి ఆశీర్వచనం చెప్పారు.

ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి రాఫిల్

వరంగల్లు ఆర్ట్సు కాలేజీ విద్యార్థినికి ప్రథమ బహుమతి

హైదరాబాద్, డిసెంబర్ 28.—ఆంధ్రప్రదేశ్ సంక్షేమ నిధి రాఫిల్‌లో వరంగల్లు ఆర్ట్సు కాలేజీ విద్యార్థిని కుమారి టి. నిర్మలకు ప్రథమ బహుమతి లభించింది. ఆమెకు ఈ ప్రయిజ్‌కింద ఇరవైవేల రూపాయలను చెల్లిస్తారు.

నిన్న సాయంకాలం రాఫిల్ ఫలితాలకోసం ఉత్సుకతతో నిరీక్షిస్తున్న జనసందోహం సమక్షాన ముఖ్యమంత్రి సతీమణి శ్రీమతి రామవమ్మ బ్రహ్మానందరెడ్డి డ్రాను నిర్వహించారు.

తూర్పు గోదావరిజిల్లా, కొత్తపేట వాస్తవ్యుడు శ్రీ రామచంద్రరావు రెండవ బహుమతి సంపాదించారు. ఆయనకు పదివేలరూపాయలు చెల్లిస్తారు.

ఈ రాఫిల్‌ద్వారా వసూలైన సొమ్మును సాంఘిక సంక్షేమ పథకాలకు వినియోగిస్తారు.

ఈ ఉత్సవానికి అధ్యక్షత వహించిన ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి మరి అయిదురాఫిల్స్‌నువిర్వహించడానికిప్రభుత్వం అనుమతి నిచ్చినట్టు వెల్లడించారు.

సింహళం, మహారాష్ట్ర జట్టుల మధ్య క్రికెట్ డ్రా

పూనా, డిసెంబర్ 28—సింహళం, మహారాష్ట్ర క్రికెట్ అసోసియేషన్‌ల మధ్య జరిగిన మూడు రోజుల క్రికెట్ పోటీ నిన్న డ్రాతో ముగిసింది.

మిత్రా కమిటీ

పోతవరం రాక

("ఆంధ్రజ్యోతి" విలేకరి)

కొయ్యలగూడెం, డిసెంబర్ 28—ఇక్కడకు సమీపానగల పోతవరం గ్రామానికి మిత్రా కమిటీ బృందంవారు వచ్చారు. వారు ఇక్కడకు మైలు దూరంలోగల అనమదిలంక గ్రామంవద్ద ఎర్రకాల్వ ప్రాజెక్టు స్థలాన్ని పరిశీలించారు. శాసనసభ్యులు శ్రీయుతులు అల్లూరి బాపినీడు, అల్లూరి కృష్ణారావు, మూర్తిరాజు, సమితి అధ్యక్షులు శ్రీ వట్టికూటివెంకటరామారావు, పంచాయతీ అధ్యక్షులు శ్రీ పసుమర్తి వెంకన్న వారికి స్వాగతం ఇచ్చారు. రైతులు, ఎర్రకాల్వ వరద నివారణ కమిటీ అధ్యక్షులు నివేదికలు సమర్పించారు.

ఇక్కడ ఈ ప్రాజెక్టు నిర్మితమైతే తీరంవరం, తాడేపల్లిగూడెం, తణుకు తాలూకాలు వరద ముంపు నుంచి తప్పుకొనగలవు. ఎగువ ప్రాంతంలోని 30 40 గ్రామాలకు నీటి లేమి శాశ్వతంగా నివారించబడుతుంది. 45 వేల ఎకరాలు సాగయి దాళ్వాపంట 20 వేల ఎకరాలలో వండుతుంది. కొల్లేరులోని విశాల ప్రదేశం మోటి పంటకు ఉపయోగ పడుతుంది.

మిత్రా కమిటీ వెంట బి. డి. ఓ. శ్రీ సుందర దశరథ రామయ్య, శ్రీ ప్రహ్లాదరావు (తణుకు), చీఫ్ ఇంజనీర్, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, అసిస్టెంట్ ఇంజనీర్, శ్రీ లాలీమేటి కుటుంబరావు ప్రభృతులు వచ్చారు.

ధరలు పెంచాలని ఎస్టేటు ఉద్యోగుల వేతనాలు

అధిక ధరల దృష్ట్యా పెంచాలని కోరుతూ యజమానులకు రాష్ట్ర మహాసభ విజ్ఞప్తి

("ఆంధ్రజ్యోతి" విలేకరి) తెనాలి, డిసెంబర్ 28—

జీవనవ్యయం విపరీతంగా పెరిగిన దృష్ట్యా, దుకాణాలు, ఎస్టాబ్లిష్‌మెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగులకు ఉదారంగా తాత్కాలిక సహాయం అందజేయాలని, ఆంధ్రప్రదేశ్‌లోని దుకాణాలు, ఎస్టాబ్లిష్‌మెంట్ల యజమానులకు విజ్ఞప్తి చేస్తూ నిన్న ఇక్కడ జరిగిన సమావేశంలో తీర్మానించారు.

ఆంధ్రప్రదేశ్‌లో దుకాణాలు, ఎస్టాబ్లిష్‌మెంట్లలో పనిచేస్తున్న ఉద్యోగుల మహాసభ నిన్న ఇక్కడ జరిగింది. ఉదయం జరిగిన ప్రతినిధుల సమావేశంలో అహ్వాన సంఘాధ్యక్షుడు శ్రీ బి. వి. ఎం. వి. ప్రసాద్ స్వాగతం చెప్పారు. రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల నుంచి మూడువందల మంది ప్రతినిధులు హాజరయ్యారు. జాయింట్ సెలెక్ట్ కమిటీకి పంపిన ఆంధ్రప్రదేశ్ దుకాణాలు, ఎస్టాబ్లిష్‌మెంట్స్ బిల్లుపై జరిగిన చర్చలలో పలువురు పాల్గొన్నారు. శ్రీయుతులు వల్లూరు ఆంజనేయులు, ఎన్. సత్యనారాయణ, అక్కరాతి కోటేశ్వరరావు ప్రభృతులు ప్రసంగించారు.

శ్రీయుతులు ఎన్. ఆంజనేయులు, పి.వి.ఆర్. కృష్ణారావు అధ్యక్షతన సమావేశాలు నిర్వహించబడినవి.

దుకాణాలు, ఎస్టాబ్లిష్‌మెంట్స్ సమగ్రబిల్లు ప్రవేశపెట్టినందుకు కార్మిక మంత్రి శ్రీ బి.వి. గురుమూర్తిని అభినందించారు. శాసనం ద్వారా చిన్న దుకాణాల ఉద్యోగులకు రక్షణ కల్పించినందుకు అసంతృప్తి వ్యక్తపరుస్తూ తీర్మానించారు.

జాయింట్ సెలెక్ట్ కమిటీ సమావేశాలను వివిధ ప్రాంతాలలో ఏర్పాటు చేయవలసిందిగా కమిటీ ఛైర్మన్‌కు విజ్ఞప్తి చేస్తూ తీర్మానించారు.

కొన్ని కొత్త క్లాజులను బిల్లులో ప్రవేశపెట్టవలసిందిగా ఆంధ్ర ప్రదేశ్ ప్రభుత్వానికి జాయింట్ సెలెక్టు కమిటీ సభ్యులకు విజ్ఞప్తి చేస్తూ మరొక తీర్మానం జేశారు.

సెలవుల సంఖ్యను ఇతర రాష్ట్రాలలోవలె 12 నుంచి 15 రోజులకు పెంచాలని విజ్ఞప్తి చేశారు.

మహాసభలో చేసిన తీర్మానాలను, వ్యక్తపరచిన అభిప్రాయాలను ప్రభుత్వానికి సెలెక్టు కమిటీ సభ్యులకు వివరించడానికి కార్యాచరణ సంఘాన్ని యెన్నుకొన్నారు.

ప్రతినిధుల గౌరవార్థం విందుజరిగింది. అహ్వాన సంఘం కోశాధికారి శ్రీ క్రొత్తమానుతులసీదాసు వందన సమర్పణచేశారు.

వరంగల్లు జిల్లా కాంగ్రెసు కార్యవర్గం

హైదరాబాద్, డిసెంబర్ 28—వరంగల్లు జిల్లా కాంగ్రెసు కమిటీ కార్యవర్గంలో ఖాళీగా వున్న స్థానాలకు ఈ దిగువ పేర్కొన్నవారిని జిల్లా కాంగ్రెసు అధ్యక్షుడు నామినేట్ చేశారు. పదాన కార్యదర్శి శ్రీ సి. హెచ్. నారాయణరావు, ఉపాధ్యక్షులు శ్రీ జి. సత్యనారాయణ, సభ్యులు శ్రీ బి. రంగనాయకులు, ఎస్. రామారావు.

హైదరాబాద్‌లో కమ్యూనిటీహాలు నిర్మాణం

హైదరాబాద్, డిసెంబర్ 28—మున్సిపల్ కార్పొరేషన్ స్థానాలు సంపాదించిన అభ్యర్థులు పేటలో కమ్యూనిటీహాలును నిర్మించడానికి 7 500 రూపాయలను మంజూరు చేశారు.

రంజీట్రాఫీ క్రికెట్:

అరు వికెట్ల తేడాతో కేరళపై మద్రాసు విజయం

పెరిబెర్రి, డిసెంబర్ 28— మద్రాసు, కేరళ జట్టులమధ్య ఇక్కడ జరుగుతున్న దక్షిణమండలం రంజీట్రాఫీ క్రికెట్ పోటీలో నిన్న మద్రాసు కేరళను అరు వికెట్ల తేడాతో ఓడించింది.

కేరళపై గెలుపొందడానికి అవసరమైన 108 పరుగులను నాలుగు వికెట్ల నష్టానికి సాధించారు. మద్రాసు జట్టు మిల్టానింగ్ 28 ఎన్. వి. ఎన్. మణి 30 పరుగులుచేశారు.

స్కోర్ వివరాలు: కేరళ మొదటి ఇన్నింగ్స్ 69, కేరళరెండవఇన్నింగ్స్ 323, మద్రాసు మొదటి ఇన్నింగ్స్ 285 (అరు వికెట్లకు డిక్లేర్) మద్రాసు రెండవఇన్నింగ్స్ 108 (నాల్గు వికెట్లకు డిక్లేర్).

అమృతసర్ హాకీ పోటీలో ఫ్రాన్సుపై ఇండియా గెలుపు

అమృతసర్, డిసెంబర్ 28 — ప్రస్తుతం ఇండియాలో పర్యటిస్తున్న ఫ్రెంచి హాకీ జట్టును భారత జట్టు నిన్న ఇక్కడ 3-1 తేడాతో ఓడించింది.

అట సగభాగం పూర్తి అయ్యేసరికి స్కోర్ 3-0 భారత జట్టులో సెంటర్-ఫార్వర్డ్ ఇందర్‌జిత్‌సింగ్, లెఫ్ట్ అవుట్ దర్శన్‌సింగ్, ఇనామూర్ రహ్మాన్‌లు గోలు చేశారు.

వాల్తేర్ క్రికెట్:

ఆంధ్ర జట్టుపై 8 వికెట్ల తేడాతో హైదరాబాద్ గెలుపు

వాల్తేర్, డిసెంబర్ 28—ఇక్కడ జరుగుతున్న దక్షిణ మండల రంజీట్రాఫీ క్రికెట్ పోటీలో నిన్నటినుంచి ఆంధ్ర జట్టును హైదరాబాద్ జట్టు ఎనిమిదివికెట్ తేడాతో ఓడించింది.

ఈ విజయానికి హైదరాబాద్ జట్టుకోరిన ఇన్నింగ్స్ డిక్లేర్ అవుట్‌ఆటిబేగు కోల్పోయింది.

హైదరాబాద్ జట్టు మొదట ఆడుతూ 61 పరుగులు చేసింది. ఈ పోటీలో గెలుపొందడానికి అవసరమైన 89 పరుగులకు వారికి 100 నిమిషాలు పట్టింది.

దక్షిణ మండలం పోటీలో హైదరాబాద్‌కు ఇప్పటికి 21 పాయింట్లు వచ్చినవి. మద్రాసు పోటీలో అయిదు పాయింట్లను, మైసూర్‌పై ఎనిమిది పాయింట్లకు, ఆంధ్రపై ఎనిమిది పాయింట్లను వారు గెలుచుకొన్నారు.

స్కోర్: ఆంధ్ర మొదటి ఇన్నింగ్స్ 111, హైదరాబాద్ మొదటి ఇన్నింగ్స్ 175, ఆంధ్ర రెండవ ఇన్నింగ్స్ 176, హైదరాబాద్ రెండవ ఇన్నింగ్స్ రెండు వికెట్ల నష్టానికి 113 పరుగులు.

వర్తకం

విజయవాడ, డిసెంబర్ 28—

కొబ్బరికాయలు [1000]	
విజయవాడలో కొత్తవి	320.00
పాతవి	290.00
రాజమండ్రిలో కొత్తవి	180.00
పాతవి	270.00
అమలాపురంలో కొత్తవి	175.00
పాతవి	245.00
పాలకొల్లులో కొత్తవి	180.00
పాతవి	270.00
బులియన్ మార్కెట్	
వెండి 1 కిలో గ్రాం	259.00
10 గ్రాం	2.60
ధాన్యం ధరలు	
అక్కుల్లు 75 కిలో గ్రాం	29.78
సంబర్లు (కిచిడి)	33.37
బంగారుతీగెలు	33.37
అపరాలు	
కందులు 100 కిలో గ్రాం	130.00
మినుములు	7.00
పెసలు	98.00
శనగలు	135.86
వేరుశనగకాయ	91.30
వేరుశనగపప్పు	126.75
వేరుశనగనూనె	260.00
నెయ్యం ధరలు	
సంబర్లు (కిచిడి) 100 కిలో గ్రాం	72.00
అక్కుల్లు	64.00
బంగారుతీగెలు	72.00

జైనాలోని 38 జపాన్ కంపెనీలు పేకింగ్ పట్ల మరింత ఉదారవైఖరిని అవలంబించాలని జపాన్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినట్టు టోక్యో వార్త.

1965 జనవరి 11 వ తేదీన

విజయనగరంలో

మా కొత్త నూలు మిల్లుకు

గౌ॥ ముఖ్యమంత్రి శ్రీ బ్రహ్మానందరెడ్డి గారిచే

ప్రారంభోత్సవం

టెలిగ్రామ్: "సర్వారాయ" టెలిఫోన్: 200

సర్వారాయ టెక్స్‌టైల్స్ లిమిటెడ్

కాకినాడ

అనుమతిపొందిన మూలధనం: Rs. 1,00,00,000/-

చెల్లించిన మూలధనం: Rs. 36,07,960/-

అధునాతన యంత్రాలతో అమర్చబడినది మరియు మేలిరకం నంబరు నూలు వాడకానికి వీలుగా రూపొందించబడినది.

కాకినాడలో లైసెన్సు పొందిన కదుళ్ళు: 26,961

విజయనగరంపద్ద లైసెన్సు పొందిన కదుళ్ళు: 12,000

తయారుచేయుచున్న నూలు నంబర్లు

26, 40, 44, 50, 60, 80.

మేలిరకం నూలుతో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని చేనేత మగ్గాల అవసరాలను తీరుస్తున్న సుప్రసిద్ధ సంస్థ.

డైరెక్టర్ల బోర్డు:

శ్రీ బిక్కిన వెంకటరత్నము (చైర్మన్)
శ్రీ జి. ఆర్. గోవిందరాజులు నాయుడు
శ్రీ ఎన్. బి. పి. బి. కె. [illegible]
శ్రీ వట్టికూటి [illegible]
శ్రీ ఎన్. టి. పి. వి. చలపతిరావు
శ్రీ దాట్ల సూర్యనారాయణరాజు
శ్రీ ఎస్. బి. వి. రామమోహనరావు
శ్రీ చందలాడ వీరభద్రరావు
శ్రీ మద్ది సుదర్శనం (I. F. C. Nominee)
శ్రీ ఎ. అప్పన్న దొర M. L. C.

మేనేజింగ్ ఏజంట్లు

ది సర్వారాయ ఏజన్సీస్ (ప్రై) లిమిటెడ్

కాకినాడ



ఎక్కడ లైఫ్‌బాయ్ వున్నదో అక్కడ ఆరోగ్యము వున్నది

స్వచ్ఛంగా! బలంగా! ఆరోగ్యంగా! పుంజూరు లైఫ్‌బాయ్‌తో స్నానాలుచేయండి. లైఫ్‌బాయ్ మురికిని శ్రమంలేకుండా తీసివేస్తుంది. మిమ్మల్ని ఉత్సాహంగా...హుషారుగా...ఆరోగ్యంగా, పుంజుకుంటారు! అంటోంది, లైఫ్‌బాయ్ సైగం కొత్త కాగితపు మూత ఎంత సొగసైనది! పట్టుకొనుటకు బాగుపైన కొత్త ఆకారం గలది. ఏ రోజుకే విశ్వసించండి. లైఫ్‌బాయ్ పట్టుకు వేసే కొనండి!

హిందూస్థాన్ లీవర్ లిమిటెడ్ బొంబాయి

Printed and Published by K.L.N. Prasad at Andhra Printers Ltd., Vijayawada-2, Editor: Maria Venkateswara Rao